ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శనివారం, మార్చి 5, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- II_ నంబరు -- 5

శక సంవత్సరం - 1932, ఫాల్గుణం - 14

## SATURDAY, THE 5th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—II No. - 5**

***14 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : పదకొండవ రోజు)**

శనివారం, మార్చి **5, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
   కాకరాపల్లి సంఘటనపై చర్చకు అనుమతి గురించి
3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
4. జీరో అవర్
5. ప్రకటన
   శాసన సభ పంపిన ధన్యవాద తీర్మానం అందినట్లు గవర్నరు గారి నుంచి సందేశం గురించి
6. 2011-2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)
   గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు
7. సభా కార్యక్రమం
   కాకరాపల్లి సంఘటనపై చర్చకు అనుమతి గురించి (కొనసాగింపు)
8. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కాకరాపల్లి గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల సంఘటనపై
   హోం శాఖా మంత్రి వివరణ మరియు చర్చ


---------

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం
### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: I am very glad to inform the House that I have received only Adjournment Motion today.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to take stringent action against the persons committing atrocities on Women in the light of the alleged murder of an Engineering Student in Visakhapatnam is disallowed.

Let us move on to Question Hour.

## సభా కార్యక్రమం
### కాకరాపల్లి సంఘటనపై చర్చకు అనుమతి గురించి

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు) (మైకు లేకుండా) : సార్, కాకరాపల్లి విషయానికి సంబంధించి చర్చకు అవకాశం ఇవ్వండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) (మైకు లేకుండా) : సార్, కాకరాపల్లి విషయం మీద చర్చకు సమయం ఎప్పుడు ఇస్తారు?

MR. DEPUTY SPEAKER: I will call for a Meeting and I will finalize.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) : క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR. DEPUTY SPEAKER: I am willing to accommodate your request. Definitely I will take.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) : సార్, క్వశ్చన్ అవర్ అవగానే ఈ అంశం మీద కంటిన్యూ చేయండి సార్.

MR.DEPUTY SPEAKER: We already have today .

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) : హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంటు చదువుతుండగానే సభ వాయిదా పడింది.

MR. DEPUTY SPEAKER: Let me call for a Meeting of all the Floor Leaders and then we will re-work it out.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) ః మైకు ఇవ్వండి సార్, మా అభిప్రాయం చెప్పనీయండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా) ః హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంటు చదువుతున్నప్పుడే సభ అర్ధాంతరంగా వాయిదా పడింది సార్.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) (మైకు లేకుండా) ః సార్ నేను వాయిదా తీర్మానం ఇచ్చాను సార్.

MR. DEPUTY SPEAKER: I have disallowed your Adjournment Motion Rangareddy garu. I have already dis-allowed.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా) ః మైకు ఇవ్వండి సార్.

MR. DEPUTY SPEAKER: You please see the rule position. Rule position is very clear. After Statement is made, there is no need for discussion. It does not permit discussion. Since the matter is very important and all the Hon'ble Members have agitated for it, I am willing to call you in my Chambers. Let us have a Meeting and convince the Government for discussion again, if necessary.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా) ః మా అప్పీల్ కూడా వినండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః అధ్యక్షా, అందరికీ తెలుసు. శ్రీకాకుళం జిల్లా కాకరాపల్లిలో కాల్పులు జరిగిన విషయం, మనుషులు చనిపోవడం, కొంత మందికి గాయాలు తగలడం జరిగింది. దాని మీద మేము అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇచ్చి పట్టుపడితే మీరు నెక్స్ట్‌డే స్టేట్‌మెంటు ఇప్పిస్తామన్నారు. స్టేట్‌మెంటు చదువుతుండగానే సభ ఆర్డర్‌లో లేదు కాబట్టి మీరు సభను వాయిదా వేశారు. నా రిక్వెస్ట్ ఏమిటంటే క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత స్టేట్‌మెంటు పూర్తిగా చదవలేదు కాబట్టి అది చదివిన తరువాత, అది ఇంపార్టెంట్ విషయం కాబట్టి కేంద్ర పర్యావరణ శాఖ కూడా అనుమతి నిరాకరించింది కాబట్టి అక్కడ ఉద్యమం కూడా ప్రబలంగా ఉంది కాబట్టి వాళ్ల సెంటిమెంట్స్‌కు అనుగుణంగా సభలో చర్చించాల్సిన అవసరం ఉంది. అందువలన క్వశ్చన్ అవర్ ముగిసిన తరువాత చర్చకు అవకాశం ఇవ్వండి. రెండవ విషయం ఫీజు రీయింబర్స్‌మెంటు విషయానికి సంబంధించి కూడా మేము మొదట నుంచి పట్టుపడుతున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు ఒక పాయింటు మీద మాట్లాడండి. You can't go on like this.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః షార్ట్ డిస్కషన్ మీద మీరు అనుమతించి లిస్ట్ అవుట్ చేస్తూ వచ్చారు. ఈ రోజు లిస్టులో ఆ విషయం లేదు.

MR. DEPUTY SPEAKER: You have lost the opportunity. Yes Ranga Reddy garu.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) : సార్, హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంటు చదువుతుండగానే సభ వాయిదా పడింది. మీరు చర్చకు అనుమతించకపోతే ఎట్లా సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆ అంశం పైన నేను మాట్లాడతానని మీకు హామీ ఇస్తున్నాను రంగారెడ్డి గారూ...

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): సార్, కాకరాపల్లికి సంబంధించి చాలా పెద్ద సంఘటన జరిగింది. పోలీస్ కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు. ఇంకొకరు చనిపోయే పరిస్థితుల్లో ఉన్నారు. అనేక మందికి తీవ్రమైన గాయాలయ్యాయి. అక్కడ వాళ్లు కొన్ని రోజుల నుంచి విద్యుత్ కేంద్రం వద్దని పెద్ద యెత్తున పోరాటం చేస్తున్నా కూడా చాలా బలవంతంగా, ఫోర్స్‌గా వాళ్లు చేస్తున్న కార్యక్రమాన్ని ఆపి పోలీస్ బలగాలను దింపి నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరపడం గానీ, కేసులు పెట్టడం, లాఠీఛార్జ్ చేయడం జరిగింది కాబట్టి దీనిపైన హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంటు ఇస్తామన్నారు. కానీ ఆ రోజు సభలో గందరగోళం మధ్య స్టేట్‌మెంటు ఇచ్చినా ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత దయచేసి మళ్లీ మీరు ఆ సబ్జెక్ట్‌ను తీసుకుని దానిపైన చర్చకు అవకాశం ఇస్తే వారికి న్యాయం జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER: Yes. I will call all the Floor Leaders into my Chambers. We will have a discussion. Let us move onto Question Hour now.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
## తీగలేరు కాలువ అలైన్‌మెంట్

ప్రశ్న నెం. 1(3518)

శ్రీ ఏ.సురేష్ (ఎర్రగొండపాలెం)– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ప్రజల డిమాండ్ మేరకు ప్రకాశం జిల్లా, పుల్లల చెరువు మండలంలోని కందలేరు ట్యాంక్ వరకు అనుసంధానించడం కోసం టి5 స్టేజ్ వద్ద తీగలేరు కాలువ అలైన్‌మెంటును ఖరారు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా ;

ఆ) అయితే, ఈ స్టేజ్ క్రింద వర్తింపయ్యే మొత్తం ఆయకట్టు విస్తీర్ణం, గ్రామాల సంఖ్య ఎంత?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పి.సుదర్శన్‌రెడ్డి) :**

అ) అవునండీ. ఈ విషయంలో సవివరమయిన సర్వే జరుగుతున్నది.

ఆ) సర్వే పూర్తి చేసిన తరువాత ఆయకట్టు విస్తీర్ణం, వర్తింపయ్యే గ్రామాల సంఖ్య వివరాలు అందుబాటులో వుంటాయి.

ప్రశ్న నెం.2 (3580)

MR. DEPUTY SPEAKER: Question No. 2(3580) is postponed at the request of the Hon'ble Members.

## చెర్లపల్లి జైలులో నిషిద్ధ వస్తువుల స్వాధీనం

ప్రశ్న నెం. 3(3752)

శ్రీ డి.సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) హైదరాబాదులోని చర్లపల్లి జైల్ అధికారులు ఖైదీల నుండి ఇటీవలి కాలంలో అనేక సెల్‌ఫోన్లు, గంజాయి మున్నగు వాటిని స్వాధీనం చేసుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) సదరు జైలుకు సంబంధించిన అనేక మంది అధికారులు నిందితులతో కుమ్మక్కై అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న, పైకాన్ని ముద్రిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీమతి పి.సబిత) :**

అ) అవునండీ.

ఆ), ఇ) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ జైళ్లు, సంస్కరణ సర్వీసుల డైరెక్టరు జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ విషయంలో విచారణకు ఆదేశించారు. సంబంధితులపై బాధ్యతను విధించడానికి జైళ్ల, అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బి.సునీల్ కుమార్‌ను విచారణాధికారిగా నియమించడం జరిగింది. విచారణ నివేదిక అందిన మీదట అవసరమైన చర్య తీసుకోవడమవుతుంది.

## విజయవాడ పట్టణంలో ఆధునిక డంపింగ్ యార్డు

ప్రశ్న నెం.4(3747)

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) విజయవాడ నగరంలో ఆధునిక డంపింగ్ యార్డును ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్న విషయం వాస్తవమేనా ;

ఆ) ఇందుకోసం భూమిని సేకరించడానికి చర్యలు తీసుకున్న విషయం వాస్తవమేనా ;

ఇ) ఎప్పటిలోగా దానిని ఏర్పాటు చేస్తారు ; ఇందుకోసం ఖర్చు చేయాల్సిన మొత్తాల వివరాలేమిటి ?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం.మహీధర్ రెడ్డి ) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం క్రింద మునిసిపల్ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రాజెక్టును మంజూరు చేయడమయింది. దీనిని 2012, మార్చి నాటికి పూర్తి చేయడమవుతుంది. ఈ ప్రాజెక్టుపై ఖర్చు చేయాల్సిన మొత్తాల వివరాలను దిగువ చూపడమయింది.

1. భూసేకరణ కోసం రూ.9.01 కోట్లు
2. 150 ఎంటి సామర్థ్యం గల కంపోస్ట్ ప్లాంటు, 200 ఎంటి సామర్థ్యం గల పారిశుధ్య గుంత, పరిపాలక బ్లాక్ మున్నగు వాటి నిర్మాణం కోసం రూ.21.50 కోట్లు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం) : అధ్యక్షా, విజయవాడ నగరంలో సుమారు 12 లక్షల మంది ప్రజలున్నారు. డంపింగ్ యార్డు లేకపోవడం వలన విజయవాడ నగరంలో కలెక్ట్ చేసిన చెత్తా చెదారం అంతా ఎక్కడ నిలువ చేస్తున్నారు, ఎక్కడకు తరలిస్తున్నారు అనే వాటి మీద మంత్రి గార్ని వివరణ అడుగుతున్నాను. గత సంవత్సరం డంపింగ్ యార్డు లేక పారిశుధ్య కార్యక్రమాల్లో వెనుకబడటం వలన విజయవాడ నగరంలో వందలాది మంది అనారోగ్యానికి గురై చాలా మంది చనిపోవడం జరిగింది. మంత్రి గారు రూ.9 కోట్లు భూసేకరణ కొరకు అని చెబుతున్నారు. మీరు ఆ భూసేకరణ ఏ ప్రాంతంలో చేశారు? ఇంత వరకు ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి కాకుండా..... వచ్చే మార్చి, 2012 కల్లా పూర్తి చేస్తామని మంత్రి గారి సమాధానంలో ఉంది. ఆ విధంగా కాకుండా ఎన్ని ఎకరాలు భూమిని సేకరించారు, ఎంత డంపింగ్‌కు దాంట్లో అవకాశం ఉంది, విజయవాడ నగరం మొత్తం మీద ఎన్ని డంపింగ్ పాయింట్లలో ఎంత చెత్తను రోజుకు కలెక్ట్ చేస్తున్నారు? వీటి మీద మంత్రి గారిని సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా.. ఇప్పుడు విజయవాడ నగరం ఒక్కటే కాదు. రాష్ట్రం మొత్తంలో..

MR.SPEAKER: I am allowing you though the question is specific. మీరొక జనరల్ సప్లిమెంటరీ అడగండి. మంత్రి గారు దానికి సమాధానం చెబుతారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు దాదాపు అన్ని మున్సిపాలిటీల్లో అంటే మా దగ్గర కూడా మా మిర్యాలగూడ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు కొరకు ల్యాండ్ కూడా సేకరించి, ఎక్కడైతే ల్యాండు తీసుకుంటున్నామో దానికి చుట్టూ కాంపౌండ్ వాల్, ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఆ ప్రాంతంలో వున్న ప్రజలందరూ కూడా వ్యతిరేకిస్తున్నారు. దానివల్ల డంపింగ్ యార్డు అక్కడి నుండి ఇంకోచోటకు మార్చడం జరుగుతోంది. కాబట్టి, ప్రభుత్వానికి నా రిక్వెస్టు ఏమిటంటే మీరు డంపింగ్ యార్డు ఎక్కడ పెట్టాలని నిర్ణయించినా ముందు దానికి కొంత బడ్జెట్ కేటాయించి చెత్తాచెదారం, స్మెల్ బయటకు రాకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి, దాంట్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే ప్రజలెవరూ కూడా అభ్యంతరం పెట్టడానికి అవకాశం లేదు. కానీ, వూరికే సైటు తీసుకుని ఓపెన్‌గా డంప్ చేయడం వల్ల స్మెల్ వచ్చి, కుక్కలు, పందులు చనిపోయినా, లేకపోతే దుర్వాసన వచ్చి ఎక్కడ డంపింగ్ యార్డు పెట్టినా ఆ చుట్టుప్రక్కల వుండే ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి, ఎక్కడ డంపింగ్ యార్డు పెట్టినా కాంపౌండ్ వాల్ నిర్మాణం జరిపి, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైనవన్నీ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసినట్లయితే ఆ డంపింగ్ యార్డు కార్యక్రమం సక్సెస్ అవుతుంది. ప్రజలకు ఇబ్బందీ, అసౌకర్యం లేకుండా వుంటుంది కాబట్టి, దయచేసి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని దానికి కావాల్సినటువంటి ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణుః స్పీకర్ సార్, ఇది జెఎన్ఎన్‌యూఆర్ఎం క్రింద చేపట్టిన ప్రాజెక్టు. జెఎన్ఎన్‌యూఆర్ఎం ఫస్ట్ ఫేజ్ టైం కూడా అయిపోవస్తోంది. కాబట్టి, మంత్రి గారు ఇప్పటికైనా సరే దీన్ని వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా మోడ్రన్ డంపింగ్ యార్డు అంటున్నారు. ఇప్పటికే చాలాసార్లు కోర్టుకు పోవడం, పలు కారణాల వల్ల ల్యాండ్ అక్విజిషన్ లేట్ అయిపోతోంది. కాబట్టి, దీని మీద హైదరాబాదు నుండి ఎవరైనా ఒక అధికారిని పంపించి, ఇమ్మీడియట్‌గా దాన్ని స్పీడప్ చేసి అసలు ఏం జరుగుతుందనేది ప్రభుత్వం వైపు నుండి తెలుసుకుంటే బాగుంటుందనేది నా అభిప్రాయం.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డిః అధ్యక్షా, పెద్దలు జూలకంటి రంగారెడ్డి గారు మిర్యాలగూడ డంపింగ్ యార్డు గురించి అడిగారు. ఏ మున్సిపాలిటీలోనైనా 12 వ ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్స్‌తో డంపింగ్ యార్డులకు సంబంధించి అవైలబుల్ మున్సిపల్ ఫండ్స్‌తోటే కాంపౌండ్ వాల్స్ మనం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ఇప్పటికే వారికి ఆదేశాలివ్వడం జరిగింది. తదనుగుణంగా వారు నిర్మించుకోవచ్చు. అలాగే, దేవినేని ఉమామహేశ్వర రావు గారు అడిగిన ప్రశ్నకు విజయవాడలో ఈ డంపింగ్ యార్డుకు సంబంధించి ప్రభుత్వం తరఫు నుండి కూడా జిల్లా కలెక్టరు గారు, సబ్‌కలెక్టర్ గారికి 9 కోట్ల 1 లక్షా 50 వేల రూపాయలు వారు డిపాజిట్ చేయమని అడగడం జరిగింది. నున్న విలేజ్‌లో ఈ ల్యాండ్ అక్విజిషన్ చేసే కార్యక్రమం సందర్భంగా దానికి గాను ఈ మొత్తం అమౌంట్ ఏదైతే సబ్ కలెక్టర్ గారు అడిగారో, ఆ టోటల్ అమౌంట్ కూడా మేము ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి కొన్ని కోర్టు కేసులు, కొంత ఫారెస్టు భూమి వుందని చెప్పి, దీనిమీద కొన్ని అభ్యంతరాలు వచ్చిన దరిమిలా పాతపాడు విలేజ్‌లో ప్రస్తుతమున్న డంపింగ్ యార్డుకు సమీపంలోనే ఇంకొక 83 ఎకరాల భూమి అక్కడ లభ్యంగా వుంది. సంబంధిత రైతులతో కూడా సబ్ కలెక్టర్ గారు మాట్లాడటం, కలెక్టర్ గారు దీని మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసి, ఈ మోడ్రన్ డంపింగ్ యార్డును అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ముద్దుకృష్ణమ నాయుడు గారూ...

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః సార్..సార్.. డంపింగ్ యార్డు లేక దుర్వాసనతో జనాలు చచ్చిపోతున్నారు. (మైకు లేదు)

MR.DEPUTY SPEAKER: I will give you an opportunity. ఉండండి. Let him ask supplementary. ముద్దుకృష్ణమ నాయుడు గారూ...

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, కేవలం విజయవాడ మాత్రమే కాదు, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా, రోడ్ల ప్రక్కనే చెత్తాచెదారాలు, వేస్టంతా వేసి ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారు. రోడ్లు కూడా బాగా పాడైపోతున్నాయి. మెయిన్ రోడ్ల ప్రక్కనే చెత్తను దొర్లించిపోతున్నారు. చెత్త ఎత్తడాన్ని ఎవరో కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. ఆ కాంట్రాక్టర్లు చెత్తను తీసుకువచ్చి ఎక్కడపడితే అక్కడ దొర్లించిపోతున్నారు. గ్రామాల్లో ఎజిటేషన్స్ వస్తున్నాయి. ఈ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మీదేమన్నా సమగ్రంగా ప్రభుత్వం దర్యాప్తు చేసిందా? దాని మీదేమన్నా చర్యలు తీసుకుంటోందా? ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? ఎప్పటిలోపు ఈ సమస్యను పరిష్కారం చేస్తారు?

శ్రీ మల్లాది విష్ణు: సార్, మంత్రి గారు చెప్పిన దాంట్లో కొంత అస్పష్టత వుంది. ఎందుకంటే అతి ముఖ్యమైనటువంటి విజయవాడ నగరపాలక సంస్థకి ప్రతిరోజూ కూడా కొన్ని వందల టన్నుల వేస్ట్ అంతా వస్తోంది. చుట్టుప్రక్కల ప్రాంతంలో డంపింగ్ యార్డు వుండటం మూలంగా ప్రజలందరూ కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం ముందుగా దీన్ని సీరియస్‌గా తీసుకుని, ఒక టైం బౌండ్ పెడితే బాగుంటుంది. ఎప్పటిలోపు ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేయాలనే విషయంలో గాని, నూతనంగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంలో గాని వీటన్నింటిపై అధికారులకు సూచనలిస్తే బాగుంటుంది. ఎందుకంటే ప్రజలందరూ కూడా దీని మూలంగా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, మంత్రి గారు స్పష్టంగా ఏ నెలలోపు, ఎప్పటిలోపు, ఏ,ఏ కార్యక్రమాలు పూర్తి చేస్తారనేది తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: సార్, లాస్ట్ ఇయర్ జబ్బులు వచ్చాయి. వందల మంది చనిపోయారు. నాకు మాట్లాడేందుకు అవకాశమివ్వండి సార్. (మైకు లేదు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఉండండి. మీరు అడిగింది అర్థమైంది. మినిస్టర్ గారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి: అధ్యక్షా, ఈ జెఎన్ఎన్‌యూఆర్ఎం క్రింద ఏ, ఏ మున్సిపాలిటీల్లో అయితే డంపింగ్ యార్డు సమస్య వుందో, వీటికి సంబంధించి అక్కడి రెవిన్యూ అధికారులతో చర్చిస్తున్నాము. ల్యాండు లభ్యత లేని కొన్ని మున్సిపాలిటీల్లో ఈ రకమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటి పరిష్కారం కోసం మా శాఖాపరంగా దీనికి సంబంధించిన నిధులను సమకూర్చేందుకు సిద్ధమై రెవిన్యూ శాఖ వారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నాము. చాలావరకు ఇటీవల కాలంలో సార్టవుట్ చేయడం జరిగింది. ఈ జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకం క్రింద మల్లాది విష్ణు గారు అడిగినట్లు విజయవాడ నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి వారు అడిగిన సుమారు 58 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఆ నిధులను 2012 మార్చినాటికి ఖర్చు పెట్టే విధంగా సంపూర్ణంగా చర్యలు తీసుకుంటున్నాము. ఏదైతే పాతపాడు దగ్గర 83 ఎకరాల డంపింగ్ యార్డు స్థలాన్ని చూస్తున్నామో, ఇది కూడా ఒక కొలిక్కి వస్తోంది. త్వరలోనే ఈ భూసేకరణ పూర్తి చేసి, 2012 మార్చి నాటికి గడువు లోపుగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేస్తామని చెబుతున్నారు. కృష్ణా జిల్లా కలెక్టరు ట్రాన్స్‌ఫర్ మూడ్‌లో వున్నారు. సబ్ కలెక్టర్‌కు పోస్టింగ్ లేదు. ఆయనేమో ల్యాండ్ ఎక్విజిషన్ అంతా రెవిన్యూ వాళ్ల మీద పెడుతున్నాడు. ఎన్ని వందల టన్నుల చెత్త మీరు ప్రతిరోజూ కలెక్ట్ చేస్తున్నారు? దాన్ని ఎక్కడ పెడుతున్నారు? అంటే మంత్రి గారి నుండి సమాధానం లేదు. ఈ ల్యాండ్ ఎక్విజిషన్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంలో క్లారిటీ లేదు. ఇంక ఏ విధంగా ఈ మోడర్న్ డంపింగ్ యార్డును పూర్తి చేస్తారు? ప్రజలను అనారోగ్యం బారి నుండి ఏ విధంగా కాపాడతారనేది స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణు: అధ్యక్షా, ఇప్పుడు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు దగ్గర కూడా చాలా ఇబ్బందులున్నాయి. అధికారులు ఒక్కసారి అక్కడికి పోయి ప్రజలెవ్వరికీ ఇబ్బందులు లేకుండా

చూసుకోమని చెప్పాలి. ఎందుకంటే నూతనంగా తయారయ్యే డంపింగ్ యార్డు అందుబాటులోకి వచ్చేవరకు తాత్కాలికంగా వున్నటువంటిది కూడా ఇబ్బందులకు గురౌతుంది కాబట్టి, మంత్రి గారు దీన్ని సీరియస్‌గా తీసుకుని పూర్తి చేస్తే బాగుంటుందనేది నా సలహా.

MR. DEPUTY SPEAKER: Minister Garu, Is there any time frame?

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, 2012 మార్చి నాటికి జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో వుండే అన్ని అంశాలను పూర్తి చేయాల్సిన ఆవశ్యకత వుంది. ఆ దిశగా సంపూర్ణమైన చర్యలను మేము తీసుకుంటున్నామని ఇంతకుముందే తెలియజేశాను. అలాగే, ఇప్పుడున్న డంపింగ్ యార్డులో ఎలాంటి ఇబ్బందులున్నా కూడా అధికారులను ఇక్కడ నుండి పంపించి దాన్ని పరిశీలించే కార్యక్రమం కూడా ఒక 15 రోజుల్లో పూర్తి చేస్తాము. రెండవది, విజయవాడ నగర పాలక సంస్థకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో అధికారుల ట్రాన్స్‌ఫర్లు అనేవి చాలా సహజం. ఉన్న అధికారులతోనే ఈ భూసేకరణ కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుంది. అలాగే, అన్ని లోకల్ బాడీస్‌లో కూడా భూసేకరణలో భాగంగా సైట్స్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమాన్ని ఏపీఎస్ఆర్ఏసీ వారికి అప్పగించడం జరిగింది. సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అంతకన్నా సీరియస్ కన్‌సర్న్‌గా ప్రభుత్వం తరఫున మేము కూడా ఈ డంపింగ్ యార్డు మీద దృష్టి పెట్టివున్నాం. విజయవాడలో వుండే చెత్త సమస్యను పరిష్కరించే క్రమంలో ఈ డంపింగ్ యార్డుకు సంబంధించిన కోర్టు కేసులు నున్న విలేజ్‌లో ఏవైతే వచ్చాయో, వాటిని అధిగమించేదానికి పాతపాడు విలేజ్‌కి ఇమ్మీడియట్‌గా ఈ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకునే మార్పు చేయడం జరిగింది. భూసేకరణకు సంబంధించి అక్కడ ఎలాంటి ఇబ్బంది కూడా లేదు. అక్కడున్న 83 ఎకరాల్లో సుమారు 8 ఎకరాలు గవర్నమెంట్ పోరంబోకు ల్యాండు. మిగతా దానికి కూడా మార్కెట్లో వున్న ఎగ్జిస్టింగ్ రేటుకు రైతులు ఒప్పుకోవడం జరిగింది. ఆ భూసేకరణ కూడా త్వరితగతిన పూర్తిచేసి డంపింగ్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రాజెక్టు గడువు లోపలే దాని ఏర్పాటు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Q.No.5(3679), Minister for Information and Technology as per delegation.

## విద్యుత్తు కొరతను అధిగమించుటకు చర్యలు

ప్రశ్న నెం.5 (3679)

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాబోయే వేసవి కాలంలో రాష్ట్రంలో విద్యుత్తు కొరత సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తీసుకోబోయే చర్యలేమిటి;

ఆ) సదరు సీజను మొదలవడానికి ముందే ఇప్పటికే అప్రకటిత విద్యుత్ కోతను విధించిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకోవలసిన చర్యలేమిటి?

**ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా, ఏపి డిస్కామ్‌లు, మార్చి 2011 లో 1000 మెగావాట్ల విద్యుత్తు, ఏప్రిల్ 2011 లో 800 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు కోసం ఇప్పటికే ఆర్డర్లను వుంచాయి. రాబోయే వేసవి కాలంలో రాష్ట్రంలో విద్యుత్తు కొరత సమస్యను అధిగమించడానికి సదరు విద్యుత్తు పరిమాణం కొనుగోలు కోసం ముందస్తుగానే ట్రాన్స్‌మిషన్ కారిడార్‌ను ఇప్పటికే బుక్ చేయడమయింది. ప్రస్తుతమున్న గ్యాసు ఆధారిత ప్రాజెక్టుల నుండి 500 మెగావాట్ల అదనపు విద్యుదుత్పత్తిని సాధించడానికి వీలుగా గెయిల్ ద్వారా 'రీ-గ్యాసిఫైడ్ లిక్విఫైడ్ న్యాచురల్ గ్యాసు' (ఆర్ఎల్ఎన్‌జి) వనరు కోసం ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేస్తున్నది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.20

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట) : అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో అప్రకటిత విద్యుత్ కోతను విధించిన విషయం వాస్తమేనా అంటే లేదండీ అన్నారు. కానీ గృహాలకు సంబంధించి కరెంటు కోత ఏడు గంటల వరకు కూడా అమలు జరుగుతోంది. ఆ విధంగా విద్యుత్ కోత లేకుండా, 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా అనేది ఒక విషయం. రెండవది, వ్యవసాయ రంగానికి సంబంధించి గతంలో రెండు స్పెల్స్‌లో నాలుగు గంటలు, మూడు గంటలు సరఫరా చేసే విద్యుత్‌ను ఏడు గంటలపాటు నిరంతరాయంగా సరఫరా చేయడమనేది మంచి విషయం. అది రైతులకు చాలా వెసులుబాటుగా ఉంటుంది. కానీ, రెండు స్పెల్స్ ఆ విధంగా సరఫరా చేసి, ఒక స్పెల్ రాత్రి పూట సరఫరా చేస్తున్నారు. అది కూడా పగటి పూటే సరఫరా చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే రైతులకు మరింత వెసులుబాటుగా ఉంటుంది. ఆ విధమైన ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, గ్రామాలలో పవర్ కట్ చాలా దారుణంగా ఉంది. వ్యవసాయానికి ఏడు గంటలు కూడా విద్యుత్ సరఫరా జరగడం లేదు. మంత్రిగారేమో.. మార్చిలో వెయ్యి మెగావాట్లు, ఏప్రిల్‌లో 800 మెగావాట్లను కొనడానికి ప్లాన్ చేసుకున్నామన్నారు. ఎంత ఉత్పత్తి అవుతుంది? మీరెంత సరఫరా చేస్తున్నారు? ఎంత కొంటున్నారు? ఎన్ని మిలియన్ యూనిట్లు అవసరం ఉంది? వ్యవసాయానికి, గృహ ఉపయోగాలకు, ఇండస్ట్రీలకు ఎన్ని మిలియన్ యూనిట్లను మీరు సరఫరా చేస్తున్నారు? అదేదో రిలయన్స్ వాళ్లు మనకు ఇస్తామని కమిట్‌మెంట్ ఇచ్చిన నాలుగు మిలియన్ క్యూబిక్ మీటర్స్ పర్ డే ఇవ్వడం లేదని చెప్పారు. 500 మెగావాట్ల విద్యుత్ శక్తి గ్యాస్ అధారిత ప్లాంటులు మూతపడిపోయాయి. అది వాస్తవమా కాదా? మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? గ్రామాలలో, మున్సిపాలిటీలలో, కార్పోరేషన్లలో ఎన్ని గంటలు కరెంటు కోతలు విధిస్తున్నారు? తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, వ్యవసాయానికి, గృహ అవసరాలకు విద్యుత్ కోత విపరీతంగా ఉంది. అనేక గ్రామాలకు, అనేక తాండాలకు సంబంధించిన వాళ్లు రాత్రిపూట కూడా కరెంటు లేక దోమలతో ఇబ్బందులు పడుతూ, మంచి నీళ్లు కూడా తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వందలాది ఫోన్లు అందరికీ వస్తున్నాయి. ఈ విషయం మీ దృష్టిలో ఉన్నదా లేదా? కరెంటు కోత లేకుండా చూడటానికి మీరు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం లేదు. అదేవిధంగా, రెండవసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నాటి ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజే 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. 9 గంటల పాటు విద్యుత్ సరఫరా అనేది ఇంత వరకు మీరు అమలు జరపడం లేదు. ఆ 9 గంటల విద్యుత్ సరఫరా అంశం మీ ఆలోచనలో ఉన్నదా లేదా? ఎప్పటి నుంచి దానిని అమలు చేస్తారు? కరెంటు కోత విపరీతంగా ఉన్నది. కరెంటు కోతను తీర్చడానికి మీరు తీసుకోవలసిన చర్యల గురించి మీరిచ్చిన సమాధానంలో సరిగ్గా లేదు. అందుకని ఇంకా ఏ రకమైన చర్యలు తీసుకుంటారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

డా.జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి) : అధ్యక్షా, విద్యుత్తు తీవ్ర సంక్షోభం అన్నది వాస్తవం. ఈ బడ్జెట్‌లో కూడా సుమారుగా రూ.4 వేల కోట్లను సబ్సిడీగా చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఎన్ని కబుర్లు చెప్పినా, వాస్తవమేమంటే, అటు వ్యవసాయానికి, గ్రామ ప్రాంతాలకు విద్యుత్తు సరిగ్గా అందడం లేదు. గుజరాత్ రాష్ట్రంలో గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్లను, సబ్ స్టేషన్లను వేరు చేసి 24 గంటలు విద్యుత్‌ను గ్రామాలలో ఏర్పాటు చేయగలిగారు. మన రాష్ట్రంలో కూడా గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్లను సబ్ స్టేషన్లను వేరు చేసి 24 గంటలు గ్రామాలకు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఏర్పాట్లను చేయడానికి ఏమైనా సిద్ధంగా ఉన్నారా? అలాంటి ప్రణాళిక ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉన్నదా? రెండవది, ప్రతి సబ్ స్టేషన్‌కి franchising సిస్టాన్ని పెట్టినట్లయితే చాలా పెద్ద ఎత్తున విద్యుత్‌ను ఆదా చేయవచ్చు. సబ్సిడీ భారం తగ్గుతుంది. ఆ మేరకు ప్రజలందరికీ టారిఫ్‌లు తగ్గుతాయి. రాష్ట్రంలో విద్యుత్ కొరత తగ్గుతుందని అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో ఆ ప్రయోగం జరిగింది. ఆ నేపథ్యంలో దాని కోసం పథకాన్ని ఏమైనా ఈ రాష్ట్రంలో చేపడుతున్నారా? మూడవది, కొరతను తగ్గించడం కోసం క్రొత్త విద్యుత్ ప్రాజెక్టులను తీసుకొస్తున్నామని అంటున్నారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌లో సింహాద్రి పవర్ ప్రాజెక్టును మనం ఒక ప్రమాణంగా తీసుకున్నాం. ఈ రోజు హిందుజా గానీ, మిగతా పవర్ ప్రాజెక్టులు వస్తున్నప్పుడు, గతంలో మనమే వారితో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించి, మా ఇష్టమొచ్చిన రేటుకి మేమెక్కడైనా అమ్ముకుంటాము, రాష్ట్రానికి అవసరమైతే, ఆ నాడు ఉన్న రేటును బట్టి అమ్ముతామంటే ఒప్పుకుంటున్నారు అని చెప్పారు. నిర్దిష్టంగా సింహాద్రి పవర్ ప్రాజెక్టు రేటును మించి కొనకుండా ప్రైవేటు పవర్ ప్రాజెక్టుల విషయంలో కట్టడి చేస్తారా లేదా? స్పష్టమైన హామీ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు నలుగురు దీని మీద అనుబంధ ప్రశ్నలు వేశారు. మొదట మాట్లాడిన గౌరవ సభ్యులు ఏడు గంటలు, రెండు దఫాలుగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఈ రెండు దఫాలు కూడా పగటి పూట సరఫరా చేస్తేనే మంచిదని సూచన చేశారు. దానితో ప్రభుత్వం ఏకీభవిస్తున్నది. ఆయా సందర్భాలలో అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి ఈ రొటేషన్ సిస్టంలో ఇస్తున్న విషయాన్ని గుర్తించమని కోరుతున్నాను. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏడు గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తూనే, ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నంలో రెండు దఫాలుగా పగటి పూటే సరఫరా చేసే ప్రయత్నం కూడా జరుగుతున్న వాస్తవాన్ని కూడా....

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ఏడు గంటలు కరెంటు రావడం లేదు సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇప్పుడున్న సమాచారం మేరకు గత సంవత్సరాల అనుభవాల మేరకు, ఈ సంవత్సరం వ్యవస్థ లోపం వల్ల ఎక్కడైనా ఇంటరప్షన్స్ అవుతాయి తప్ప, ప్రభుత్వం కోత విధించడం లేదు. దయచేసి దానిని గౌరవ సభ్యులు గమనించాలి.

(అంతరాయం)

దయచేసి సభ్యులు వేగ్‌గా కాకుండా ఎక్కడెక్కడ రావడం లేదో, ఆ గ్రామాలలో ఇన్ని గంటలు రాలేదు, లేదు ఇంతే వచ్చింది అనే విషయాన్ని సభ ద్వారాగానీ, మీ ద్వారా గానీ, నాకు ప్రత్యక్షంగాగానీ, డిపార్టుమెంటుకు గానీ సభ్యులు ఇచ్చినట్లయితే దానిని పరిశీలిస్తాం. అటువంటివి పునరావృతం కాకుండా తీసుకునే చర్యలను ప్రభుత్వం ఖచ్చితంగా చేపడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కోతలు విధించడం లేదని గుర్తించాలి. ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులైతే ప్రత్యేకంగా, ఆ గ్రామంలో, ఆ పట్టణంలో ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురండి. దానిని సరిదిద్దే ప్రయత్నం తప్పకుండా చేస్తాం.

(అంతరాయం)

మీరు ప్రశ్న అడిగారు నేను సమాధానం చెబుతున్నాను. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నంలో ప్రభుత్వం మీతోబాటుగా మీకంటే రెండడుగులు ముందుకేసి చేస్తుందని చెబుతున్నాను. అదే విధంగా, గ్యాస్ ప్లాంట్స్ క్లోజ్ అయ్యాయి, ఎన్ని గ్యాస్ ప్లాంట్స్ ఉన్నాయని అడిగారు. అలాగే, ఎన్ని యూనిట్లు అవసరముంది? ఎంత పర్చేజ్ చేస్తున్నారని గౌరవ సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు అడిగారు. ఫిబ్రవరి, 2011లో రిక్వైర్‌మెంటు 252 మిలియన్ యూనిట్లయితే, ప్రొడక్షన్ ద్వారా వచ్చేది 235 మిలియన్ యూనిట్లు. అయితే కొనుగోలు చేసేది 9 మిలియన్ యూనిట్స్‌గా నమోదు కాబడింది. మార్చి, 2011 నాటికి 275 మిలియన్ యూనిట్స్ అవసరమని అంచనా వేశాము. దీనికి 236 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి అవుతున్నది. బ్యాలెన్స్ 24 మిలియన్ యూనిట్లు, అంటే దాదాపు ఒక వెయ్యి మెగావాట్లు గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, ముందస్తుగా, ఉన్న ఒక్క వెయ్యి మెగావాట్లు సదరన్ కారిడార్‌ను మూడు మాసాల క్రిందటే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ చేసి, వెయ్యి మెగావాట్లను కొనుగోలు చేస్తున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఏప్రిల్లో కూడా 261 మిలియన్ యూనిట్లుగా ఉన్న విషయాన్ని 233 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్న నేపథ్యంలో, మరో 20 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి, అది కూడా ఒక యూనిట్ ధర రూ.5 చొప్పున, మనకు వచ్చే ఉత్పత్తి ధర కంటే, సరఫరా చేసే దాని కంటే అధికంగా ఉన్నప్పటికీ కూడా లో-ఓల్టేజ్ లేకుండా, విద్యుత్ కొరత లేకుండా, ఇండస్ట్రీలకు కోత లేకుండా, ఈ సంవత్సరం ముందస్తుగానే చేయడంతోబాటు, గ్యాస్ అధారిత ప్రాజెక్టులలో 75 శాతం కేటాయించినప్పటికీ కూడా సుమారు 65 శాతం మాత్రమే గ్యాస్ సరఫరా అవుతున్న నేపథ్యంలో, ఆ బ్యాలెన్స్ ఉత్పత్తికి గానూ, రీ-లిక్విఫైడ్ న్యాచురల్ గ్యాస్‌ను ఉపయోగించి, దానిని కేంద్రానికి ఇచ్చేసి, దాని ద్వారా వాటర్ సిస్టంలో గ్యాస్ తీసుకొని, మరో 500 మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశాము. కేంద్ర మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించింది. అది తుది దశలో ఉందనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా, మిత్రులు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు మాట్లాడుతూ, కరెంటు కోత లేకుండా చూడమని చెబుతున్నారు. కోత లేకుండా చేయడానికి చేసే ప్రయత్నంలో భాగంగా రీ-లిక్విఫైడ్ న్యాచురల్ గ్యాస్‌ను వెయ్యి మెగావాట్ల కొనుగోలు గానీ, త్రాగే నీటికి ఎట్టి పరిస్థితుల్లో సరఫరా..

(అంతరాయం)

నేను కోతలు కోసినా మీరు వాస్తవాలు చెప్పినా, చెప్పినామని చెప్పినా, ప్రజలు న్యాయ నిర్ణేతలు. ప్రజలకు తెలుసు. మా చిత్తశుద్ధిని శంకించడానికి ఆస్కారం లేదు. గత సంవత్సరంలో ఉన్న కొరతతో చూస్తే, ఈ సంవత్సరం కొరత లేకుండా, ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారతదేశంలో సదరన్ కారిడార్‌లో తమిళనాడుగానీ, కర్ణాటకగానీ, కేరళగానీ, వాస్తవాల రూపకంగా కేంద్ర ప్రభుత్వం కేంద్ర కారిడార్‌ను ప్రకటించిన వాస్తవాలను కూడా సభలో ఉంచడానికి నేను ముందుకు వస్తున్నాననే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.30

ఎక్కడైనా అవకాశం ఉంటే సమస్య ఉంటే తప్పనిసరిగా స్పందించి అది సరిచేయడానికి మాత్రమే ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవనీయులు జయ ప్రకాష్ నారాయణ్ గారు గ్రామాలలో ఇరవై నాలుగు గంటల విద్యుత్ సప్లై గురించి అడిగారు. ఇప్పటికే వ్యవసాయ పంపుసెట్లకు ప్రత్యేక ఫీడర్లు వేస్తే గాని ఇది అనువయ్యే పరిస్థితి లేదనే ఉద్దేశ్యంతో పైలట్ బేసిస్‌గా సెపరేట్ ఫీడర్లు వేస్తున్న సందర్భంగా భవిష్యత్తులో తప్పనిసరిగా గ్రామాలలో ఇరవై నాలుగు గంటలు విద్యుత్ సప్లై ఇచ్చే అవకాశాలున్నాయి. ఆ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందనే విషయంతోపాటు సింహాద్రి పవర్ ప్రాజెక్టు, హిందూజా గురించి this itself is a big subject, I can answer all the querries. కానీ ఇక్కడ హిందూజా సమస్య వచ్చింది కాబట్టి కొంత చెప్పవలసిన బాధ్యతగా నేను చెబుతున్నాను. హిందూజా 2001-02 సంవత్సరంలో మొట్ట మొదట ఒప్పందం కుదుర్చుకున్నది. కానీ 2003 సంవత్సరంలో వచ్చిన కొత్త చట్టం ప్రకారం ఇది మర్చెంట్ పవర్ ప్లాంట్‌గా రూపొందిన నేపథ్యంలో, మార్పులు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే ఒత్తిడి తీసుకొచ్చి, కొత్త చట్టం ఉన్నా కూడా దానిని మర్చెంట్ పవర్ ప్లాంటుగా పరిగణించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది ఇది ఇంకా పూర్తి స్థాయిలో ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రభుత్వం ఒప్పందం ఏర్పరచుకుంటుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా, మంత్రి గారు చాలా అసంబద్ధమైన సమాధానం చెప్పారు. ఎందుకంటే ఆయన అస్పష్టతతో ఉన్నారు. అసలు ఆయన గురించి ఈ రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ లేరు. కోతల మంత్రి ఎవరైనా ఉన్నారా అని అంటే ఆయనే.

MR.DEPUTY SPEAKER: Narendra Kumar Garu, that is not fair. If you want to have a private conversation with the Hon'ble Minister, you can do that. But on the Floor of the House, please do not indulge in such comments.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌: ఎందుకంటే మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు మేమేదో కోతలు కోస్తున్నామన్నట్లుగా మాట్లాడారు. మేం మంత్రి గారికి చెప్పిందేమిటంటే మీ శాఖలో కరెంటు కోతల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. మీరు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అప్రకటిత విద్యుత్ కోత ఈ రాష్ట్రమంతటా ఉన్నది. మొన్న మమ్మల్ని సబ్ స్టేషన్‌లలో మీటింగులు పెట్టమంటే, మీటింగు పెడితే అక్కడ అధికారులు చెప్పిన విషయమేమిటంటే మీరు నిర్దేశించిన సమయాలలో పై నుంచి పవర్ కట్ చేస్తున్నారు మమ్మల్ని ఏం చేయమంటారని వారి నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి కరెంటు పోయి వచ్చిన తర్వాత మోటరు వేస్తే తడిసిన పొలమే మళ్లీ తడుస్తుందని రైతులు చెబుతున్నారు. మంత్రి గారు సభను తప్పుదోవ పట్టించే విధంగా రాష్ట్రంలో బ్రహ్మాండంగా విద్యుత్ సప్లై చేస్తున్నామని చెప్పడం చాలా బాధాకరం, మంత్రిగారి వైఖరి పట్ల మేం తీవ్రమైన విచారాన్ని వ్యకం చేస్తున్నాం. 2009 సంవత్సరంలో తిరిగి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకంగా రైతులకు తొమ్మిది గంటల విద్యుత్తును ఇస్తామని చెప్పారు కానీ అది ఎప్పటిలోగా ఇస్తామనేది మాత్రం మంత్రిగారి సమాధానంలో చెప్పలేదు. విద్యుత్ కోతల వల్ల మంచి నీటి సమస్య గ్రామాలలో తీవ్రంగా ఉన్నది. గ్రామాలలో మంచి నీటికి సంబంధించి పూర్తిస్థాయిలో ఇరవై నాలుగు గంటల విద్యుత్ ఇచ్చే విధంగా మీరు నిర్ణయం చేస్తారా అని అడుగుతున్నాను. అదే విధంగా, ఈ రాష్ట్రంలో చాలా థర్మల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇందాక మంత్రి గారు చెప్పిన హిందూజా కావచ్చు ఇంకొకటి కావచ్చు, చాలా థర్మల్ ప్రాజెక్టులకు వేల కోట్ల రూపాయల విలువైన భూములను , వనరులను ఈ ప్రభుత్వం ఇస్తున్నది.

MR.DEPUTY SPEAKER: Where are we going? You ask supplementary. I have given you opportunity to ask a supplementary. మీరు డైరెక్టుగా ప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీని అడగండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌: దీనివల్ల ప్రయోజనాలు పొందిన విద్యుత్తు సంస్థలు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వం ఒక ఖచ్చితమైన విధానాన్ని అమలు చేస్తుందా లేదా అని అడుగుతున్నాను. ఎందుకంటే ఈ ప్రభుత్వం దగ్గర భూములు తీసుకొని...........

MR.DEPUTY SPEAKER: You should ask supplementary.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌: థర్మల్ ప్రాజెక్టులకు వీరు ఇస్తున్న భూములు, రకరకాలైన రిలాక్సేషన్‌లనిచ్చి ఈ రాష్ట్ర సంపదను మనం వారికి ఇచ్చినప్పుడు ఈ రాష్ట్ర అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ఆ కంపెనీల మీద ఉన్నది కాబట్టి ఈ రాష్ట్రం అవసరాలు తీర్చే విధంగా ఖచ్చితంగా వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి ఇచ్చే విధంగా ఒక ఖచ్చితమైన విధానాన్ని ఈ ప్రభుత్వం తీసుకొస్తుందా అని మేం ప్రశ్నిస్తున్నాం.

డా. జయ ప్రకాష్ నారాయణ్‌: అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు ఇరవై నాలుగు గంటల విద్యుత్ సప్లై గురించి ఆలోచన చేస్తున్నామన్నారు, పైలట్ బేసిస్ మీద అగ్రికల్చర్‌కి, నాన్ అగ్రికల్చర్‌కి కొన్ని చోట్ల ఫీడర్ లైన్స్‌ను సెపరేట్ చేశామని చెప్పారు. నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి

తీసుకొస్తూ మంత్రి గారిని కోరేదేమిటంటే గుజరాత్ రాష్ట్రంలో అక్కడి గ్రామ ప్రాంతాలలో ఇరవై నాలుగు గంటల విద్యుత్ సప్లై ఉండటం వల్ల నలభై శాతం జనాభా పట్టణాలకు వలస వెళ్లడం తగ్గిపోయింది. విద్యుత్ లేకపోతే నిరుపేదలు పొట్టచేత పట్టుకుని లక్షలాది మంది నగరాలకు వలస వెళుతున్నారు. ఇంత కీలకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్దిష్టంగా ఏ కాలానికి ఏ సంవత్సరానికి పూర్తి చేస్తారనే కాలపరిమితిని చెప్పండి. ఎందుకంటే ప్రభుత్వానికి ఒక ప్రణాళిక లేకుండా ఊర్కే ఏదో చేద్దామంటే యాభై ఏళ్లు పడుతుంది. పక్కనున్న రాష్ట్రాలు చాలా వేగంగా లక్షలు, వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించి లక్షల సంఖ్యలో యువతకు ఉపాధిని కల్పించి ప్రపంచంలోనే చాలా గొప్ప స్థానానికి వెడుతుంటే మన వాళ్లు మాత్రం కిందకు వెడుతున్నారు కాబట్టి నిర్దిష్టమైన కాలపరిమితిని పెట్టండి.

రెండవది మర్చెంట్ పవర్ ప్లాంట్స్ గురించి చెప్పారు. మన రాష్ట్రంలో దాదాపుగా అరవై వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం సంతకాలు చేసిన కాగితాలున్నాయి. పద్దెనిమిది వేల కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాలలోనే ఉన్నాయి. అధికారికంగా ప్రభుత్వం దగ్గరే మరొక 28 వేల కోట్లు ప్రైవేటు ప్రాజెక్టులున్నాయి. మరొక 20 వేల కోట్ల మెగావాట్లు లోపాయికారిగా మాట్లాడుతున్నారు.

రాష్ట్రంలోని ప్రజలంతా పొల్యూషన్ మూలంగా రెస్పిరేటరీ ప్రాబ్లమ్‌తోనో లేదంటే ఇంకొక ప్రాబ్లమ్‌తోనో బాధ పడుతున్నారు. కానీ విద్యుత్తును పక్క రాష్ట్రాలకు పంపించి అక్కడ ఉద్యోగాలు కల్పించడమా? ఇది ఏం విధానం? నిర్దిష్టంగా ఈ రాష్ట్రంలో విద్యుత్తులో మర్చెంట్ పవర్ ప్లాంట్స్‌ను మేం అనుమతించము. దానికి మేం భూములనివ్వము, ఇతర వనరులనివ్వము, ఇక్కడ పొల్యూషన్‌ను భరించమనే విధానమున్నదా?

మూడవది, ఇందాక మంత్రి గారు హిందూజా గురించి చెప్పారు. అసెంబ్లీలో సమాధానాలు చెప్పడంలో మంత్రిగారు చాలా సమర్థులు. ఆనాడు NTPC కి చెందిన సింహాద్రి పవర్ ప్రాజెక్టు రేట్స్‌ను ఫిక్స్‌డ్ కాస్టు మించకుండా మేం ఒప్పందం చేసుకున్నాము. ఇప్పుడు మళ్లీ ఆలోచన చేసి అరమరికలు లేకుండా ఏదో ఒకటి చేస్తామని చెబుతున్నారు. సింహాద్రి పవర్ ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి డెడికేటెడ్ పవర్ ప్రాజెక్టుగా NTPC ద్వారా ఏర్పాటు అయింది. దేశం మొత్తంలో ఒక రాష్ట్రానికి డెడికేటెడ్‌గా వచ్చింది ఇదే మొట్ట మొదటిది. అతి తక్కువ ఖర్చు ఉన్నది ఆ పవర్ ప్రాజెక్టు. కాబట్టి మీరు పవర్ పర్చేజ్‌లో విధిగా ఆ రేటుకు ఇవ్వాళ ఒప్పందం లేకపోతే.........

MR.DEPUTY SPEAKER: Jaya Prakash Narayan Garu you ask the question directly.

డా. జయ ప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, ఎందుకంటే రాష్ట్రంలో జరిగే కీలకమైన అంశాలు ప్రజలకు అర్థం కావాలి. సోంపేట సంఘటనకు, కాకరాపల్లి సంఘటనకు, ఇప్పుడు నేను అడిగే ప్రశ్నలకు సంబంధం ఉన్నది. దానిని దాటవేస్తే లాభం లేదు. అందుచేత మీరు విధిగా సింహాద్రి ప్రాజెక్టును దాటకుండా NTPC ని దాటకుండా మీరు పిపిఏలు పెట్టుకుంటారా? రెండవది ఇలాంటి పవర్ ప్రాజెక్టులో ఒకవేళ అవసరమొస్తే అయిదు, పది రూపాయలకు కొంటామంటున్నారు. మన రాష్ట్రంలోనే రెండు రూపాయలకు ఉత్పత్తి చేస్తే అయిదు రూపాయలు పెట్టి కొనుక్కోవడానికి మనమేమైనా వెర్రివాళ్లమా? కాబట్టి విధిగా మన రాష్ట్ర

అవసరాలకు మొట్ట మొదట  అనుగుణంగా వచ్చే ఏర్పాటు చేస్తారా లేదా? దీనికి స్పష్టమైన సమాధానాలు రాకపోతే ఈ రాష్ట్ర భవిష్యత్తు చాలా అంధకారంగా ఉంటుంది.

MR.DEPUTY SPEAKER; You can discuss the demands on energy. Yes Julakanti Rangareddy Garu.

ఉ.9.40

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలకు మంత్రి గారు  సరిగా సమాధానం చెప్పలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మళ్లీ అడగండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అందుకనే సార్.  పొన్నాల గారు  పొందుగా సమాధానం చెబుతారు గానీ, దాంట్లో  సారాంశం మాత్రం తక్కువగా ఉంటుంది. సమాధానం మాత్రం చాలా పొందుగా ఉంటుంది.

సార్, ఇప్పుడు మీరు, రైతులకు  తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరాపై చిత్తశుద్ధి, చిత్తశుద్ధి అని పది పర్యాయాలు అన్నారు. నిజంగానే మీకు చిత్తశుద్ధి ఉంటే తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరా అనేది మీరు రెండోసారి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలవుతున్నా ఎందుకు మీరు సరఫరా చేయలేకపోతున్నారు? దీంట్లో మీ చిత్తశుద్ధి అనేది కనిపిస్తోంది కదా! ఇప్పటికైనా సరే తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరా అనేది వ్యవసాయ రంగానికి మీరు ఎప్పటి  నుంచి ఇస్తారు, ఏమిటి, అనేది మొదటి ప్రశ్న.

రెండవ ప్రశ్న ఏమిటంటే, కరెంటు సరఫరా లేక మంచినీళ్ల స్కీములు రాష్ట్రంలోని గ్రామాల్లో నడవడం లేదు.  ఇది వాస్తవమా, కాదా? విషయం మీ దృష్టికి వస్తోందా, లేదా?  ఈ మంచినీటి స్కీములు గ్రామాల్లో నడవకపోతే, గ్రామాల్లో త్రాగునీటి యెద్దడి ఏర్పడి ప్రజలు, పేదవాళ్లు ఇబ్బంది పడుతున్నారు సార్.

మూడవ ప్రశ్న ఏమిటంటే, ప్రస్తుతం మీరు రైతులకు ఇస్తున్నటువంటి ఏడు గంటల విద్యుత్తును కొన్ని ప్రాంతాల్లో, గ్రామాల్లో కూడా రోజుకు  ఏడు విడతలుగా సరఫరా చేస్తున్నారు. ఇది వాస్తవం. మేము గ్రామాల్లో తిరుగుతూ ఎండిపోయిన పొలాలను చూశాం. అందుకే మీరు సరఫరా చేస్తున్న ఏడు గంటల విద్యుత్తును కూడా సక్రమమైనటువంటి పద్ధతుల్లో వ్యవసాయానికి నష్టంలేకుండా, పంటలు ఎండిపోకుండా ఇవ్వడానికి కావాల్సిన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రి గారు..... Yes, Minister for Information and Technology.........

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్, మాట్లాడేటప్పుడు మీరు ఇట్లా మైక్ కట్ చేస్తే ఎట్లా సార్.

MR. DEPUTY SPEAKER: See, this is the second time I have given you the mike. You can't ask eight or nine Questions. సప్లిమెంటరీ అన్నప్పుడు ఒకటి అడగాలి మీరు. రంగారెడ్డి గారూ ఆల్‌రెడీ మూడు ప్రశ్నలను అడిగారు మీరు. త్వరగా అడగండి రంగారెడ్డి గారు....

శ్రీ జూలకంటి రంగారెడ్డి: థ్యాంక్యు సార్. ఇవాళ దళితవాడల్లో, తాండాల్లో కొంత మంది కరెంటు బిల్లులు కట్టడం లేదనే నెపంతో తాండాలకు తాండాల్లో, దళితవాడలకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నారు. ఆ పేదవాళ్లు కనీసం ఒకటి, రెండు బల్బ్‌లు కూడా కరెంటు వాడుకోవడానికి, దేశంలో జన్మించిన పాపానికి అవకాశం లేదా సార్? కరెంటు సరఫరాను మీరు ఎందుకు నిలిపివేస్తున్నారు?

MR. DEPUTY SPEAKER: Please come in a different form Ranga Reddy garu. ఈ ప్రశ్న దేనికి సంబంధించింది?

శ్రీ జూలకంటి రంగారెడ్డి: దళితవాడలకు, తాండాలకు కరెంటు సరఫరాను నిలిపివేయడమనేది సరైనది కాదు. ఆ విధంగా కరెంటు సరఫరాను నిలిపివేయకుండా ఉండేందుకు చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కరెంటు అప్రకటిత కోత ఉంది అని మళ్లీ ఈ సభ ద్వారా తెలియజేస్తున్నారు. అప్రకటిత కోత అనేది రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఉంది అనే విషయం చెబితే, దానికేమైనా కారణాలుంటే తెలియజేస్తాను. లేదా బాగుచేయాలనే విషయాన్ని వారు తెలియజెప్పినట్లైతే, తప్పనిసరిగా దాన్ని ప్రభుత్వం గుర్తిస్తుంది.

అదే విధంగా అధికారులు కూడా నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు అనే మాట కూడా వాస్తవం అని మరి వారికి చెప్పినారేమో గానీ, రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉన్న విద్యుత్తు ఉత్పత్తి గానీ, కొనుగోలు గానీ, సరఫరా కోసం మెరుగుపర్చడానికి చేసిన చర్యల వల్ల, ఈ నిస్సహాయత ఉండడానికి ఆస్కారం లేదు. అటువంటిదేమైనా ఉంటే మేము తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

సభను తప్పుదోవ పట్టించే విధంగా అని గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. సభను తప్పుదోవ పట్టించే విధంగా ఏనాడు కూడా, ఎప్పుడూ కూడా, భగవంతుని మీద, చట్టం మీద, శాసనం మీద ప్రమాణం చేసి ఇక్కడకు వచ్చిన మేము ఆ చర్యలు చేపట్టం. రైతుల పట్ల విచారం అని అంటున్నారు. అయ్యా, ఇక్కడ ............

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: All of you have spoken. You should give the Minister an opportunity now. Yes, Minister garu........

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, రైతుల పట్ల రోజుకు ఇస్తున్న ఏడు గంటల కరెంటు సరఫరాను రెండు దఫాలుగా ఇస్తే మంచిదనే సూచనను కొంత మంది గౌరవ సభ్యులు చేశారు. మరి కొంత మందేమో అసలు

కరెంటు సరఫరా కావడం లేదని రైతుల పట్ల విచారం చేస్తున్నట్టుగా ఈ సభలో తెలియజేశారు. రాష్ట్రంలో వ్యవసాయ ఫీడర్లు 9,210 ఉన్నాయి. అధ్యక్షా, దయచేసి గౌరవ సభ్యులను మీ ద్వారా కోరుతున్నాను. ఏమిటంటే, ఏడు గంటలు ఒకటే స్పెల్‌లో single spellలో దాదాపు 4,986 ఫీడర్లు అంటే దాదాపు 52, 53 శాతం కరెంటు సరఫరా కేవలం ఒకే స్పెల్ లోపల ఏడు గంటలు సరఫరా చేస్తున్న విషయాన్ని, రెండు స్పెల్స్‌లో ఇచ్చేది 4,163 ఫీడర్లలో, అంటే ఇక మిగిలినవి ఎన్ని అధ్యక్షా, 65 ఫీడర్లలో మూడు స్పెల్స్‌లో ఇస్తున్నారు.

(శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నుంచి అంతరాయం)

Yes, Yes. I will give you. నన్ను ముందుగా సమాధానం చెప్పనీయమని చెప్పండి అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: You continue. Please you continue.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నేను ఏకసంథాగ్రాహిని. ప్రశ్న అడిగితే సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. మధ్యలో డిస్టర్బ్ చేసి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తే, నేనెట్లా సమాధానం చెప్పేది అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: Nothing is going on record. What you are speaking is going on record. Please continue.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: థ్యాంక్యు వెరి మచ్.

( ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలిస్తే తెలుస్తుంది అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు).

MR. DEPUTY SPEAKER: Yes, all the Hon'ble Members can go to the Sub-Stations.

(అంతరాయం)

SRI PONNALA LAKSHMAIAH: Not only that. If there is any deviation of what I say on the Floor of this Assembly, please bring it to our notice. We will correct it. We will take all measures that are required to see that the power supply will be regularized. O.K. జనరల్‌గా ఏదో ఒక రకంగా చెప్పడం కంటే, సాక్ష్యాధారాలతో, ప్రదేశాలతో మీరు వ్రాసి ఇవ్వండి. ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ.పి. ట్రాన్స్‌కోకు సరిదిద్దడానికి అవకాశం ఇవ్వండి. అంతేగానీ, జనరల్‌గా ప్రశ్నడిగితే సమాధానం మాత్రం కూడా జనరల్‌గానే ఉంటుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

తరువాత గౌరవనీయులైన డా. జయప్రకాష్ నారాయణ్ గారు గుజరాత్ రాష్ట్రం విషయం గురించి, ఇరవై నాలుగు గంటలు విద్యుత్తు సరఫరా గురించి మాట్లాడారు.

(ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చేత సభకు అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: నరేంద్ర కుమార్ గారూ మీరు ఏమైనా మాట్లాడదలచుకుంటే మీ పేర్లన్నీ రాసి ఇవ్వండి. నేను అవకాశం ఇస్తాను. డిమాండ్స్ అప్పుడు మాట్లాడండి.

SRI PONNALA LAKSHMAIAH:Gujarath Scheme on separation of feeders is under reviewr.పైలెట్ ప్రాజెక్ట్ క్రింద కొంత చేపడుతున్నాం. On evaluation of the Pilot Project, we will definitely come back to the House, inform the Hon'ble Members and also the people of this State. పైలెట్ ప్రాజెక్ట్ ఎవాల్యుయేషన్ అయిన తరువాత తప్పనిసరిగా ప్రభుత్వం ఈ విషయం మీద స్పందించి

నిర్ణయం తీసుకునే ముందు మిమ్ములను సంప్రదించడమే గాకుండా మీ సలహాలను, సూచనలను తీసుకున్న తరువాతనే తుది నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా సింహాద్రి మర్చంట్ పవర్ ప్లాంట్ గురించి సభ్యులు మాట్లాడారు. దీని మీద లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో గౌరవ సభ్యుల ద్వారా ప్రశ్న చర్చకు వచ్చింది అధ్యక్షా. దానికి సమాధానం చెప్పడం జరిగింది. ఇక్కడ కూడా మరో ప్రశ్న ఈ అంశం మీదనే అంటే హిందూజాల మీదనే, సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ మీదనే ఉన్నది. అయినా, సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ గతంలో వచ్చిన రీతిలో ఈ మర్చంట్ పవర్ ప్లాంట్ పాలసీ రాకముందు, 2003వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురాకముందు ఏర్పరచుకున్నది గాను, దాని మీద రాష్ట్ర ప్రభుత్వం ఈ హిందూజాల మీద పెట్టుబడి ఎక్కువగా ఉన్నదనే విషయాన్ని వారు దృష్టికి తీసుకుపోయి, అనుమతించడపోవడం అది సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటీ వారు, వాళ్ల పెట్టుబడిని అప్రూవ్ చేసిన నేపథ్యంలో, ఆ పెట్టుబడి ద్వారా విద్యుత్తు ధర ఎక్కువగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం అబ్జక్షన్ తెలియజేసిన దాంట్లో కొత్త చట్టం వచ్చింది. కాలయాపన జరిగింది. కొత్త చట్టం వచ్చినప్పటికీ కూడా ప్రభుత్వం తనంతటా తానుగా భూములు ఇవ్వకపోయినా, వారే స్వయంగా కొన్నప్పటికీ కూడా, ఈ చట్టం వచ్చిన నేపథ్యంలో, దీనికి సంబంధించిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తీసుకువచ్చి, రాష్ట్రానికి మేలు జరిగేలా చర్యలు చేపట్టే విధంగా సంప్రదింపులు జరుపుతున్న విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ఇంకా మిగతా వివరాలు, కావాలంటే తప్పనిసరిగా ప్రశ్న రూపంలో గానీ, బడ్జెట్ రిప్లైలో గానీ సభ్యులకు నేను తెలియజేస్తాను.

దళితవాడల్లో విద్యుత్తును తొమ్మిది గంటలు సరఫరా చేయాలని గౌరవ సభ్యులు, శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

(మీరే ప్రామిస్ చేశారని తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మైక్ లేకుండా అన్నారు).

Yes. మేము ప్రామిస్ చేయలేదని అనలేదు. చేస్తున్నాం. విద్యుత్తు సరఫరా సిస్టమ్‌ను మెరుగుపర్చడానికి బలోపేతం చేయడానికి సుమారు పద్నాల్గు వేల కోట్ల రూపాయలతో వచ్చే కొద్దికాలం లోపల చర్యలు చేపడుతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రభుత్వం ఎప్పటికీ వెనకడుగు వేయదు.

గత ప్రభుత్వాల మాదిరిగా ఎన్నికలప్పుడు ఒక మాట చెప్పి, ఎన్నికల తరువాత మొండి చెయ్యిని చూపించడం లేదు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Yes, Minister garu....... Please complete. I will close this Question....

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇప్పుడు ఏడు గంటలు విద్యుత్తును సరఫరా చేస్తామని చెప్పి, గత ఏడు సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం విద్యుత్తును సరఫరా చేస్తున్న వాస్తవం విషయాన్ని గుర్తించినట్లైతే, ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని, దానికనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలోని దళితవాడల్లో విద్యుత్తును అధికారికంగా నిలుపుదల చేయడం లేదు. ఎక్కడైనా పొరపాటున వత్తిడి తీసుకుని వస్తే, వత్తిడి లేకుండా అధికారులతో మాట్లాడి, కరెంటు సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి సహకరించవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. ఈ రాష్ట్రం దేశంలో అన్ని రాష్ట్రాల కంటే విద్యుత్తు ఉత్పాదనలో గానీ, విద్యుత్తు సరఫరాలో గానీ, మేలైన విద్యుత్తును అవసరాలకు అందించడంలో గానీ తప్పని సరి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం అగ్రగామిగా ఉందనే విషయాన్ని సభ దృష్టికి, ప్రజల దృష్టికి మీ ద్వారా నేను తీసుకుని వస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Yes. Move on to the next Question. Question No. 3579 (06) Minister for Handlooms and Textiles.

(అదే సమయంలో తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు, సర్వ శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దేవినేని ఉమా మహేశ్వరరావు, చిన్నం రామకోటయ్య తదితరులు వారి స్థానాల్లో నిల్చొని మరో సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వాలని, ప్రొటెస్ట్ చేస్తున్నామని అంటూ గౌరవ ఉప సభాపతిని కోరారు).

MR. DEPUTY SPEAKER: I believe that it is your maiden answer. Yes. .....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER: I have given you more than forty minutes time on this Question. మీరు డిమాండ్స్ అప్పుడు మాట్లాడండి. అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చొండి.

(మరో వైపు శ్రీ జూలకంటి రంగారెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, ప్రొటెస్ట్ చేస్తున్నానంటూ గౌరవ ఉప సభాపతిని కోరారు)

MR. DEPUTY SPEAKER: Ranga Reddy garu, this is not fair. You have already asked eight Supplementary Questions. It is not correct. నేను మీకు అవకాశం ఇవ్వనప్పుడు, మీరు ప్రొటెస్ట్‌కు వెళ్లొచ్చుండి. This is not correct. ఇంత మందికి మాట్లాడే అవకాశం ఇచ్చినప్పుడు మళ్లీ మీరు ఇప్పుడు ప్రొటెస్ట్ అంటే ఎట్లా?

(అంతరాయం)

అట్లా కాదండి. నేను ఒకే ఒక సింగల్ సప్లిమెంటరీ ఇస్తే, మీరు ప్రొటెస్ట్ చేయొచ్చు. అంతమంది సభ్యులు సప్లిమెంటరీ ఇచ్చినప్పటికీ, నేను వారికి మాట్లాడే అవకాశం ఇచ్చినప్పటికీ మళ్లీ ప్రొటెస్ట్ అని అంటారేమిటి మీరు? రంగా రెడ్డి గారు మీరు నేను చెప్పేది వినండి. If it is single supplementary, I can understand. I have given you opportunity to ask so many supplementary Questions, you still want to take the time of the House for another protest. దయచేసి కూర్చోండి. ముందుగా ముద్దుకృష్ణను నాయుడు గారు మీరు మాట్లాడండి.

ఉ.9.50

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా, ప్రభుత్వం దృష్టికి మేము పదే పదే తీసుకువెళ్లాము. గ్రామాలలో, పట్టణాలలో విద్యుచ్ఛక్తి కోత ఉంది. వ్యవసాయానికి చాలా పర్యాయాలు ఈ విషయంలో ఇబ్బందులు కలుగుతున్నాయి. 7 గంటల విద్యుత్ ఇవ్వడం లేదు. పైర్లన్నీ ఎండిపోతున్నాయి. గ్రామాలలో అంధకారం ఉంది. విద్యార్థులు చదువుకోవడానికి వీలు లేకుండా ఉంది. దోమలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 9 గంటలు విద్యుత్‌ని ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అయింది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. మొట్టమొదట ఆ ఫైలు మీదనే సంతకం పెట్టామని అన్నారు. ఈ విషయంలో రూ.1400 కోట్లకి సంబంధించి అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అధికారికంగా విద్యుచ్ఛక్తి కోత అని చెప్పలేదు. అనధికారికంగా విద్యుత్ కోతను విధిస్తున్నారు. సింహాద్రి పవర్ ప్లాంట్ గురించి చెప్పారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1000 మెగావాట్ల విద్యుత్‌ని ఆంధ్రప్రదేశ్‌కి తీసుకువచ్చారు.

2003వ సంవత్సరంలో చట్టం వచ్చింది. ఇప్పుడేమో మేము ప్రయత్నం చేస్తున్నామని చె బుతున్నారు. తమిళనాడులో కాణిపాకం అణు విద్యుచ్ఛక్తికి కానీ, నైవేలిలోని బొగ్గు ఆధారిత ఎన్‌టిపిసి., మొదలైనచోట్ల నుండి నూరు శాతం తమిళనాడు తీసుకొంటున్నది. ప్రభుత్వం తరఫున తీసుకోవడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు. 35 శాతం మనకు ఇచ్చి మిగిలిన 65 శాతం ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నామని చెబుతున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో వారి ప్రభుత్వమే పరిపాలిస్తోంది. వారి ప్రభుత్వం చేతకానితనం అది. హిందూజా కంపెనీకి మొత్తం భూమిని ఇస్తే, వారు నూరు శాతం ఇచ్చేదిపోయి రేటు పెంచి 25 శాతం మనకు ఇచ్చి 75 శాతం ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నారు. కోస్టల్ బెల్ట్‌లో 50,000 మెగావాట్ల థర్మల్ బేస్డ్ ప్రాజెక్టులు వచ్చాయి. అన్నింటిలో ఈ రాష్ట్రం అమ్మాలని నిబంధన లేదు. మన భూమి, మన నీరు , కానీ కాలుష్యం మనకు వస్తోంది. రాష్ట్రం అంతటా బూడిద డంప్ అవుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది. మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు.

సోంపేట, కాకరాపల్లి కాల్పులు చూసాము. వద్దని ప్రజలు చెబుతున్నా ప్రభుత్వం వినడం లేదు. మంచి భూమిని తీసుకుంటున్నారు. పర్యావరణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా చేస్తున్నారు. ఏమీ పట్టించుకోవడం లేదు. ఈ ప్రభుత్వం 7 గంటలు కరెంటు ఇస్తామని ఊరికే మాటలు చెబుతున్నారు. దాదాపు కొన్ని వేల ఫీడర్స్‌లో కరెంటు ఇస్తున్నామని చెప్పి, రెండవ షిఫ్ట్‌లో 70 వాట్స్‌ని మూడు షిఫ్టులలో ఇస్తున్నామని అవాస్తవాలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వానికి రైతుల మీద ఏ మాత్రమూ ప్రేమ లేదు. వరదలు వచ్చినా పట్టించుకోవడం లేదు. రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడం

లేదు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదు. వీటన్నింటికిగాను మా పార్టీ తరఫున మేము నిరసనను వ్యక్తపరుస్తూ, వాకౌట్ చేస్తున్నాము

( తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు )

శ్రీ జె. రంగారెడ్డిః అధ్యక్షా, మంత్రి గారిని సూటిగా 8 ప్రశ్నలు అడిగాను. కనీసం ఐదారు ప్రశ్నలకైనా సరైన సమాధానం రాలేదు. 9 గంటల కరెంటు సప్లై ఎప్పటి నుండి ఇస్తారని అడిగితే , ఇస్తామని మాత్రమే చెబుతున్నారు. రెండు సంవత్సరాల నుండి ఇదే మాట చెబుతున్నారు. ఇప్పుడు కూడా వారు ఇచ్చిన సమాధానంలో ఇన్ని రోజులలో ఇవ్వబోతున్నామని సమాధానం చెప్పలేదు. రెండవ విషయం, ఈ రోజు గ్రామాలలో వ్యవసాయ రంగానికి, అదే విధంగా గృహ అవసరాలకు కరెంటు కోత తీవ్రంగా ఉందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైతులంతా నష్టపోతున్నారు. మిషనరీ పనులు నడవడం లేదు. దీని మీద ఒక నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. కరెంటు కోత లేకుండా చేస్తామని చెప్పలేకపోయారు. మేము అడిగిన వాటికి సరైన పద్ధతిలో మంత్రిగారు సమాధానం చెప్పనందుకుగాను నిరసన వ్యక్తపరుస్తూ వాకౌట్ చేస్తున్నాను.

( సిపిఐ(ఎం) సభ్యులు వాకౌట్ చేసారు )

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ప్రశ్నలూ, సమాధానాలు ప్రభుత్వం వద్ద ఉన్న వాస్తవాలు అన్నింటిని బేరీజు వేసుకోవలసిన నేపధ్యంలో చట్ట సభలో రాజకీయ కోణంలో మొసలి కన్నీరు కార్చడానికి వినియోగదార్ల మీద, రైతుల మీద ప్రేమ ఒలకపోయడం, చట్ట సభలో మేము మీ తరఫున మాట్లాడామని రుజువు చేసుకోవడానికి చేసిన నిరసనలు, ఆరోపణలు తప్ప మరొకటి కాదు. వాస్తవాలు లేవు. నేను ఎంతో అథారిటికల్‌గా ఎక్కడయితే అప్రకటిత కోత ఉందో దానిని తెలియచేయవలసిందిగా సభ్యులను ప్రత్యక్షంగా కోరాను. ఎక్కడా కూడా ఇన్ని గంటలు పోయిందనే విషయం మా దృష్టికి తీసుకురాలేదు. కానీ సభ్యులు అదేమీ చెప్పకుండా నిరసన వ్యక్తపరచారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ట్రాన్స్‌కో, జెన్కో విషయాలు చెప్పడానికి తమరు అనుమతిస్తే చెప్పడం జరుగుతుంది. రాష్ట్ర ప్రజలంతా సంతోష పడతారు. మొసలి కన్నీరు కార్చేవారు ఎక్కడ పొలాలు ఎండిపోయాయో చెప్పలేదు. వారు చేసిన ప్రొటెస్ట్‌కి అర్థం లేదు. ఈ విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరణ చేసే విషయంలో అన్ని చర్యలు చేపడుతున్నాము. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎక్కువగా విద్యుత్ కొరత లేకుండా చేయడానికి ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. గతంలో ఇటువంటి ప్రయత్నాలు చేయకపోవడానికి కారణాలు ఉన్నాయి.

సదరన్ కారిడార్ గురించి చెబుతున్నాను. సదరన్ కారిడార్‌ని ఈ రాష్ట్ర ప్రభుత్వం బుక్ చేసుకొన్నది. మొదటిసారిగా ఆర్‌ఎల్‌ఎన్‌జి., ఎల్‌ఎన్‌జి., కంపెనీతో బార్టర్ సిస్టంలో చేసుకోవడానికి చర్యలు చేపడుతోంది. దక్షిణ జిల్లాలో ఉన్న విద్యుత్ సరఫరా విషయంలో మొత్తం నిరంతరాయంగా మన ముందు ఉంచడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ ప్రజలలో అనుమానం రేకెత్తించే విధంగా కార్యక్రమాలు చేపట్టరాదు. మొదటిసారిగా ఇబ్బంది లేకుండా చేసే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రాధాన్యతను ఇస్తోంది. ఎక్కడయినా లోటుపాట్లు ఉంటే కేవలం అది వ్యవస్థ లోపం, సరఫరా లోపంతప్ప రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి విధానంలో కొనుగోలు విధానంలో తేడా కాదు. న్యాచురల్ గ్యాస్ తీసుకోవడంలో ఆర్‌ఎల్‌ఎన్‌జి., బార్టర్ సిస్టంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చించే విధానాలలో ఎక్కడా లోపం లేదు. ముందస్తు చర్యలు తీసుకుంటాము. సింహాద్రి పవర్

ప్లాంట్ విషయంలో ఆ రోజు 2003వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టానికి అనుగుణంగా చేపట్టే చర్యలను చూపించే పద్ధతి మంచిది కాదు. సభ్యులు వెలిబుచ్చిన ఆందోళన, ఆరోపణ, నిరసనలకుగాను ప్రజలు వారినే నిలదీస్తారు. మా చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేదని తెలియచేస్తున్నాను. విద్యుత్ 9 గంటల సరఫరా విషయంలో అప్పటి ప్రభుత్వ హయాంలో జరిగిన విషయాలను తెలిపితే వారు నొచ్చుకుంటారు. వారు వాగ్దానాలు చేసి తుంగలో తొక్కేసిన చరిత్ర అందరికి తెలుసు. రూ.2.00 కిలో బియ్యం ఇస్తామని చెప్పి రూ.3.50 చేసి , రూ.5.25 చేసారు. విద్యుత్ విషయంలో కూడా అలాగే చేయడం జరిగింది. ఇప్పుడు వారేమో ఈ రాష్ట్రం ప్రభుత్వం తప్పు చేసిందని చెబుతున్నారు. వారు వాగ్దానాలు తుంగలో తొక్కి రైతుల మీద కాల్పులు జరిపి చంపిన విధానం ఉంది. లక్షలాది మంది రైతులను జైళ్లలో పెట్టిన చరిత్ర వారిది. గత 7 సంవత్సరాల కాలంలో వారు చేసింది రాష్ట్ర ప్రజలకు తెలుసు. ప్రజలు ఊరుకోరు. ఎక్కడయినా, అరగంటో, గంటో రైతులకి ఇబ్బంది కలిగితే బాధ తెలుస్తుంది. ఈనాడు మీడియా ఉంది. జిల్లా అడిషన్స్ కూడా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ తెలుస్తున్నాయి. కాబట్టి వారు చేసిన ఆరోపణలకు అర్థం లేదనే విషయం తమ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

### నూలు ధరల పెరుగుదల

ప్రశ్న నెం. 6 (3579)

Sri L. Ramana (Jagityala), Sri Chandana Ramesh (Rajamandry Rural), Sri M. Linga Reddy (Proddutur), Smt.K. Seetha Dayakar Reddy (Devarkadra), Sri P. Abdul Ghani (Hindupur) - Will the Minister for Handlooms and Textiles be pleased to state:

a) Whether the Government has noticed that the weavers of Andhra Pradesh are facing difficulties with the rise of yarn price;
b) The number of families depending on this profession for their livelihood and the number of Weavers' Societies functioning in the State;
c) Whether it is a fact that A.P.C.O., has to pay heavy dues to the N.H.D.C.,
d) If so, the details thereof; and
e) The steps taken by the Government in this matter?

**HON'BLE MINISTER FOR INDUSTRIES (DR. P. SHANKAR RAO) :**

a) Yes Sir.
b) As per the 3rd National Handloom Census conducted during the year 2009-2010, there are 2,68,992 handloom weavers families in the State. There are 676 Cotton and Wool Weavers' Cooperative Societies functioning at present in the State under the fold of the Handlooms & Textiles Department.
c) No Sir.
d) Does not arise.
e) Does not arise.

శ్రీ పి. అబ్దుల్ ఘని ః అధ్యక్షా, వ్యవసాయం తరువాత చాలా ప్రాముఖ్యమైనది చేనేత వృత్తి. ఈ వృత్తిలో 2004వ సంవత్సరం నుండి చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే ఇప్పటివరకూ ప్రభుత్వం

ఎంత మందిని ఆ విధంగా ఆత్మహత్యలు చేసుకున్న వారిని గుర్తించడం జరిగింది. ఎంత మందికి ప్రభుత్వం సహాయం చేసిందో వివరాలు తెలియచేయమనండి.

ఉ.10.00

అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయ రోశయ్య గారు కమిటీని వేసి చేనేత కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. ఆ ప్యాకేజీ ద్వారా చేనేత కార్మికులు ఎంత మంది లబ్ధి పొందారో ఆ వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులను ఇచ్చింది. ఎన్ని లక్షల మందికి ఈ కార్డులు ఇచ్చారు? పెన్షన్స్ ఎన్ని వేల మందికి ఇచ్చారు? సంబంధిత వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

మొన్న వచ్చిన అకాల వర్షాల వల్ల హిందుపూర్‌లో చాలా మగ్గాల గుంతల్లోకి నీరు చేరి, కార్మికులు బజారున పడ్డారు. ఆ కార్మికులకు పది కేజీల బియ్యం, ఎన్ని రోజులైతే వర్షాల వల్ల పని కోల్పోయారో అన్ని రోజులకు కూలీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇంత వరకు ఒక్క పైసా కూడా వారికి ఇవ్వలేదు. ఈ విషయమై కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలి. నా నియోజకవర్గంలో ఒక వ్యాపార రెఫరల్ పార్క్‌ని ఏర్పాటు చేశారు. ఆ పార్క్‌ని ఇంతవరకు ప్రారంభించలేదు. ఏ ఒక్క ఉద్యోగిని కూడా తీసుకోలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ రురల్) : అధ్యక్షా, ముందుగా ఈ సెషన్‌లో తమరు క్వశ్చన్ అవర్ నడిపిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్వశ్చన్ అవర్ ఉంటుందని నేను అనుకోలేదు. అందుకే ప్రిపేరై కూడా రాలేదు. అధ్యక్షా, చేనేత కార్మికులపై ఉన్న వత్తిడి గురించి ప్రతి సమావేశంలో మాట్లాడుతున్నాం. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న, నష్ట పోయిన చేనేత కుటుంబాలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ప్రకటించింది. కానీ చాలా చోట్ల ప్రభుత్వ సహకారం అందలేదు. కొన్ని కుటుంబాలు కవర్ కాలేదని అంటున్నారు. ఈ విషయమై సమీక్షించే అవకాశం ఉందా? మంత్రిగారు చెప్పాలి.

చేనేత కార్మికులు చాలా స్ట్రెస్‌తో ఉన్నారు. ఉపాధి హామీ పథకాన్నీ వీరికి అనుసంధానం చేసే ఉద్దేశ్యం ప్రభుత్వం దగ్గర ఉందా? అటువంటి ఆలోచన చేస్తున్నారా?

చేనేత కార్మికులకు సంబంధించి రోశయ్య గారి కమిటిలో చేసిన విద్యా సంబంధమైన విషయాలకు సంబంధించి ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. విద్యా సంవత్సరం మరో రెండు, మూడు మాసాల్లో ప్రారంభమౌతున్నందున ఈ విషయమై మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, చేనేత కార్మికుల విషయంలో కేంద్ర ప్రభుత్వ క్లస్టర్ పథకం ఉంది. దేశ వ్యాప్తంగా 70 లక్షల చేనేత కుటుంబాలను రక్షించడానికి, స్కిల్స్ నేర్పడానికి, ప్రొడక్షన్ అసిస్టెన్స్ మరియు మార్కెటింగ్ సపోర్ట్ ఇవ్వడం ఈ క్లస్టర్‌లో ఉన్నాయి. ఈ మూడూ వారికి లేకపోతే వారి ఆదాయం పెరగదు. వారి కడగండ్లు తరగవు. ఇప్పటి వరకు మన రాష్ట్రంలో ఎన్ని క్లస్టర్స్‌ని టేకప్ చేశారు? వీటి ద్వారా ఎంత మంది చేనేత కార్మికులు కవర్ అవుతున్నారు. వీటికి గాను మీరెంత డబ్బు ఖర్చు చేస్తున్నారు? ఇటువంటి

క్లష్టర్స్‌ని కొత్తగా చేపట్టే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? ఈ క్లస్టర్ పథకాలు చేపట్టకపోతే చేనేత కార్మికుల కడగండ్లు తరిగే అవకాశం లేదు. క్లస్టర్ పథకాన్ని ఏ మాత్రం ఆలస్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి.

శ్రీమతి కె. కమల (మంగళగిరి): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు నూలుపై ఇచ్చే సబ్సిడీని పది శాతం నుండి 20 శాతానికి పెంచుతూ జీఓ జారీ చేసింది. అందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చేనేత కార్మికులకు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా మనం ఏ సబ్సిడీలను ఇచ్చి వాటిని అమలు చేస్తున్నాం. మన రాష్ట్రంలో 15 లక్షల మంది కార్మికులు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, అందు 90 శాతం వరకు నాన్ కో-ఆపరేటివ్ సెక్టర్‌లోనే ఉన్నారు. పది శాతం వారికే మనం సబ్సిడీలు ఇస్తున్నాం, పెన్షన్ పథకాలు ఏర్పాటు చేస్తున్నాం, ఈ స్కీమ్స్‌లో వారిని చేరుస్తున్నాం. కానీ, మిగిలిన తొంభై శాతం కార్మికులకు ఎటువంటి బెనిఫిట్స్ లేకపోవడం వల్ల మనం చేనేత కార్మికులకు ఏవైతే చేస్తున్నామని చెపుతున్నామో అవి క్రింది స్థాయి కార్మికులకు అందకపోవడంతో, ప్రభుత్వం మాకు ఏమీ చేయడం లేదన్న అపవాదు కార్మికుల్లో ఉంది. వీటిని తొలగించడానికి ప్రయత్నం చేయాలి. నూలు సబ్సిడీ వంటివన్నీ సొసైటీల ద్వారానే ఇస్తున్నాము. ఈ నాన్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఉంటున్న వారికి, సొంతంగా మగ్గాలపై తయారు చేసుకొని, వారు మార్కెటింగ్ చేసుకోడానికి ఫెసిలిటీలు కల్పించాలని కోరుతున్నాను. పావలా వడ్డీ కార్యక్రమం ద్వారా వారు వ్యాపారం చేసుకోడానికి సహాయం చేయాలని కోరుతున్నాను. మొదటి నుండి కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న కార్మికులనే నేత కార్మికులుగా చూపిస్తున్నాం. అందువల్ల నాన్ కో-ఆపరేటివ్ సెక్టర్‌లో ఉన్న వారికి ఎటువంటి బెనిఫిట్స్ రావడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి వస్తున్న క్లస్టర్స్, డాబీలు వారి నైపుణ్యం పెంచుకోడానికి, స్కిల్స్ పెంచుకోడానికి ఏవైతే ట్రైనింగ్ కార్యక్రమాలు పెడుతున్నామో అవన్నీ కూడా ఈ నాన్ కో-ఆపరేటివ్ సెక్టర్ వారికి కూడా అందేట్లు చేయాలని కోరుతున్నాను. ఎన్.హెచ్.డి.సి. నుండి సబ్సిడీని ప్రతి కార్మికుడూ సొంతంగా తను వస్త్రాన్ని తయారుచేసుకొని, మార్కెటింగ్ చేసుకోడానికి 'ఆప్కో' ద్వారానే కాకుండా, వారికి సపరేట్‌గా కొనుగోలు చేసుకోడానికి ఒక మార్కెటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ విషయాల గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, 2010 డిసెంబర్ 10వ తేదీన గౌరవ మంత్రి గారు సచివాలయంలో మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా 1977 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్నట్లు చెప్పారు. నేటికి ఆ సంఖ్య పెరిగే ఉంటుంది. ఈ మార్చ్ నెల వరకు ఎంత మంది ఆత్మహత్యలు చేసున్నారు? వారికి మీరు ప్రత్యేకమైన ప్యాకేజీ ప్రకటించారా? ఎన్ని కుటుంబాలకు సహాయం చేశారు. 2009-10 సంవత్సరంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం రూ.312 కోట్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది. ఈ బడ్జెట్‌లో కేటాయించిన సొమ్ములో ఎంత మొత్తం విడుదల చేశారు. యాక్చువల్‌గా ఎంత ఖర్చు చేశారు? చేనేత కార్మికులకు జీఓ. నెం.29, 76,77,78,79 లలో ఐదు రకాల ఉత్పత్తులపై ఋణ మాఫీ చేస్తామని చెప్పారు. ఈ విషయంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏమిటి? ఎన్ని ఋణాలు మాఫీ చేశారు. దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

డా. పి. శంకర్రావు :అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ అబ్దుల్ ఘనీ, కన్నబాబు, జయప్రకాష్ నారాయణ్, కమల, రఘునాథరెడ్డి గార్లు కొన్ని విషయాలు అడిగారు. నేటి వరకు ఉన్న ప్రభుత్వ రికార్డుల ప్రకారం 620 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఉంది. ఎక్స్‌గ్రేషియా360 కేసుల్లో ఇవ్వడం జరిగింది. రోశయ్య కమిటీ లో 35

రికమండేషన్స్ చేశారు. దాంట్లో 32 సిఫార్సులను అమలు చేయడం జరిగింది. చేనేత కార్మికుల గుర్తింపు కార్డుల విషయంలో నేటి వరకు రెండు లక్షల కార్డ్సుని ఇవ్వడం జరిగింది. 15 పార్క్సులో పది పార్క్సు అమలు చేయడం జరిగింది. మిగతా వాటి విషయంలో అతి త్వరలో చర్యలు తీసుకొంటాము. రాష్ట్రంలో 54 క్లస్టర్స్ చేపట్టాము. చీరాల, మాధవరం క్లస్టర్లు పూర్తి అయ్యాయి. మిగతా 52 క్లస్టర్స్ అమల్లో ఉన్నాయి.

**ఉ.10.10**

ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాలలో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రూ. 1.80 కోట్లు వీవర్సుకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదే విధంగా వారికి అక్కడ ఉపాధి హామీ పథకం అమలు చేయడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఋణ మాఫీ కింద రూ. 312 కోట్ల టారిఫ్ ప్యాకేజీని ప్రభుత్వం యిస్తున్నది. మన రాష్ట్రంలో ఈ వీవర్స్ కమ్యూనిటీ వారు 90 లక్షల మంది వున్నారు. భారత దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎక్కడా కూడా , ఈ కమ్యూనిటీకి యివ్వనంతటి సౌలభ్యం మన రాష్ట్రంలో వీరికి మనం కల్పించడం జరిగింది. వీరికి జీవనోపాధి సౌకర్యాలు కూడా కల్పించడం జరిగింది. ఋణ సౌకర్యాలను రీ షెడ్యూల్ చేసేందుకుగాను రూ. 312 కోట్లను ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల 6 వ తేదీన 443 వీవర్స్ సొసైటీలకు రూ. 109.23 లక్షలను ఆల్‌రెడీ రిలీజ్ చేయడం కూడా జరిగింది. 11 వేల చిల్లర ఇండివిడ్యువల్ వీవర్సును గుర్తించడం జరిగింది. మిగిలిన రూ. 200 కోట్లను ఈ బడ్జెట్‌లో పెట్టడం జరిగిందని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను. అలాగే, బోగస్ సొసైటీలుగా గుర్తించిన వాటి విషయంలో విజిలెన్సు వారిని పరిశీలించవలసిందిగా ఆదేశించాము. గౌరవ సభ్యుల వద్ద బోగస్ సొసైటీలకు సంబంధించి ఇంకా ఏమైనా సమాచారం వున్నట్లైతే మాకు యివ్వవలసిందిగా కోరుతున్నాను. యాజాన్ డేట్ నష్టపోయిన జెన్యుయిన్ వీవర్స్ సొసైటీల వారికి ఎవరికైనా ప్రభుత్వ పరంగా యిస్తున్న సౌకర్యం అందని పక్షంలో తప్పకుండా వారికి లబ్ధి కల్పించేందుకు ఈ కాంగ్రెసు ప్రభుత్వం కట్టుబడి వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

రాబోయే కాలంలో ఆత్మహత్యలు అనే పదం ఈ రాష్ట్రంలో వినపడకుండా వుండేందుకు గాను ఒక హిస్టారికల్ ప్యాకేజీని మేడం సోనియా గాంధీ గారి ఆదేశాల మేరకు , ముఖ్యమంత్రి గారు అందరు ఫ్లోర్ లీడర్సుతో, అధికారులతో సంప్రదించి రిలీజ్ చేయడం జరిగింది. ఆ సమావేశానికి ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యులు ఎల్. రమణ గారు కూడా హాజరయ్యారు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, మన రాష్ట్ర గవర్నరు గారు ఇద్దరూ కూడా యిది చాలా చక్కటి ప్యాకేజీ అని అభినందించారు.

కేంద్ర ప్రభుత్వం 2007-08 లో కొన్ని రాష్ట్రాలలో త్రిఫ్ట్ స్కీమ్‌ని విత్‌డ్రా చేయడం జరిగింది. అందులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా వుంది. ఈ విషయంలో మన ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం యిచ్చే 4 శాతం, రాష్ట్ర ప్రభుత్వం యిచ్చే 4 శాతం రెండింటినీ కలిపి త్రిఫ్ట్ స్కీం యివ్వడం జరిగింది. మొత్తం భారత దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని ఈ స్కీం మన రాష్ట్రంలో వుంది. అలాగే పవర్ సబ్సిడీ విషయంలో చూస్తే 50 శాతం పవర్ సబ్సిడీ యిచ్చే విధంగా యిప్పుడు మనం చర్యలు తీసుకుంటున్నాం. గతంలో యార్న్‌పై సబ్సిడీ 10 శాతం వుండేది. దానిని యిప్పుడు 20 శాతం చేయడం జరిగింది. కాస్ట్‌ని 100 శాతం పెంచడం జరిగింది. వీవర్స్ గ్రూప్సుకి పని కల్పించడం గురించి రూ. 105 కోట్లు రాజీవ్ యువ మిషన్ కింద కేటాయించడం జరిగింది. అలాగే, ప్రభుత్వ పరంగా 9 శాఖల ద్వారా వారికి జీవనోపాధి సంవత్సరం

పొడువునా కలిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రావటానికి ముందున్న ప్రభుత్వం తీసుకోని చర్యలను మేము యిప్పుడు తీసుకున్నాం. అందుకు ప్రతిపక్ష సభ్యులందరూ కాంగ్రెస్‌ను అప్రిషియేట్ చేయాలి. ఈ నాడు మా ప్రభుత్వం రూ. 109 కోట్ల 820 లక్షలను రిలీజ్ చేయడం జరిగింది. జెన్యుయిన్‌గా వున్న సొసైటీలు వేరే ఏమైనా వుంటే వాటిని కన్సిడర్ చేసేందుకు కూడా మేము సిద్ధంగా వున్నాం. మిగిలిన సొసైటీలకు మార్చి 31 వ తేదీ వరకు సమయం యివ్వడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఇంపోర్టెడ్ యార్న్ మీద 30 శాతం సబ్సిడీని తగ్గించింది. దానితో యార్న్ మీద 5 శాతం సబ్సిడీ తగ్గింది. మేడం సోనియా గాంధీ గారు నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా వుండి, యువ నాయకుడు రాహుల్ గాంధీ గారు వీవర్సుకు సంబంధించి ప్రధానమంత్రితో మాట్లాడటం ద్వారా రూ. 3 వేల కోట్ల వరకూ కేంద్ర ప్రభుత్వం కేటాయించేలా చేశారు. దాని వల్ల ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ. 1400 యివ్వడం జరుగుతుంది. వాస్తవాలను జీర్ణించుకోవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ద్వారా ఇంకా ఏమైనా అదనంగా కావాలనుకుంటే మాకు తగిన సమయంలో తెలియజేసినట్లైతే , ఈ ప్రభుత్వం కన్‌స్ట్రక్టివ్‌గా కట్టుబడి వుందని, తప్పకుండా పని చేస్తుందని తెలియజేస్తున్నాను. రాబోయే కాలంలో వీవర్సుకు బెస్ట్ ప్యాకేజ్ యిచ్చే విధంగా 10 డిపార్ట్‌మెంట్స్‌తో 365 రోజులూ వారికి పని కలిగే విధంగా మేం ఏర్పాట్లు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఈ విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకుందో మనం గమనించాలి. 1990 సంవత్సరం నుంచి 2010 వ సంవత్సరం వరకూ వున్నటువంటి సమస్యలన్నింటినీ నేడు మేము పరిష్కరించడం జరుగుతుంది. మేడం సోనియా గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గారు చాలా లిబరల్‌గా వ్యవహరించి, వెంటనే సమస్యల పరిష్కరించి, వీవర్సును ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కె.కమల : అధ్యక్షా, నూలు ధరలు పెరగకుండా మంత్రి గారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఏ విధంగా ధరలను నియంత్రిస్తున్నారో మంత్రి గారు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే, నెల నెలా నూలు ధరలు పెరుగుతూనేవున్నాయి. చేనేత కార్మికులు వాటిని భరించే పరిస్థితిలో లేరు. ధాన్యం కొనుగోలులో లెవీ పద్ధతిని ఏర్పాటు చేస్తున్న ప్రకారం ఈ నూలు నిమిత్తం కూడా ప్రభుత్వం లెవీ పద్ధతిని ఏర్పాటు చేయవలసిందిగా మా నియోజక వర్గం నుంచి వచ్చిన కొందరు కోరడం జరిగింది. దాని మీద ఏమి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

DR. P. SHANKAR RAO : The Government has taken the following measures under Melegates price scheme through National Handloom Development Corporation. 1). Sanction of 10% yarn subsidy with effect from 1.1.08 2) A sum of Rs. 2.6 crores sanctioned and released during the last 2 years benefiting 277 societies. 3. Additional 10% yarn subsidy sanctioned with effect from 1.1.2011 and a sum of Rs. 3 crores provided in the budget 2011-12. For silk weavers a subsidy of Rs.800 provided for family to meet the increased cost of silk yarn. A meeting has been convened by Spinning Mill Management and requested them to reduce the yarn price

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మంత్రి గారూ కమల గారు యార్న్ మీద ఏమైనా మినిమం సపోర్టింగ్ ప్రైస్ యిస్తారా అని అడుగుతున్నారు. దానికి సమాధానం చెప్పండి.

డా. పి. శంకర్రావు : అధ్యక్షా, ఈ విషయంలో ఆలోచించి, ముఖ్యమంత్రి గారితో సంప్రదించిన తర్వాత తప్పకుండా మానవతా దృక్పథంతో పరిశీలించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలని , ప్రజల సమస్యలను పరిశీలించడానికే ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని, అందుకే ప్రజలు కాంగ్రెసు కావాలని కోరుకుంటున్నారని మనవి చేస్తున్నాను.

ఉ.10.20

## రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులు

ప్రశ్న నెం.7(3680)

సర్వశ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్), కె.ఈశ్వర్ (ధర్మపురి), కె.విద్యాసాగర్ రావు (కోరట్ల), కె.తారకరామారావు (సిరిసిల్ల), టి.హరీష్రావు (సిద్ధిపేట), జి.అరవిందరెడ్డి (మంచిర్యాల),ఎన్.ఓదేలు (చెన్నూరు), కె.సమ్మయ్య (సిర్పూర్), డి.వినయ్భాస్కర్ (వరంగల్ తూర్పు)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న గ్యాసు ఆధారిత విద్యుత్తు ప్రాజెక్టుల సంఖ్య ఎంత?

ఆ) కరీంనగర్లోని నేదునూరు, రంగారెడ్డి జిల్లాలోని శంకరపల్లి గ్యాస్ ఆధారిత విద్యుత్తు ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం ఏ దశలో వున్నాయి?

ఇ) సదరు ప్రాజెక్టుల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం వివరాలేమిటి?

ఈ) రాష్ట్రంలోని కొన్ని ప్రాజెక్టులకు సహజ వాయువు కేటాయింపు చేయాలని కేంద్ర మంత్రుల సాధికారక బృందం సిఫారసు చేసిన విషయం వాస్తవమేనా?

ఉ) నేదునూరు, శంకరపల్లి ప్రాజెక్టులను ఆ జాబితాలో చేర్చడమయిందా? లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**ఐ.టి. శాఖామంత్రి ( ముఖ్యమంత్రి గారి తరపున) (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) రాష్ట్రంలోని గ్యాసు ఆధారిత విద్యుత్తు ప్రాజెక్టుల సంఖ్య ఈ విధంగా వుంది

1. ప్రభుత్వ రంగం ... ఏమీ లేదు
2. ప్రైవేటు రంగం ... 12
3. ఉమ్మడి రంగం ... 1

ఆ) నేదునూరు, కరీంనగర్ గ్యాస్ ఆధారిత ప్రాజెక్టు కోసం భూసేకరణ, నీటి కేటాయింపు, పర్యావరణ అనుమతి మరియు ఆర్థిక ముగింపు వంటి అభివృద్ధికర కార్యాచరణలన్నింటినీ ఎపిజెన్కో పూర్తి చేసింది. 1వదశ (700 మెగావాట్లు) కోసం టెండర్లను ఇదివరకే కోరడమైంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1000 మెగావాట్ల శంకరపల్లి గ్యాసు ఆధారిత ప్రాజెక్టు కోసం అనుమతిచ్చింది. సవివరమైన ప్రాజెక్టు నివేదికను తయారుచేయడమవుతున్నది.

ఇ) కరీంనగర్ గ్యాసు ప్రాజెక్టు :

1వ దశ (1x700 మెగావాట్లు) ... 700 మెగావాట్లు
2వ దశ (2x700 మెగావాట్లు) ... 1400 మెగావాట్లు
శంకరపల్లిలో శంకరపల్లి గ్యాస్ ప్రాజెక్టు .... 1000 మెగావాట్లు

ఈ) అవునండీ
ఉ) లేదండీ

కేంద్ర ప్రభుత్వ, సాధికారక మంత్రుల బృందం(ఇజిఓఎం), 12 వ ప్రణాళిక విద్యుత్తు ప్రాజెక్టుల కోసం సహజ వాయువు కేటాయింపులను ఇంకా ఖరారు చేయవలసివుంది.

శ్రీ కె. కన్నబాబుః సార్, ఈ రాష్ట్రంలో గ్యాస్ ఉత్పత్తి కానప్పుడు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు నాలుగు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులకు పిపిఏ లు చేసి, ఆ తర్వాత గ్యాస్ లేకపోయినా, ఉత్పత్తి లేకపోయినా ఛార్జెస్ చెల్లించడానికి ఒప్పందాలు చేసుకుని, ఆ పిపిఏ లను సమీక్షించడానికి ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం హామీ ఇచ్చి చాలా గందరగోళం జరిగింది. గ్యాస్ లేనప్పుడు పిపిఏ లు చేశారు. ఈ రోజు మన కోస్తా తీరంలో డి-6 బావిలో పెద్ద ఎత్తున గ్యాస్ ఉత్పత్తి అవుతుంటే ఒక కొత్త ప్రాజెక్టును కూడా మనం ప్రతిపాదించలేని పరిస్థితి వుంది. ఈ రాష్ట్రంలో కరీంనగర్ గ్యాస్ ఆధారిత ప్రాజెక్టు గానీ, శంకర్‌పల్లి ప్రాజెక్టు గానీ ఇవి ప్రతిపాదించబడి దాదాపుగా ఏడెనిమిదేళ్లు అవుతోంది. వాటికి గ్యాస్ టైఅప్ తప్ప ఈ రోజు వరకు కూడా అఫీషియల్‌గా గ్యాస్ ఎలోకేషన్ అన్నది రాలేదు. కానీ ప్రైవేటు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులకు సంబంధించి ఎక్స్‌టెన్షన్స్‌కు పర్మిషన్స్ ఇస్తున్నారు. మన ప్రభుత్వం తరపున పెడతామన్న ఈ రెండు ప్రాజెక్టులకు మాత్రం అఫీషియల్‌గా గ్యాస్ ఎలోకేషన్ జరగలేదు. ఇంకా సాధికారిక కమిటీ పరిశీలనలోనే వున్నాయి. కానీ ప్రైవేటు ప్రాజెక్టులకు మాత్రం అడిషనల్‌గా ఇవ్వడం, వాటి ఎక్స్‌టెన్షన్స్‌కు సంబంధించి నిర్ణయాలు తీసుకుని పనులు కూడా జరుగుతున్నాయంటే ఈ రాష్ట్రంలో ప్రైవేటు ప్రాజెక్టులకు తప్ప ప్రభుత్వ ప్రాజెక్టులకు గ్యాస్ ఇచ్చే అవకాశం లేదా అని ప్రశ్నిస్తున్నాను.

రెండు - కోస్తా తీర ప్రాంతంలో ఈ రోజు పెద్ద ఎత్తున థర్మల్ విద్యుత్ కేంద్రాలను ప్రతిపాదిస్తున్నారు. తీర ప్రాంతంలో గ్యాస్ దొరికితే ఒక ప్రాజెక్టు కూడా అదనంగా టేకప్ చేయలేదు. కొత్తగా ఒక ప్రతిపాదన కూడా లేదు ప్రభుత్వం దగ్గర . ఇంకొక ప్రక్క థర్మల్ ప్రాజెక్టులకు అనుమతులిస్తున్నారు. థర్మల్ ప్రాజెక్టుకు సంబంధించి మొన్న జరిగిన ఇన్సిడెంట్‌ను మనం చూశాం . ఇంతకు ముందున్న గ్యాస్ ప్రాజెక్టులకు సంబంధించి జరిగిన ఒప్పందాలు ఏవైతే ఉన్నాయో, ఏ విధానాలైతే అవలంభించారో, అవి లోపభూయిష్టంగా వున్నాయని పదేపదే ఆరోపణలు వస్తున్నా వాటిని సమీక్షించడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కనీసం వాటిని ఇప్పటికైనా సమీక్షించడానికి ముందుకు వస్తారా అని అడుగుతున్నాను.

ఇంత డిమాండ్ ఉందని forecast చేస్తున్నారు, అలాంటి forecast ఉన్నా కూడా ప్రభుత్వపరంగా విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టడానికి కొత్తగా ఎందుకు ప్రతిపాదనలు తీసుకురావడం లేదు? జెన్కోకు వున్న సామర్థ్యాన్ని చూసి ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ దానికి ఫైనాన్స్ చేయడానికి ముందుకు వస్తున్న పరిస్థితులున్నా జెన్కో ఎందుకు కొత్త ప్రతిపాదనలు తీసుకరావడం లేదు? ప్రైవేటు ప్రాజెక్టులకు సంబంధించిన ఎక్స్‌టెన్షన్స్

ఎందుకు జరిగిపోతున్నాయి అని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా ఈ పరిస్థితులను మార్చడానికి, సమీక్షించడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదనలు/ప్రణాళికలున్నాయా అని అడుగుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, కన్నబాబుగారు చెప్పినట్లుగా – తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు కేంద్ర ప్రభుత్వం/గెయిల్ వాళ్లు గ్యాస్ ఇస్తామని చెప్పినందువల్ల నాలుగు ప్రైవేటు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. వాళ్లు కూడా కట్టేశారు. దాని తర్వాత గ్యాస్ ఇవ్వలేదు. ఇవ్వనందువల్ల వారికి స్థిరీకరణ ఛార్జెస్ క్రింద రూ.4వేల కోట్లు ఇవ్వవలసి వుంటే, వాళ్లు ఉత్పత్తి చేసిన విద్యుత్‌లో 25 శాతం ప్రైవేటుగా సేల్ చేసుకోవచ్చని ఈ ప్రభుత్వం వాళ్లు చెప్పారు. సమీక్షిస్తామని మీరే చెప్పారు, రోశయ్య గారి అధ్యక్షతన మంత్రుల కమిటీ కూడా వేశారు. వేసిన తర్వాత చడీచప్పుడు లేకుండా, వాళ్లు 25 శాతం విద్యుత్‌ను 15 సంవత్సరాలపాటు ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవచ్చని చెప్పారు. అంటే మనకు యూనిట్ రూ.1.75 పైసలకు ఇవ్వవలసిన దాన్ని వాళ్లు రూ.8, రూ.9, రూ.10 లకు ఓపెన్ మార్కెట్‌లో అమ్ముకోవడానికి ఈ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. దాంతో దాదాపు రూ.22 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వచ్చింది. స్థిరీకరణ ఛార్జెస్ క్రింద వాళ్లకు రూ.4 వేల కోట్లు ఇవ్వవలసి వుంటే, సంవత్సరానికి ఇంత ఇచ్చివుంటే పోయేది. అలా చేయకుండా రూ.22 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం చేశారు. ఈ రోజు రిలయన్స్ వారికి అక్కడ గ్యాస్ బ్రహ్మాండంగా లభ్యమైతే దాన్ని వారు నేరుగా గుజరాతుకు తీసుకుపోతున్నారు. 60 మిలియన్ క్యూబిల్ మీటర్స్ గ్యాస్ పర్ డే ఉత్పత్తి అవుతోంది. మనకు రావలసిన 4 మిలియన్ క్యూబిక్ మీటర్స్‌ను కట్ చేశారు, వాళ్లు నిలిపేశారు. కేంద్రంలో అధికారంలో వున్న మీరు ఏమి చేశారు? ఎందుకు తెచ్చుకోలేకపోతున్నారు? ప్రభుత్వరంగంలో వున్న శంకర్‌పల్లి, కరీంనగర్ ప్రాజెక్టులకు ఎందుకు గ్యాస్ ఎలాట్‌మెంట్ చేసుకోలేకపోతున్నారు? ప్రైవేటు వాళ్లకు మాత్రమే ఇస్తున్నారు . రిలయన్స్ వాళ్లు మనకు ఇప్పుడు ఏమీ ఇవ్వడం లేదు. దాని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? 25 శాతం సేల్స్‌ను మీరు ఆపుతారా, ఆపరా? మనకు యూనిట్ రూ.1.75 పైసలకు ఇవ్వవలసిన దాన్ని ఇప్పుడు రూ.5 లకు కొంటున్నామని మంత్రి గారు చెప్పారు. దాదాపు 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తిలో ఈ నాలుగు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు 15 ఏళ్ల వరకు 25 శాతం ఇతర రాష్ట్రాలకు ఓపెన్ మార్కెట్లో అమ్ముకోవచ్చని చెప్పినపుడు మనకు ఎంత నష్టం వస్తుంది? ఎందుకు ఈ ప్రభుత్వం వారికి అనుమతి ఇచ్చింది? వాళ్లకు ఇవ్వవలసిన రూ.4 వేల కోట్లు 15 సంవత్సరాలలో సంవత్సరానికి ఇంత అని డబ్బులు ఎందుకు ఇవ్వకూడదు? ఈ ప్రభుత్వం కక్కుర్తి పడింది, ఈ ప్రభుత్వం లాలూచీ పడింది, ఆ నాలుగు ప్రాజెక్టుల దగ్గర ముడుపులు తీసుకుని ఈ పని చేసింది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

డాక్టర్ జయప్రకాశ్ నారాయణః అధ్యక్షా, ఈ అంశం మీద వివాదం చూస్తేనే – గత 10, 15 సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో ఈ రాష్ట్రంలో ఎంత గందరగోళం చోటుచేసుకుందో మనకు అర్థమవుతోంది. గ్యాస్ లేకుండా ప్రాజెక్టులు ఇచ్చాం, ప్రాజెక్టులు నడవకున్నా డబ్బులు ఇచ్చాం. నేను అడిగే ప్రశ్నకు సమాధానం కోరుతున్నాను . ఉత్పత్తి గాకుండా ఒప్పందాలు చేసుకున్న కారణంగా, గ్యాస్ ఎలోకేట్ చేయని కారణంగా ప్రభుత్వమే ఆ రిస్కును భరించి వెయ్యి కోట్ల రూపాయల పైచిలుకు ప్రజాధనాన్ని ఇచ్చినట్లుగా నాకు సమాచారం వుంది. వాస్తవమా కాదా?

రెండు – ఇప్పటికైనా, ఇంత గందరగోళం జరిగిన తర్వాతైనా సరే... విద్యుత్ ప్రాజెక్టులు వస్తుంటే జనమంతా తరిమి కొడుతున్నారు, తుపాకులతో ఎదుర్కొంటామంటున్నారు, పొల్యూషన్ భరించలేక,

భూములు పోతాయనే బాధతో .  మర్చంట్ పవర్ ప్రాజెక్టుల మూలంగా మనం భూములు కోల్పోయి, మనం పొల్యూషన్ పొంది, వాళ్లకు లాభం కట్టబెడుతున్నాం .  ఈ నేపథ్యంలో ఇక నుంచైనా .. ఎంత విద్యుత్ రాష్ట్రానికి నిజంగా అవసరం, ఎలాంటి ప్రాజెక్టులు ఎక్కడెక్కడ చేపడతాం, ఎంత పరిమాణంతో చేపడతాం, ఏ ఫ్యూయల్ ఆధారంగా చేపడతాం, పొల్యూషన్ నివారించడం కోసం ఏఏ చర్యలు చేపడతాం? అనే విషయాలపై సమాధానం చెప్పాలని కోరుతున్నాను.  ఉదాహరణకు కోల్ విషయంలో గ్యాసిఫికేషన్ చేపడతామా?  ఈ రకమైన విషయాలను అధ్యయనం చేయడానికి ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? విద్యుత్ రంగంలో గందరగోళం నెలకొని వుంటే, ఇన్ని వేల కోట్ల రూపాయలు రాష్ట్రం నష్టపోతే, భవిష్యత్తు అగమ్యగోచరంగా వుంటే, విద్యుత్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాలు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఒక వైట్ పేపర్ రిలీజ్ చేయడానికి ఎందుకు సిద్ధంగా లేదు?

MR. DEPUTY SPEAKER: (Referring to the Minister for Information Technology Sri Ponnala Laxmaiah) He is a very patient man, but too many supplementaries will confuse the answer.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్, మీకు, అలాగే గౌరవ సభ్యులకు ధన్యవాదాలు .  సభ నడవదేమోనన్నది ఇప్పటి వరకున్న సమాచారం, ఒకవేళ నడిస్తే ఈ ప్రశ్నలు వస్తాయో లేదో తెలియని పరిస్థితి ...

MR. DEPUTY SPEAKER: We are all happy that the business of the House is going on.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా చక్కగా, రాష్ట్ర మేలు కోసం ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి ఇప్పటి వరకు అడిగారు.  ఈ రెండు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల గురించి ప్రశ్నలో అడిగారు గానీ చాలా విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. నాదగ్గర వున్న సమాచారం మేరకు, నేను అర్థం చేసుకున్న మేరకు గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.  మిగతా వాటికి తప్పనిసరిగా బ్రేక్‌లో interested గౌరవ ప్రజాప్రతినిధులకు తెలియజేస్తాను, అధికారులు ఇక్కడే వున్నారు. మొత్తం సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం, తప్పనిసరిగా వారితో చర్చిస్తాను, అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు.

ఉ.10.30

కన్నబాబుగారు డి-6 ప్రొడక్షన్ అవుతుందని మనకు రావడం లేదని, తగినంత ఇవ్వడం లేదని అన్నారు.  ఇప్పటి వరకు ఇచ్చిన గ్యాస్ అలకేషన్స్‌చదివి వినిపిస్తాను. I don’t know whether that will make them happy for the answer point of view or not. ఈ 13 ప్రాజెక్టులకు 9.625 ఎమ్ఎమ్‌సి ఎమ్‌డి ద్వారా గ్యాస్ అలకేషన్ అయింది. జేగురుపాడుకు 0.21, కొండపల్లి సిసిజిఏస్‌టి ల్యాంకోకు 0.36, సమాల్ కోటకు 0.25, వేమగిరికి 1.48, జేగురుపాడు ఎక్స్‌టెన్షన్‌కు 0.88, గౌతమికి 1.86, కోనసీమకు 1.78, సిల్క్‌రూట్ ప్రైవేట్ షుగర్స్ లిమిటెడ్‌కు 0.10, ఆర్‌విఆర్ ఎనర్జీకి 0.025, సీటా ఇండస్ట్రీస్‌కు 0.12, ఎల్‌వి ఎస్ పవర్ లిమిటెడ్‌కు 0.22, ల్యాంకో కొండపల్లి ఎక్స్‌టెన్షన్‌కు 1.46, తనీర్‌బావికి 0.88 మొత్తం కలిపి 9.625 సప్లై పొజిషన్ బట్టి వాళ్లు అలకేట్ చేశారు. ప్రయివేటు ఎక్స్‌టెన్షన్‌కు ఇస్తున్నారు కాని గవర్నమెంట్‌కు ఇవ్వడం లేదని అన్నారు. This is decided by Government of India with the group of Ministers. కేంద్ర ప్రభుత్వం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో తీసుకున్న నిర్ణయం మేరకు పెట్టుబడులు పెట్టిన కంపెనీలకు మొదట ఇవ్వా లని అనుకున్న నేపథ్యంలో, గతంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా అలకేషన్సు జరుగు తున్నాయి.

జెన్‌కోకు రావడం లేదనే విషయాన్ని ప్రస్తావించారు. సెంట్రల్ ఎలక్ట్రిక్ అథారిటీ తరపున కేంద్ర ప్రభుత్వం చేసింది. ప్రభుత్వ పరంగా చేపట్టే పథకాలకు పెట్టుబడులతో నిమిత్తం లేకుండా గ్యాస్ కేటాయింపులు కావాలని కోరిన రాష్ట్రం మన రాష్ట్రమే. ఆ విషయం గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. నాయుడుగారు గ్యాస్ స్థిరీకరణకు సంబంధించి అడిగారు. నా దగ్గర పూర్తి సమాచారం లేదు. ఈ రోజే, ఇప్పుడే బ్రేక్‌లో సమాధానం వారికి అందచేస్తాను. జయ ప్రకాష్ నారాయణగారు గ్యాస్ లేకుండా అనుమతులు ఇచ్చామని, రూ.1000 కోట్లు చెల్లించవలసిన అవసరముందనేది వాస్తవమా, కాదా అని అడిగారు. ఈ సమాచారం కూడా నా దగ్గర లేదు. బ్రేక్‌లో వివరాలన్నీ వారికి అందచేస్తాను. మూడవది How much power is required ? క్లాసిఫికేషన్ ఇస్తారా, దీని మీద వైట్ పేపర్ ఇస్తారా అని అడిగారు. దీని మీద సమగ్రమైన ప్లాన్ ఆఫ్ ప్రొడక్షన్ for the State of A.P. ఆ ప్రోగ్రామ్ కాపీని గ్యాస్ ఆధారితమా, కోల్‌తోనా, హైడలా, సోలారా అని అన్నారు. మిగతా ఉత్పత్తి నెక్స్ట్ పది సంవత్సరాలలో సుమారు 17 వేల మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తిని తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా పూర్తి సమాచారం వారికి అందిస్తాను. కోల్ క్లాసిఫికేషన్‌తో చేసే విధానం ద్వారా చేస్తే మంచిదని అన్నారు. దానిని పరిశీలిస్తాము. వైట్ పేపర్‌కు సంబంధించి మేమిచ్చిన వివరాలు చాలకపోతే, అవసరమైతే పరిశీలిస్తాము.

MR. DEPUTY SPEAKER: Boilers require some time once you fire them to generate the steam. Some of the answers have to be given. అది గౌరవ మెంబర్సుకు ఇవ్వండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, క్వశ్చన్‌లో ఉన్న ఫార్మ్ మేరకు మాత్రమే గౌరవ మంత్రులు, అధికారులు ప్రిపేర్ అయి వస్తారు. లేని అంశం కూడా ఇప్పుడే ఇక్కడే చెప్పాలంటే చాలా కష్టంగా ఉంటుంది. అందుకని బ్రేక్‌లో వివరాలు తెలుపుతామని చెప్పడం జరిగింది.

శ్రీ కె. కన్నబాబు: అధ్యక్షా, మంత్రి గారు 75 శాతం అలకేషన్సు ప్రయివేటు ప్రాజెక్టుకు చేశారని ఒప్పు కున్నారు. మొత్తం ఇస్తామనే విషయం మన చేతిలో లేదని, సెంట్రల్ గవర్నమెంట్ చేస్తుందని, అక్కడ సాధికారిక కమిటీ నిర్ణయించిందని చెబుతున్నారు. కాని మన ప్రభుత్వ ప్రాజెక్టులకు ముందు అలకేట్ చేయమని డిమాండ్ చేయవలసిన అవసరం మన ప్రభుత్వం మీద ఉందనేది అర్థం అవుతుంది. లేదంటే మొత్తం డి-6లో వచ్చే ప్రొడక్షన్ ఫ్యూచర్‌లో వచ్చే ప్రొడక్షన్ కాని ప్రయివేటు వాళ్లకు వెళుతుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఉపయోగపడదని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది.

కరీంనగర్ ప్రాజెక్టు 8 సంవత్సరాల క్రితమే ప్రతిపాదించారు. శంకరపల్లి ప్రాజెక్టు అంతకంటే ముందు ప్రతిపాదించడం జరిగింది. చాలా మంది సభ్యులు లేకపోవడం వల్ల ఈ ప్రశ్న ఇంత సాఫీగా జరుగుతుంది లేదంటే చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడేది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. అంతేకాక పది, పదిహేను సంవత్సరాల తరువాత ఉండే డిమాండ్ ఫోర్‌క్యాస్ట్ ఏమిటి? దానిని మనం ఎలా మీట్ అవుతాము. థర్మల్ విద్యుత్ కేంద్రంలో మర్చంట్ ప్లాంట్సు పెట్టి ఆ మర్చంట్ ప్లాంట్సు దగ్గర మనం క్యూలో నిలబడి 25 శాతం కొనుక్కోవడానికి టెండర్‌కు వెళ్లవలసిన పరిస్థితి వస్తే ఎలా ఉంటుంది? ఈ విషయంలో దయచేసి రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్‌వీన్ అవ్వాలి. వీటిని తప్పకుండా సమీక్షించి కేంద్ర ప్రభుత్వంతో నెగోషియేట్ చేసి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అనుకూలమైన వాతావరణం తీసుకురావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, హైదరాబాదు బాగా డెవలప్ అవుతుందని, ఇక్కడ పవర్ ఎక్కువ కావాలని చంద్రబాబు గారు అధికారంలో ఉన్నప్పుడు శంకరపల్లిలో గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్, ప్రాంతీయ విభేదాలు రాకూడదని కరీంనగర్‌లో ఒక ప్లాంట్ పెట్టాలని, అక్కడ నుండి పైప్ లైన్ ద్వారా గ్యాస్ తెచ్చి రెండు ప్లాంట్సుకు ఇస్తే , వంట గ్యాస్ కూడా పైప్‌లైన్ ద్వారా సప్లై చేయాలని ఆయన ప్లాన్ చేశారు. దానికి కేంద్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా ఒప్పుకుంది. తరువాత చంద్రబాబు గారు ఓడిపోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది. ఇప్పటికి ఏడు సంవత్సరాలు అయింది. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు? కేంద్రంలో, రాష్ట్రంలో మీ పార్టీనే అధికారంలో ఉంది. మన రాష్ట్రానికి చెందిన 32 మంది ఎమ్‌పిలు ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. ప్రాంతీయ విభేదాలు ఉన్న ప్రాంతాలలో ఎందుకు డిలే చేస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః జయప్రకాష్ నారాయణ గారు అడిగిన దానికి A. P. Electricity Commission has not allowed the 4 power projects to sell power to outsider. అంతకు ముందు చేసిన దానికి. All power projects have signed for 100% power to our State. మన స్టేట్‌కు అని ఒప్పందం ఏర్పరచుకున్నారు. Regarding the losses suffered by power projects, this is because of non-availability of gas. ఎపిఇఆర్‌సి నార్మల్‌గా ఈ విషయంలో అధ్యయనం చేసిన తరువాత దాని లాస్‌ను పూర్తి స్థాయిలో గుర్తిస్తుంది. ఆ తరువాత కంపెన్సేషన్ ఎపిఇఆర్‌సి ఫిక్స్ చేస్తుంది. ఎపిఇఆర్‌సి దగ్గర రాష్ట్ర ప్రభుత్వ వాదనలను వినిపిస్తూ వస్తున్నాము కాబట్టి ఈ నాలుగు ప్రాజెక్టులకు వంద శాతం బై బ్యాక్ అరేంజ్‌మెంట్ చేసుకున్న విషయాన్ని తెలియచేస్తున్నాను. 75 శాతం పిఎల్‌ఎఫ్ మీద ఇస్తారు. 75 శాతం గ్యాస్ బయటి వారికి ఇచ్చారని చెప్పలేదు. కన్నబాబు గారు మాట్లాడిన దానిలో చిన్న కరెక్షన్. గ్రూప్ ఆఫ్ మినిస్టర్సు, కేంద్రప్రభుత్వం విధి విధానాలకు లోబడి చేస్తున్న విషయం నిర్ణయమే. ఇంతకుముందు సెంట్రల్ ఎలక్ట్రిక్ అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రయత్నం చేస్తున్న విషయాన్ని తెలియచేస్తున్నాను. కరీంనగర్ గ్యాస్ బేస్డ్ ప్లాంట్‌కు 9.72, దానికి ఇప్పుడు వస్తున్న గ్యాస్‌కు సమాధానంగా నూటికి నూరు శాతం వచ్చే విధంగా వత్తిడి తెస్తున్న విషయాన్ని తెలియచేస్తున్నాను. నాయుడు గారు మాట్లాడుతూ చంద్రబాబుగారి సమయంలో శంకరపల్లి, కరీంనగర్‌లోనే ప్రాంతీయ విభేదాలు రాకుండా ఉండడానికి చేసిన ప్రయత్నమని చెప్పారు. కరీంనగర్ ప్రాజెక్ట్ విషయం 2006లో మాత్రమే సూచన చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం విధి విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో గ్యాస్ అలకేషన్ చేస్తున్న విషయాన్ని తెలియ చేస్తున్నాను. మిగతా వాటికి సంబంధించి అధికారులు ఇక్కడే ఉన్నారు కాబట్టి సమాధానాలు బ్రేక్‌లో తెలియచేస్తాను.

## వి.జి.టి.ఎం.యు.డి.ఎ.చే అభివృద్ధి పనులు

ప్రశ్న నెం . 8(3745)

8

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

7వ సమావేశం

ప్రశ్ననెం. 3745

శ్రీమతి కె. కమల,
శ్రీ షేక్ మస్తాన్ వలి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటయిన వి.జి.టి.ఎం.యు.డి.ఎ. ను విజయవాడ అభివృద్ధికి మాత్రమే పరిమితం చేసిన విషయం వాస్తవమేనా ;

బి) ఇతర పట్టణాల అభివృద్ధి కాగితాలకు మాత్రమే పరిమితమయిందా ;

సి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

డి) గుంటూరు నగరంలో వి.జి.టి.ఎం.యు.డి.ఎ. ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలేమిటి ?

మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి మంత్రి (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)

సమాధానం

ఎ) లేదండీ.

బి) లేదండీ.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

-2-

డి) గత 5 సంవత్సరాలలో గుంటూరు నగరంలోను, చుట్టుప్రక్కల వి.జి.టి.ఎం.యు.డి.ఎ. చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

| వరుస సంఖ్య | పనుల వివరాలు | పనుల సంఖ్య | రోడ్డు పొడవు | అంచనా వేసిన మొత్తం (రూ.లక్షలలో) |
|---|---|---|---|---|
| 1. | ఇన్నర్ రింగు రోడ్డు, గుంటూరు | 2 | 6.40 కి.మీ. | 2908.26 |
| 2. | సెంట్రల్ లైటింగ్ పనులు | 7 | 13.50 కి.మీ. | 243.07 |
| 3. | రోడ్లు, డ్రెయిన్‌లు | 9 | 8.00 కి.మీ. | 358.43 |
| 4. | రిక్రియేషన్ పనులు | 2 | -- | 49.20 |
| | | | | 3558.96 |

( పై సమాధానం గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డిగారి ఆమోదం పొందింది.)

యు.ఓ.నోటు.నెం. 3575/ఐ2/2011-2, తేది: 17-2-2011.

ఉ.10.40

శ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు తూర్పు): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. వుడా పరిధిలో మీ నియోజకవర్గం తెనాలి కూడా ఉంది. గౌరవ మంత్రివర్యులను ఒక విషయంలో అభినందిస్తున్నాను. ఎందుకంటే వుడా దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటైనా కూడా కేవలం విజయవాడ నగరానికే పరిమితమైన విషయం. ఇవాళ వుడాలో విజయవాడతోబాటు గుంటూరు జిల్లాలోని గుంటూరు, తెనాలి, మంగళగిరి ఉన్నాయి. విజయవాడ కేంద్రంగా వుడా పనిచేస్తున్నది. ఒక నెల రోజుల క్రితం మంత్రివర్యులను

కలిపి వుడా కేవలం విజయవాడ నగర అభివృద్ధికే పరిమితమవుతుందని, దీని మీద చొరవ చూపి, అధికారులతో మాట్లాడి గుంటూరు జిల్లాలోని ప్రాంతాలు కూడా వుడా పరిధిలో ఉన్నాయి కాబట్టి అక్కడ కూడా అభివృద్ధి చేయాలని చెప్పిన తరవాత అధికారులతో మాట్లాడారు. గతంలో విజయవాడ అభివృద్ధి కోసం విజయవాడ విజన్ అనేది ఉంది. అదే విధంగా గుంటూరు అభివృద్ధి కోసం గుంటూరు విజన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు మంత్రి గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఔటర్ రింగ్ రోడ్డు గురించి చెప్పారు. ఆ ఔటర్ రింగ్ రోడ్డు గుంటూరు కార్పోరేషన్ పరిధిలోకి వచ్చేది కాదని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. గుంటూరు కార్పోరేషన్ పరిధికి బయటనుంచి వెళుతుంది. సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు దాదాపు 5 సంవత్సరాల కిందట మొదలుపెట్టారు కానీ ఈ రోజుకు కూడా పూర్తి కాలేదు. వుడా కేవలం రెండు పనులు మాత్రమే చేపట్టడం జరిగింది. ఆ రెండు పనులకు కూడా ఏడెనిమిది లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. డ్రెయిన్లు, కాలువలకు కూడా నిధులు కేటాయించామన్నారు. ఎక్కడెక్కడ ఆ పనులు చేస్తున్నారో మంత్రివర్యులు దయచేసి చెబితే ఆ పనులు ఎంతవరకు అయ్యాయో మేం కూడా కనుక్కొంటాం. మీ ద్వారా మంత్రి గారికి మరొక విషయం చెప్పదలచుకున్నాను. వుడా ఆదాయంలో 75 శాతం గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాలనుంచే వస్తుంది కాబట్టి గుంటూరు, తెనాలి, మంగళగిరి ప్రాంతాలలో అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టాల్సిన అవసరముందని కోరుతున్నాను. వుడా పరిధిలోకి వచ్చే గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, వుడా అధికారులతో ఒక మీటింగ్ పెట్టవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కాండ్రు కమలః థాంక్యూ సార్. అధ్యక్షా, దాదాపు 30 సంవత్సరాల క్రితం వుడా ఏర్పాటైంది. మా నియోజకవర్గ పరిధిలో సెకండ్ ఫ్లోర్ వేయాలంటే ప్లాన్స్ అప్రూవ్ కావాలంటే తప్పనిసరిగా వుడా ఆమోదించాలి. అర్బన్ ఏరియాలోగానీ, రూరల్ ఏరియాలో గానీ, ప్లాన్‌ల ఆమోదానికి స్థానిక సంస్థలు ఎంత మొత్తం వసూలు చేస్తున్నాయో, దానికి రెట్టింపు మొత్తంలో ఛార్జీలు వుడా వసూలు చేస్తున్నది. నెలకు దాదాపు పది లక్షల రూపాయలు మా మంగళగిరి నియోజకవర్గంలోని అర్బన్ ప్రాంతంతోబాటు, మంగళగిరి రూరల్ ప్రాంతం నుంచి వుడాకు ఆదాయం వస్తుంది. ఈ మధ్య మినిస్టర్ గారు చెప్పిందేమంటే, జనాభా ప్రాతిపదికన మంగళగిరికి 2.70 కోట్ల రూపాయల విలువగల పనులు చేశామన్నారు. నెలకు దాదాపు పది లక్షల రూపాయలు గత ముప్పై సంవత్సరాలుగా మా నియోజకవర్గం నుంచి వసూలు చేస్తూ, జనాభా ప్రాతిపదికన పనులు చేస్తున్నామంటే దానిలో అర్థం లేదు. మంగళగిరి నియోజకవర్గంలో క్రికెట్ స్టేడియంకోసం దాదాపు 200 ఎకరాలు సేకరించి, దానిని 200 కోట్ల రూపాయలకు వుడా అమ్ముకున్నది. అంటే దాదాపు 200 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వచ్చిన తరవాత అక్కడ క్రికెట్ స్టేడియం కడతామన్నారు కానీ ఆ ప్రాసెస్ ఇంతవరకు ప్రారంభం కాలేదు. ముఖ్యమంత్రులు మారినపుడల్లా శంకుస్థాపనలు చేస్తున్నారు, శిలాఫలకాలు వేస్తున్నారు. అక్కడ బోర్డులు మాత్రం తుప్పుపడుతున్నాయి కానీ ఇంతవరకు స్టేడియం నిర్మాణం ప్రారంభం లేదు. అక్కడ దగ్గరలో రైల్వే ట్రాక్ ఉంది. క్రికెట్ స్టేడియం ఎవరు కడతారో వారి చేత ఫ్లైఓవర్ నిర్మింపజేస్తామని గతంలోనే ప్రామిస్ చేశారు. కానీ ఇంతవరకు దాని మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసినవారు అక్కడ ఆక్యుపై చేసుకోకపోవడంవల్ల ఆ ప్రాంతమంతా చెట్లు పెరిగి అసాంఘిక శక్తులకు నిలయంగా మారింది. శవాలను పడేయడానికి అడ్రస్‌గా మారుతున్నది. అలాంటివి నిర్మూలించడం కోసం వుడా దానిని అభివృద్ధి చేయడానికి ముఖ్యావసరమైన ఫ్లైఓవర్‌ను నిర్మించాలి. క్రికెట్ స్టేడియాన్ని వీలైనంత త్వరగా నిర్మించే ఏర్పాటుచేయాలి. అలాగే 200 ఎకరాలు సేకరించడంవల్ల నిర్వాసితులకు బాపనయ్యనగర్‌లో ప్లాట్లు కేటాయించారు. కానీ ఆ ప్రాంతం చాలా పల్లపు ప్రాంతం కావడంవలన వర్షాకాలంలో ఆ ప్రాంత ప్రజలు

పడవలలో తిరగాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికి కూడా వారు పడవల్లోనే వారి ఇళ్లకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. అక్కడి పంచాయతీకి సంవత్సరానికి 1,10,000 రూ.ల ఆదాయం మాత్రమే వస్తుండడంతో వారు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోవడం లేదు. కావున వారికి మినిమం ఫెసిలిటీస్ కల్పించాలని కోరుతున్నాను. వారికి అభివృద్ధి పనులు ఎవరు చేయాలి? వారికి కనీసం నీటి కోసం బోరు వేయడం గానీ, తాగునీటి సదుపాయం కల్పించడం గానీ, విద్యుత్ సరఫరా, మురుగునీటి సరఫరా లాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. ఆ సౌకర్యాలన్నీ కూడా వారికి కల్పించవలసిన అవసరం వుడా మీద ఉంది. మా ప్రాంతం నుంచి 200 కోట్ల రూపాయలు తీసుకున్నారు కాబట్టి కనీస బాధ్యతగా ఆ ప్రాంతంవారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. అలాగే మంగళగిరి నుంచి తెనాలి వెళ్లే రోడ్డు కాలువ పక్కనే ఉంది. ఆ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించమని మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరాం. నిధుల కొరతతో ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు కాబట్టి వుడా నిధులతో ఆ రోడ్డును డబుల్ లేన్‌గా విస్తరించాలని కోరుతున్నాను. ఆ రోడ్డు సింగిల్ రోడ్డు కావడంవలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాలువలో ఆటోలు, ట్యాక్సీలు పడిపోతున్నాయి. వుడా నిధులతో ఆ రోడ్డును వెడల్పు చేస్తే బాగుంటుందని మా కోరిక.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, వుడాలో సుమారు రూ.125 కోట్ల నిధులున్నాయి. చినకాకాని, సూరాయపాలెం వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించి గొల్లపూడి మీదుగా పెదఅవుటపల్లి నుంచి కంకిపాడు మీదగా కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించి మరలా చినకాకానిని కలిపినట్లయితే సుమారు 98 కిలోమీటర్లు వస్తుంది. హైదరాబాదు నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంవల్ల లండన్ మహానగరంకన్నా ఎక్కువగా162 కిలోమీటర్లు నగరం చుట్టూ వస్తుంది. దానివలన 162 కిలోమీటర్ల మేర హైదరాబాదు మహానగరం ఏ విధంగా రాబోతోందో, అదే విధంగా విజయవాడ, చినకాకాని, సూరాయపాలెం, గొల్లపూడి, పెదఅవుటపల్లి, కంకిపాడు, కృష్ణానది మీదుగా పెదఅవుటపల్లిని కలిపి 98 కిలోమీటర్లు రోడ్డు నిర్మించినట్లయితే విజయవాడ నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. వుడా వద్ద 125 కోట్ల రూపాయల నిధులున్నాయి కాబట్టి వుడా నిధులను విజయవాడ ఔటర్ రింగ్ రోడ్డుకోసం కేటాయించినట్లయితే బాగుంటుంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి అభివృద్ధికి నిధులేమీ కేటాయించకుండా అక్కడున్న అధికారులు ప్రభుత్వ ఖజానాకు నిధులు జమచేసి, పనులు చేయకుండా జీతభత్యాలు తీసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. కేవలం బిల్డింగ్స్ ప్లాన్స్ మాత్రమే ఆమోదిస్తున్నారు. అక్కడున్న సమస్య ఏమంటే చినకాకాని, సూరాయపాలెం-గొల్లపూడి బ్రిడ్జి కోసం విజయవాడ పార్లమెంటు సభ్యులు కోరుతున్నారు. గుంటూరు పార్లమెంటు సభ్యులు చిన కాకాని-ఎన్‌హెచ్-5 అడుగుతున్నారు. వీరందరూ కూడా ఔటర్ రింగ్ రోడ్డు కావాలని అడుగుతున్నారు కాబట్టి వుడా వద్ద నిధులున్నాయి కాబట్టి ఆ నిధుల నుంచి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్ః అధ్యక్షా, నేను మంత్రిగారిని కోరేదేమంటే, వుడాకి ఆదాయం ఏ ఏ ప్రాంతాలనుంచి ఎంత వస్తుందో స్పష్టం చేయాలి. రెండోది, వుడా అంటే కేవలం పట్టణాలే కాదు, చాలా గ్రామాలు కూడా వుడా పరిధిలో ఉన్నాయి. మా జిల్లాకు సంబంధించి పెద కాకాని, నంబూరు, వెనిగండ్ల, వేజెండ్ల, వడ్లమూడి గ్రామాలు కూడా వుడా పరిధిలో ఉన్నాయి. వుడాకు అత్యధిక ఆదాయం నంబూరు వద్ద నిర్మిస్తున్న ఐజెఎం సంస్థ నుంచి దాదాపు 2.5 కోట్ల రూపాయలు వుడాకు పన్నుల రూపేణా, అభివృద్ధి పేరుమీద వసూలు చేస్తున్నారు కానీ నంబూరు గ్రామానికి వుడా నుంచి అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వడంలేదు. నేను మంత్రి గారిని కోరేదేమంటే, వుడాకు ఏ గ్రామం నుంచి ఎంత ఆదాయం వస్తుందో, వుడాకు

ఏ ఏ గ్రామాలలో వస్తున్న ప్రాజెక్టుల ద్వారా ఆదాయం వస్తుందో, ఆ నిధులలో కొంతమేరకు అయినా ఆయా గ్రామాలకు ఖర్చు పెట్టే విధంగా మంత్రి గారు చర్యలు తీసుకుంటారో, లేదో స్పష్టం చేయాలని కోరుతున్నాను.

ఉ.10.50

గుంటూరులో ఇన్నర్ రింగ్‌రోడ్డు రూ.29 కోట్లతో చేస్తున్నారని మంత్రి గారు చెప్పారు. మంత్రి గారు ఈ మధ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మరలా ఒకసారి ఆకస్మిక తనిఖీ చేయమని కోరుతున్నాను. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇన్నర్ రింగ్ రోడ్డు వేశారు. వేసిన రోడ్డు మధ్యలో కరెంట్ పోల్స్ ఉన్నాయి. రోడ్డు చివర నుంచి వేసుకుంటూ వచ్చి గుంటూరు రోడ్డుకు ఈ రోడ్డును కలపలేదు. అంటే మీరు ఖర్చు పెట్టిన కోట్ల రూపాయలు నిరుపయోగం అవుతున్నాయి. ఎవరి కోసం ఖర్చు పెడుతున్నట్లు? అక్కడ రోడ్డుకు కలపకుండా ఉండటం వలన ఎంత బాధాకరమంటే నేను కొన్ని గ్రామాలకు వెళ్లాలంటే అక్కడ ఎక్కి దిగాలి. కరెంట్ పోల్స్ తారు రోడ్డు మధ్యలో ఉన్నాయి. అంటే కరెంట్ పోల్స్ తీయించి రోడ్లు వేయించలేని పరిస్థితిలో ఉన్నామా? రిలయన్స్ పెట్రోల్ బంక్ పక్కన కలపాలనుకున్నారు. దానికి సంబంధించిన ల్యాండ్ ఎక్విజిషన్ కాలేదు. రైల్వే ట్రాక్ దాటాల్సి వస్తున్నది. మరి ఎందుకు ముందు ఆలోచన చేయలేదు? ఉడా అధికారులు రైల్వే ట్రాక్ దాటాలంటే కంపల్సరీగా ఫ్లై ఓవర్ కావాలి. ఫ్లై ఓవర్ కట్టే ఆలోచన ఉడాకు ఉందా, లేదా? ఫ్లై ఓవర్ కట్టకుండా వేయాలంటే దాని వలన కలిగే ఉపయోగం ఏమిటి? రోడ్డు కనెక్టివిటీ ఇవ్వకుండా మీరు రూ.29 కోట్లు ఖర్చు పెట్టినట్లు చెబుతున్నారు. అక్కడ కనెక్టివిటీ ఇవ్వకపోతే ఈ డబ్బులు నిరుపయోగం తప్పితే దీని వలన ఉపయోగం లేదు. కాబట్టి దీని మీద నేను మంత్రి గారిని కోరేది సత్వరమే చర్యలు తీసుకుని ఖర్చు పెట్టిన డబ్బును ఆచరణలోకి వచ్చే విధంగా చేయడం ఒకటి. రెండవ విషయం మాలాంటి గ్రామాలేవైతే ఉన్నాయో, అక్కడ రియల్ ఎస్టేట్ వెంచర్లు వస్తున్నాయి.

MR.DEPUTY SPEAKER: You have already mentioned that point.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : రియల్ ఎస్టేట్ వెంచర్లు వస్తున్నాయి. ఉడాకు ఆదాయం వస్తున్నది. ఆదాయం వచ్చే చోట ఆ డబ్బులను ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల యొక్క కనీస అవసరాలకు ఖర్చు పెట్టే విధంగా మంత్రి గారు ఆదేశాలిస్తారా, లేదా స్పష్టం చేయాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: I represent "T" in VGTMUDA. Please conduct a detailed review so that you can satisfy all the Members.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, నేను ముందుగా సభ్యులకు తెలియ చేయవలసింది ప్రశ్నకు సమాధానం చెప్పేటప్పుడే నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఖర్చు పెట్టిన మొత్తం అంతా కూడా అంచనా వేసిన మొత్తం మాత్రమే. నేను ఖర్చు పెడుతున్న సంగతి మాత్రమే చెప్పాను. ఇది పూర్తై పోయింది, ఇదే ఫైనల్ అని నేను ఎక్కడా ఉదహరించలేదు. నేను ఇచ్చిన సమాధానం కూడా సభ్యులు ఒకసారి చూడాలి. ఇది అంచనా వేసిన మొత్తం మాత్రమే. ఈ మొత్తం పెరగవచ్చు, తరగవచ్చు. పని పూర్తయ్యే నాటికి పూర్తి స్థాయి వివరాల లభ్యతను బట్టి ఆ రోజు కరెక్ట్ ఫిగర్ డిరైవ్ అవడం జరుగుతుంది. రెండవ విషయం ఖర్చు పెట్టడం గురించి గత 5 సంవత్సరాల కాలంలో పరిశీలనలో తీసుకుంటే ఎక్కడా కూడా ప్రత్యేకంగా విజయవాడకు అధికంగా ఖర్చు పెట్టింది ఏమీ లేదు. గత 5 సంవత్సరాల కాలంలో విజయవాడలో 2011 నాటికి మన అంచనాల ప్రకారం

విజయవాడలో ఉన్న పాపులేషన్ ప్రకారం 11 లక్షల 77 వేల మందికి రూ.36 కోట్ల 41 లక్ష 98 వేలు ఖర్చు పెట్టడం జరిగింది. గుంటూరులో 6 లక్షల 36 వేల మంది జనాభాకు గాను రూ.35 కోట్ల 58 లక్షల 96 వేలు ఖర్చు పెట్టడం జరిగింది. తెనాలిలో ఒక లక్షా 70 వేలు పాపులేషన్ వుంటే రూ.7 కోట్ల 37 లక్షల 2 వేలు ఖర్చు పెట్టడం జరిగింది. మంగళగిరికి సంబంధించి 84 వేల మంది జనాభా వుంటే రూ.2 కోట్ల 76 లక్షల ఒక వెయ్యి ఖర్చు పెట్టడం జరిగింది.

ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు పెట్టారని సభ్యులు వివరాలు అడుగుతున్నారు. వాటిల్లో విజిటిఎమ్ ఉడా పరిధిలోకి ఈ మునిసిపాలిటీలే కాదు చుట్టు ప్రక్కల వున్న గ్రామాలకు సంబంధించి కూడా వివరాలను సభ్యులకు అందచేయడం జరుగుతుంది. లేదా చదవమంటే ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు పెట్టారో వివరాలు చదువుతాను. మంగళగిరిలో విజిటిఎమ్ ఉడాకు రూ.200 కోట్లు ఆదాయం వచ్చింది, ఆదాయం పొందారే గానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సభ్యులు మాట్లాడటం జరిగింది. కానీ ఇదేమీ ఆదాయం కాదు. ఆ ప్రాంతాల్లో ఉడా పరిధిలో వచ్చే ఏ రకమైన ధనం ఉడాకు వచ్చినా ఆ ఆదాయాన్ని ఆ ప్రాంతాల్లో వున్న వెనుకబడినతనాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ అవసరమున్నదో అవసరమున్నంత మేరకు ఈ నిధులను ఖర్చు పెట్టడం జరుగుతుందే గానీ దీనిని ఒకేచోట కేంద్రీకృతం చేయడమంటే అది డెవలప్‌మెంటు అనిపించదు.

గౌరవ సభ్యులు మస్తాన్‌వలీ గారు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు సమాధానంలో నేను ఎక్కడా చెప్పలేదు. కేవలం ఇన్నర్ రింగ్ రోడ్డు గురించి ఆ రెండు పనులకు సంబంధించిన ఖర్చు గురించి మాత్రమే నేను చెప్పాను. మంగళగిరిలో క్రికెట్ స్టేడియంకు సంబంధించి గౌరవ సభ్యురాలు ఉదహరించారు. ఈ క్రికెట్ స్టేడియం డిజైన్ తయారు చేయడానికి, స్టేడియం నిర్మాణానికి సంబంధించి స్ట్రక్చర్స్ ఏ రకంగా ఉండాలి అనే విషయాలకు సంబంధించి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారికి దీని బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఆ వివరాలు వచ్చిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ ఎవరైతే స్టేడియం నిర్మాణానికి పూనుకున్నారో వారు వెను వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేయడం జరుగుతుంది. రైల్వే క్రాసింగ్‌కు సంబంధించి రైల్వే అనుమతులు ఏవైతే రావలసి వున్నాయో అవి వచ్చిన వెంటనే దానిని కూడా చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. కృష్ణా జిల్లాలో ఉండే ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి....... హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు చూసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగానే కాదు, దేశ వ్యాప్తంగా కూడా దీనికి ప్రశంసలు లభించిన సంగతి మా మిత్రులు ఉదహరించిన సందర్భంగా అర్థం అవుతున్నది. అలాగే మిగతా మిషన్ సిటీలకు కూడా ఈ రకమైన ఫెసిలిటీ కల్పించడం కొరకు ఆర్థిక సహాయం కొరకు మొన్న 3 వ తారీఖున జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాబట్టి అది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుందనే విషయాన్ని సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను.

గుంటూరుకు సంబంధించి ఉడా పరిధిలో వున్న గ్రామాలన్నింటికి కూడా ఏవైతే డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఉన్నాయో వాటికి సంబంధించిన వివరాలు పంపించడం, అలాగే సభ్యులు వారికి ఖాళీగా వున్న సమయాన్ని ఉదహరిస్తే ఖచ్చితంగా ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వారితో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

ప్రశ్న నెం. 9 (3505) మరియు
ప్రశ్న నెం. 10 (3635)

MR.DEPUTY SPEAKER: Substantial information has been given on the question. Q.Nos. 9 (3505) and 10 (3635) have been postponed at the request of the Members. We shall now move into Zero Hour quickly.

## జీరో అవర్

శ్రీ జి.బాబూరావు : అధ్యక్షా, ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే కేవలం దళితులు, ట్రైబ్స్ ఓటు బ్యాంకుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుందని నేను చాలా సంతోషంతో చెబుతున్నాను. కానీ ఈ రోజున ఆ జాతుల కోసం S.C.Component Plan నెలకొల్పినా ఇంత వరకూ కూడా దాని గురించి ఆలోచించక పోవడం..... రెండు కోట్ల మంది జనాభా వున్న దళితులు, జాతులు సామాజికంగా, ఆర్థికంగా విద్యా రంగంలో ఎన్నో కష్టాలు పడుతున్నా కనీసం ఈ రోజుకు కూడా వారి గురించి ఆలోచించక పోవడం.... దివంగత నేత, పేదల పెన్నిధి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు వీరి సంక్షేమం కోసం ఎస్సీ కాంపోనెంట్ ప్లాన్ కొరకు జీఓను విడుదల చేయడం జరిగింది. దానికి కొంత బడ్జెట్ ఎలాట్ చేయాలి. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సెషన్‌లోనే అందుకు ప్రొవిజన్ కల్పించాలని కోరుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తరువాత గౌరవ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రోశయ్య గారు కూడా చాలా కృషి చేశారు. కనీసం వారికి(ఎస్సీ, ఎస్టీలకు) రావలసిన వాటా సుమారు రూ.15000 కోట్లు ఎలాట్ చేస్తే వారి సంక్షేమం, వారి అభివృద్ధి సాధ్యమవుతుంది. అప్పుడు వారు పడుతున్న కష్టాలను తొలగించే అదృష్టం ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. కనీసం ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారిని, గౌరవ షెడ్యూల్డ్ ట్రైబ్ మినిస్టర్‌ను అందర్నీ మీ ద్వారా కోరుతున్నాను. కనీసం ఇప్పటికైనా ఈ బడ్జెట్ సెషన్‌లో వారి(ఎస్సీ, ఎస్టీ) కోసం ఈ ప్రొవిజన్ పెట్టాలని.....

MR.DEPUTY SPEAKER: We have demands. You can talk on the demand Babu Rao garu. వెల్ఫేర్ అంశాలకు సంబంధించి డిమాండ్స్‌లో మాట్లాడండి. ఈ రోజే ఆ అంశాన్ని టేకప్ చేస్తున్నాం.

శ్రీ జి.బాబూరావు : వెనుకడుగు వేయవద్దని ఈ బడ్జెట్ సెషన్‌లోనే ఈ ప్రొవిజన్‌ను పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్న నోట్ చేసుకున్నాను. వారికి త్వరలో జవాబు పంపించే ఏర్పాటు చేస్తాము.

ఉ.11.00

శ్రీ షేక్ మస్తాన్‌వలి: అధ్యక్షా, గుంటూరు నగరంలో ఆటోనగర్ అనేటువంటిది ఒకటి వుంది. అది ఆంధ్ర రాష్ట్రంలోకెల్లా అతిపెద్ద ఆటోనగరాల్లో రెండో స్థానంలో వుంది. దానికి గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు డా.కొణిజేటి రోశయ్య గారు గుంటూరు నగరం నుండి నీళ్లిచ్చే కార్యక్రమంలో, గౌరవ భారీ పరిశ్రమల శాఖామాత్యులుగా వున్నటువంటి శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ గారి సహకారంతో గానివ్వండి, గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా.కొణిజేటి రోశయ్య గారి నాయకత్వంలో డ్రింకింగ్ వాటర్ స్కీమును

ప్రారంభించుకోవడం జరిగింది. అది ప్రారంభించి ఈ రోజు వరకు 6, 7 నెలలు అయినప్పటికీ ఫండ్స్ విడుదల చేయలేనటువంటి పరిస్థితి వున్న విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చాలా సున్నితమైన సమస్య. దాదాపు లక్ష మంది కార్మికులు, మరీ ముఖ్యంగా మైనారిటీ సోదరులు దాని మీద ఆధారపడి జీవితం వెళ్లబుచ్చుతున్న పరిస్థితిలో, ఇవాళ ఆటోనగర్‌లో డ్రింకింగ్ వాటర్ లేకపోవడం వల్ల రోజుకు లక్ష రూపాయలు వెచ్చించి నీళ్లు కొనుక్కునే పరిస్థితి వున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ, దానికి వెంటనే నిధులు కేటాయించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారుల ద్వారా వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ వి.రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు)ః అధ్యక్షా, విశాఖ నగరంలో తేదీ.12.01.2006 వ సంవత్సరంలో డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనే హాస్పిటల్‌కు వంద ఎకరాల స్థలంలో శంకుస్థాపన చేయడం జరిగింది. 2009 జనవరికి హాస్పిటల్ పూర్తయ్యి ప్రారంభించవలసి వుంది. కానీ, గత సంవత్సరంన్నర కాలంగా ప్రతి అసెంబ్లీ సమావేశాల్లోనూ ఇంకా 80 కోట్లు మంజూరు చేస్తేనే గాని హాస్పిటల్ పనులు పూర్తి కావు, ప్రారంభించడం జరగదని మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. గత నెలలో ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం వచ్చినప్పుడు కూడా ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. తప్పకుండా పరిష్కారం చేస్తానని వారు అన్నారు. కానీ, ఈ సంవత్సరం 2011-2012 బడ్జెట్‌లో మేము 80 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని అడిగితే, కేవలం కోటి రూపాయలు మాత్రమే మంజూరు చేయడం జరిగింది. దయచేసి, బాగా వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర ప్రజల కోరిక మేరకు 80 కోట్ల రూపాయలు విమ్స్‌కు మంజూరు చేసి, మా కోరికను తీర్చవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను సార్.

శ్రీ పితాని సత్యనారాయణః సార్, సభ్యులు అడిగిన ప్రశ్న నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి సమాచారం అందజేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.రాజగోపాల్ (జగ్గయ్యపేట)ః అధ్యక్షా, మా జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారుగా 5 గ్రామాల్లో 5 వేల ఎకరాల భూమికి సాగునీరు లేక రైతులు ఇబ్బందిపడుతున్నారు. మేము ప్రభుత్వాన్ని కోరేదేమంటే మా నియోజకవర్గంలో పాలేరు అని ఒక ఏరు పారుతూ చివరికి అది కృష్ణా నదిలో కలిసిపోతుంది. ఆ పాలేరు మీద తక్కెళ్లపాడు గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఏర్పాటు చేసి, మా జగ్గయ్యపేట మండలంలో వున్నటువంటి అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, బలుసుపాడు మొదలైన గ్రామాలకు సాగునీరిచ్చే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఏర్పాటు చేయాలి. ఎందుకంటే, ప్రభుత్వం దృష్టిలో సాగర్ కెనాల్ వాటర్ వస్తున్నట్లు చూపెట్టారు గాని, సాగర్ వాటర్ దానికి అందడం లేదు. టెయిల్ ఎండ్, పైగా అప్‌ల్యాండ్ కావడం వల్ల వ్యవసాయానికి అనుకూలంగా లేదు కాబట్టి, దయచేసి ప్రభుత్వం తక్కెళ్లపాడు గ్రామం దగ్గర పాలేరు మీద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఏర్పాటు చేసి, మాకు సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి (భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. తప్పనిసరిగా వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ చిన్నం రామకోటయ్య (నూజివీడు): అధ్యక్షా, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద నీటి విడుదలకు సంబంధించి మైలవరం బ్రాంచ్ కెనాల్, నూజివీడు బ్రాంచ్ కెనాల్ అట్లాగే వేంపాడు మేజర్‌లో ఒక పంటకు 2,700 క్యూసెక్కుల నీరు విడుదల చేయాల్సి వుండగా, కనీసం 500 క్యూసెక్కుల నీరు కూడా విడుదల కావడం లేదు. ఒక్క పంటకు కూడా ఇవాళ శ్రీశైలంలోనూ, సాగర్‌లోనూ పూర్తి స్థాయిలో నీరున్నప్పటికీ మా మండలానికి నీరు అందకపోవడం వల్ల రైతులు ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా నా నియోజకవర్గంలోని వేంపాడు మేజర్ కాలువను ముప్పై సంవత్సరాల క్రితం తవ్వడం జరిగింది. దీనివల్ల సుమారు 40 గ్రామాలకు ఒక్క పంటకు నీరు అందుతుంది. మరి ఈ మేజర్‌లో 3.5 వ కిలోమీటర్ నుండి 8 వ కిలోమీటర్ వరకు మొత్తం మట్టి పేరుకుపోయి సిల్టప్ అవ్వడం వలన రెండు మీటర్ల డెప్త్‌లో నీళ్లు పారాల్సిందిపోయి, రెండంగుళాల డెప్త్‌లో కూడా నీళ్లు పారని పరిస్థితి వుంది సార్. కాబట్టి, ఆ సిల్ట్ తీసి ఆ కాలువలు బాగుచేస్తే, సుమారు 35 వేల ఎకరాలు సాగులోకి వచ్చే పరిస్థితి వుంది. దీన్ని మోడ్రనైజేషన్ కార్యక్రమంలో పెడతామని రెండు సంవత్సరాల నుండి చెబుతూ వున్నారు. అధికారులను ఎప్పుడు అడిగినా ఇంకా డిజైనింగ్ స్టేజ్‌లో వుందంటున్నారు. కాబట్టి, దయచేసి త్వరితగతిన ఈ వేంపాడు మేజర్ కాలువకు రిపేర్లు చేసి, 50 గ్రామాల ప్రజల్ని ఆదుకోవాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి: అధ్యక్షా, వ్యవసాయానికి నీళ్లు సరిపోవడం లేదని సభ్యులు ఏదైతే చెబుతున్నారో తప్పనిసరిగా ఈ రోజే సంబంధిత అధికారులతో మాట్లాడి ఎక్కడా కూడా ఒక్క ఎకరం కూడా ఎండకుండా చూసే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. అదే విధంగా సిల్ట్ గురించి కూడా చెప్పడం జరుగుతోంది. ఆ విషయాన్ని కూడా నోట్ చేసుకుని తప్పనిసరిగా సభ్యులకు సమాధానమిస్తాము.

శ్రీ కూన శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్): అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎండాకాలం ప్రారంభం కాగానే మంజీరా వాటర్ సమస్య ఎక్కువైంది. గతంలో కూడా ఈ హౌస్‌లో మాట్లాడటం జరిగింది. మెట్రోవాటర్ వర్క్స్ వారు ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు. గతంలో కూడా మెట్రో వాటర్ వర్క్స్‌కు మున్సిపల్ మంత్రి గారు చెప్పినా అక్కడి అధికారి మాత్రం వాటర్ ఏ మాత్రం సరిపోను ఇవ్వడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ మంత్రి గారు స్పందించాలి. ఈ ఎండాకాలం ప్రారంభంలోనే మాకు ఇన్ని ఇబ్బందులుంటే, రానున్న నెలల్లో ఇంకా ఇబ్బందులుంటాయి కాబట్టి, మున్సిపల్ మంత్రివర్యులు ఒక జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి, మా ప్రాంతానికి నీరు సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్న నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ ఎం. శ్రీధర్ కృష్ణారెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, 1985 వ సంవత్సరం నుండి ఎస్సీ, ఎస్టీలకు హౌసింగ్ లోన్ల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన లోన్లు వాళ్లు తిరిగి కట్టలేక, ఈ రోజు వాళ్ల పొసెషన్ సర్టిఫికెట్లు గాని, పట్టా కాగితాలు గాని హౌసింగ్ వాళ్ల దగ్గరే వుంటున్నాయి. గతంలో డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఈ హౌసింగ్ లోన్లు అన్నీ క్లోజ్ చేసి వాళ్లందరికీ పట్టా కాగితాలు, పొసెషన్ సర్టిఫికెట్లు వెనక్కి ఇస్తామన్నారు. ఈ రోజు వాళ్లు కట్టుకున్న ఇళ్లన్నీ కూడా మళ్లీ పడిపోయే పరిస్థితిలో వున్నాయి. ఆ పట్టా కాగితాలు, పొసెషన్ సర్టిఫికెట్లు వెనక్కిచ్చి, లోన్లు రద్దుపరిస్తే వాళ్లు మళ్లీ హౌసింగ్ ద్వారా గాని, బ్యాంకుల ద్వారా గాని లోన్లు తీసుకుని మళ్లీ ఇళ్లు కట్టుకునే పరిస్థితి వుంటుంది కాబట్టి, హౌసింగ్ మినిస్టర్ గారు దీన్ని పరిశీలించి వెంటనే పాత లోన్లు

వున్నవారందరికీ కూడా పట్టా కాగితాలు, పొసెషన్ సర్టిఫికెట్లు హౌసింగ్ వారి దగ్గర నుండి తిరిగి వాళ్లకి ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (గృహ నిర్మాణ శాఖ మంత్రి) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది పరిశీలిస్తాము.

శ్రీ బండారు సత్యానందరావుః అధ్యక్షా, ప్రస్తుతం నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే సమస్య – కొబ్బరి దింపు–ఒలుపు కార్మికులది. దీనికి సంబంధించి వేలాది మంది జీవనోపాధి కోల్పోయి ప్రమాదకరమైన పరిస్థితిలో, వృత్తి చేయలేని పరిస్థితిలో వున్నారు. దీనివల్ల రైతాంగం గాని, కొబ్బరి ఆధారిత రంగమంతా కూడా దెబ్బతినే పరిస్థితి ఈనాడు చూస్తున్నాము. ఈ రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఎందుకంటే, వీరిని ప్రభుత్వం ఆదుకుని అసంఘటిత రంగంలో వుండే కార్మికులందరికి ఏదో ఒక విధంగా ప్రభుత్వపరమైన ప్రోత్సాహాన్ని అందించి, వృత్తిపరమైన కార్మికుల్లాగా వారిని సమైక్యంగా తీసుకువచ్చి వాళ్లకు భద్రత కల్పించాలి. ఈనాడు అసంఘటిత రంగంలో వుండే కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం కూడా ఒక ప్రతిపాదన చేస్తున్నట్లు తెలియవస్తోంది. వారి కోసం ప్రత్యేకంగా వెయ్యి రూపాయల వరకు పెన్షన్లు అందివ్వాలి, ఎవరైతే వృత్తిపరంగా ప్రమాదకరమైన వృత్తిలో వున్నారో, అటువంటి వారికి పెన్షన్ ఇచ్చే ఒక పథకం వస్తోందనేది కూడా తెలియవస్తోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మరి కొబ్బరి దింపు–ఒలుపు కార్మికులది మాకు ఒక పెద్ద సమస్యగా వుంది. ఎందుకంటే వాళ్లు ఆ వృత్తిలో ముందుకు వెళ్లలేక, ప్రమాదాల బారినపడితే వాళ్లను కాపాడే పథకాలేమీ లేక ఆ వృత్తి నుండి వాళ్లు వైదొలగిపోతున్నారు. వారికి పెన్షన్ గాని, ప్రమాదపరమైన భీమా గాని, ఎక్స్‌గ్రేషియా గాని లేదు. కానీ కల్లుగీత కార్మికులకు ఆ వెసులుబాటు వుంది. అదే విధంగా ఈ కొబ్బరి దింపు–ఒలుపు కార్మికులను కూడా ఆ పరిధిలోకి తీసుకువచ్చి, వాళ్లకు కూడా ఏ విధమైన ప్రోత్సాహకాలు ఇతర కార్మికులకు, కల్లుగీత కార్మికులకు అందిస్తున్నారో, ఆ విధమైన ఎక్స్‌గ్రేషియా గాని, ఇన్సూరెన్స్ భీమా గాని, పెన్షన్ సౌకర్యాలు గాని వాళ్ల కుటుంబాల్ని ఆదుకోవడం కోసం ఈ సౌకర్యాలు కల్పించడం ద్వారా, ఈ వృత్తిని నిలబెట్టడం ద్వారా రైతులకు మేలు చేకూర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఆర్. వెంకట్‌రెడ్డి (ఉద్యానవన శాఖ మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారితో మాట్లాడి వారికి సమాధానం పంపిస్తాం.

ఉ.11.10

శ్రీ ఎం. బిక్షపతి యాదవ్ (శేరిలింగంపల్లి) ః అధ్యక్షా, నా నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో డిగ్రీ కళశాల లేదు. ప్రతి సంవత్సరం ఇంటర్ పూర్తి చేసిన పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి, చదుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. రెండవది, సెంటర్ సిటీకి రావాలంటే ట్రాఫిక్ సమస్య కూడా మీకు తెలియంది కాదు. కాబట్టి, అక్కడ ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాల్సిందిగా నేను ఇంతకు ముందు కూడా హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు శ్రీ డి.శ్రీధర్ బాబు గారితో చెప్పడం జరిగింది. మొన్న ఈ మధ్యనే సిఎం గారికి కూడా లెటర్ ఇవ్వడం జరిగింది. కాబట్టి, తొందరలోనే, వచ్చే సంవత్సరం నాటికీ శేరిలింగం పల్లిలో ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాల్సింది తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి సమాధానాన్ని పంపించడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీలలో, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసే 60 వేల మంది కార్మికులు గత అయిదు రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. ఎక్కడికక్కడ పారిశుధ్యానికి సంబంధించిన పనులన్నీ ఆగిపోయాయి. వాళ్లు ఒక్కటే అడుగుతున్నారు, 12.01.2011న ఈ గవర్నమెంటు జి.ఓ నెం.3ను జారీ చేయడం జరిగింది. అంటే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగు విధానంలో పనిచేసే కార్మికులకు సంబంధించి, వాళ్ల వేతనాలను కొంత పెంచుతూ, మరికొన్ని ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తూ, జి.ఓని జారీ చేయడం జరిగింది. జి.ఓ జారీ చేసి, ఇప్పటికీ ఇంత కాలమవుతున్నా, దానిని అమలు చేయించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ రోజు వాళ్లు కనీసం కడుపునిండా తిండి తినలేని పరిస్థితి ఏర్పడుతున్నది. వాళ్ల కనీస వేతనాలు అమలు జరగడం లేదు. అలాగే, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ వంటి సౌకర్యాలు కూడా లేకుండా పోయాయి. కొన్ని మునిసిపాలిటీలలో అయిదు ఆరు మాసాల నుంచి వేతనాలు ఇవ్వకుండా పని చేయించుకోవడం జరుగుతోంది. కాంట్రాక్టర్లు కొంత మంది లక్షలాది రూపాయలు పి.ఎఫ్ క్రింద కట్ చేసుకొని, కార్మికులకు చెల్లించకుండా వెళ్లిపోవడం జరుగుతోంది. ఆ విధంగా వారి మీద విపరీతమైన దోపిడీ జరుగుతోంది. అందుకనే జి.ఓ నెం.3ని తక్షణమే అమలు చేయాలి.

వాళ్లకు ఇతర బెనిఫిట్స్‌ను కూడా కల్పించాలి. అదే విధంగా, రెగ్యులర్‌గా ప్రతి నెల వేతనాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు ఏవైతే బకాయిలు ఉన్నాయో ఆ బకాయిలను కూడా ఇప్పించాలి. ముఖ్యంగా గౌరవ మంత్రి గారు తక్షణం జోక్యం చేసుకొని, సమ్మె చేస్తున్న మునిసిపల్ వర్కర్ల నాయకత్వాన్ని పిలిచి, చర్చలు జరిపి, ఈ జీఓను వెంటనే అమలు చేస్తామని చెప్పి, వాళ్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయించి, తగిన ఆదేశాలిచ్చి, ఆ సమ్మెను విరమింప జేసి, పారిశుద్ధ్యానికి సంబంధించిన పనులు జరిగేట్లు, వారికి న్యాయం జరిగేటట్లుగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.వెంకట్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారితో మాట్లాడి సమాధానాన్ని పంపిస్తాం.

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, రాష్ట్రంలో వరి రైతులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్య గురించి ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వ లెక్కల ప్రకారం, మన రాష్ట్రంలో బియ్యం, ఆహార ధాన్యాల ఉత్పత్తి కోటి తొంభై లక్షల టన్నులు ఉంది. దానిలో ఒక్క బియ్యమే కోటి ముప్పయి అయిదు లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుంది. మీరు ఏ రకంగా లెక్కించినా కూడా 8 కోట్ల 40 లక్షలు లేక 50 లక్షల మన రాష్ట్ర జనాభాకి, ఏ రకంగానైన లెక్కించుకోండి. పసి పిల్లలు, చిన్న పిల్లలు, వృద్ధులతో సహా లెక్కిస్తే, నెలకి తొమ్మిది కేజీలకు మించి రాష్ట్రంలో వినియోగం లేదు. అంటే 90 లక్షలు, 95 లక్షల టన్నులకు మించి ఈ రాష్ట్రంలో మొత్తం ఆహార ధాన్యాలను వినియోగించే అవకాశం లేదు. ప్రభుత్వానికి ఈ రాష్ట్రంలో కొనే శక్తి లేదు. రేటు ఇచ్చే శక్తి కూడా లేదు. రేటు పడిపోయి రైతులంతా చాలా విపరీతంగా బాధ పడుతున్నారు. ఈ రోజు రాష్ట్రంలో మూడు ప్రాంతాలలో మీరు చూడండి, వ్యవసాయంలో వరి రైతులు తీవ్రమైన వేదనను అనుభవిస్తున్నారు. దేశం మొత్తంలో పెద్ద రాష్ట్రాలలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే.. జమ్ము కాశ్మీర్‌లో కూడా లేదు. ఆంధ్రప్రదేశ్ మాత్రమే రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాన్ని, ఇతర రాష్ట్రాలలో అమ్ముకోడానికి వీల్లేదని

నింబంధలు పెడుతున్నది. జాతీయ స్థాయిలోని ప్రభుత్వం విదేశాలలో అమ్మడానికి వీల్లేదని ఆపుతున్నది. ఇటీవల ఎంతో ప్రయత్నం చేస్తే, కేవలం ఒక్క లక్ష టన్నులు.. రాష్ట్రంలో కనీసం 45 లక్షల టన్నులు బీపీటీ బియ్యం అదనంగా ఉంటే, కేవలం ఒక్క లక్ష టన్నులను మాత్రమే అనుమతించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని కోరుతున్నాను, శాశ్వతంగా బియ్యాన్ని రాష్ట్రం నుంచి ఏ రాష్ట్రంలోనైనా సరే ఎప్పుడైనా సరే అమ్ముకునే విధంగా, ఆంక్షలను తొలగించే ఏర్పాట్లను చేస్తూ, విదేశాలలో మంచి రేటు ఉన్నప్పుడు అమ్ముకునే ఏర్పాటు చేసేందుకు గట్టిగా పోరాడవలసిందిగానూ, ఉప్పుడు బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ఏర్పాటు చేసి, మన రాష్ట్రంలో డిమాండు లేనప్పుడు, రైతులకు ధర రాకుండా అణచివేసే విధానాలను మార్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వంగానీ, కేంద్ర ప్రభుత్వంగానీ, ధరల స్థిరీకరణ కార్యక్రమంలో భాగంగానే ప్రధానమైన నిర్ణయాలను రెండు సంవత్సరాల నుండి తీసుకుంటోంది. డా.జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినవన్నీ నోట్ చేసుకున్నాను.

ఈరోజు రైతుల విషయంలో, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ విషయంలో.. ఈ రాష్ట్ర ప్రభుత్వం..

(అంతరాయం)

డా.జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. సమాధానం పూర్తి స్థాయిలో పంపించే ఏర్పాట్లను చేస్తాం.

శ్రీ వి.వి.శివరామరాజు (ఉండి): అధ్యక్షా, మా గోదావరి, ధవళేశ్వరం బ్యారేజీ నుంచి western cannel కి ఇచ్చే వాటరు, తగ్గించడం ద్వారా ఈ దాళవా పంటలో క్రింది ప్రాంతాలకు నీరు రాకపోవడం వలన పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉంది. రైతులకు అవసరమైన నీరును విడుదల చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి, సమాధానాన్ని పంపిస్తాం.

శ్రీ వై.శ్రీనివాసరావు (గురజాల): అధ్యక్షా, పల్నాడు ప్రాంతంలో గురజాల నియోజక వర్గంలో ఇది చాలా తీవ్రమైన సమస్యగా ఉంది. వెయ్యి మంది కార్మికులు మరో వెయ్యి మంది రైతులు – రెండు సిమెంటు కంపెనీల నిర్వాకం వల్ల ఈ రోజు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా ఆంధ్రా సిమెంట్స్‌లో అక్కడ వెయ్యి మంది కార్మికులు పని చేస్తున్నారు. పది నెలల నుంచి ఆ ఫ్యాక్టరీ మూత పడటం జరిగింది. వారికి పది నెలల నుంచి జీతాలు రావడం లేదు. అదే విధంగా, వారి క్వార్టర్స్‌లో కరెంటు కూడా కట్ చేయడం జరిగింది. కార్మికుల పిల్లల పరీక్షలు దగ్గరకు రావడం వలన, వారు చదువుకునే పరిస్థితి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కార్మిక శాఖ మంత్రి గారు గానీ, పరిశ్రమల శాఖా మంత్రిగారు గానీ, వారి ఆధ్వర్యంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆంధ్ర సిమెంటు కంపెనీని వెంటనే తెరిపించి, కార్మికులకు జీతాలను ఇప్పించాలని కోరుతున్నాను. రెండవది, అంబుజా సిమెంట్స్, మూడు వేల యకరాలను రైతుల నుంచి సేకరించి, ఇప్పటి వరకు ఫ్యాక్టరీని నిర్మించలేదు. దాని వల్ల వెయ్యి మంది కార్మికులు, రైతులు రోడ్డున పడే

పరిస్థితి వచ్చింది. ఈ రెండు అంశాల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్.వెంకట్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సమాధానాన్ని పంపిస్తాము.

శ్రీమతి హెచ్. హేమలత (సత్యవేడు): అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో మా సత్యవేడు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. అంతే కాకుండా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ప్రజలు 50 శాతం నివసించే మండలం. అక్కడ ఈ మధ్య కురిసిన unusual rains వలన, సైక్లోన్స్ వలన ఎక్కువ రోడ్లు చాలా బ్యాడ్ కండిషన్‌లో ఉన్నాయి. మెయిన్ రోడ్డు నుండి చుట్టు ప్రక్కల గ్రామాలకు వెళ్లాలంటే ఎక్కడా కూడా వెళ్లే పరిస్థితి లేదు. మొన్న రచ్చబండ కార్యక్రమంలో ప్రతి గ్రామానికి వెళ్లాలన్నప్పుడు, గ్రామస్తులు మెయిన్ రోడ్డులోనే కూర్చొని, లోపలికి ఎంటర్ కాకూడదు, మా గ్రామాలకు వచ్చి చూసి, మాకు వాగ్దానం చేసిన తరువాతనే మీరు లోపలికి రావాలని కోరడం కూడా జరిగింది. ఆ మేరకు వెంటనే కలెక్టర్ గారికి సమాచారమిచ్చి, అందరికీ ఇన్ఫామ్ చేసి నేను రిక్విజిషన్ ఇచ్చి ఉన్నాను. దీని పై ప్రభుత్వం స్పందించి, వెంటనే అక్కడి రోడ్లన్నీ కూడా బాగు చేయడానికి సహాయం చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి సంబంధించిన సమాచారాన్ని అందించడం జరుగుతుంది.

ఉ. 11.20

శ్రీ కె. నారాయణరెడ్డి (మార్కాపురం): అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ఇది పది లక్షల మంది రైతులకు సంబంధించిన విషయం. దీన్ని గురించి గత సమావేశాలలో జీరో అవర్‌లో ప్రస్తావించడం జరిగింది. కానీ మా పరిస్థితి మాత్రం apply apply but no reply అనే విధంగా మా సమస్య ఈ జీరో అవర్‌లో వస్తున్నది. వాస్తవంగా పొగాకు రైతుల విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. పొగాకు రైతులకు గతంలో అకాల వర్షాల వల్ల గానీ లేదంటే ప్రకృతి వైపరీత్యాల వల్ల గానీ గిట్టుబాటు ధరలు రాక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సుమారు మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు పొగాకు రైతులు ఉత్పత్తులు నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే ఐటిసి లాంటి గుత్తేదారు సంస్థలను కూడా సిండికేట్ చేసి గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా ప్రయత్నం చేయకుండా వేలంపాట కేంద్రాలలో కేవలం పదకొండు వేలు, పన్నెండు వేల రూపాయలని చెప్పి వారికి గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా అణగదొక్కుతున్నారు. పొగాకు రైతులకు సుమారు రూ.13,500/- ఇస్తే గాని వారికి గిట్టుబాటు ధర లేని పరిస్థితి కాబట్టి హైబ్రిడ్ పొగాకు రూ.13, 500/- లో గ్రేడ్ పొగాకు రూ.8,500/- లకు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఐటిసి లాంటి గుత్తేదారు సంస్థల మీద ....................

MR.DEPUTY SPEAKER: There is no private companies names here. ప్రభుత్వం తరఫునుంచి మీరు సమాధానం చెప్పించుకోండి. Please do'not mention private companies names here.

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సమస్యను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి ద్వారా తీసుకున్న చర్యలు తెలియజేయడం జరుగుతుంది.

SMT.CHRISTINE LAZARUS: Thank you Sir. It is so good and thanks to you. This is in connection with grant in aid for the Christian schools. There is a G.O.No.37, Education of 27.02.2009. In that there is sanction of Rs.60/- per child in the Christian schools in the rural areas. It is very sad that this G.O is not implemented. In this connection, I would like to give also a petition received from Teachers of minority schools.

MR.DEPUTY SPEAKER: Madam, this is not petition time. This is Zero Hour. Please make quick mention.

SMT. CHRISTINE LAZARUS: It is very sad. This is the Petition from the very teachers who have not received their salaries. If the DEO is directed to implement the G.O it will be good and the teachers will also get their salaries.. Please see the G.O.No.37 is implemented.

MR.DEPUTY SPEAKER: Monday we will take it up during petitions' time.

డా.ఎస్.శైలజానాథ్ (శింగనమల)ః అధ్యక్షా, ఎమ్మెల్యే గారు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత సమాధానాన్ని త్వరలో వారికి పంపించడం జరుగుతుంది.

డా.ఎ.సురేష్ః అధ్యక్షా, ఇది మా నియోజక వర్గంలోని NREGS ప్రోగ్రాంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ అపాయింట్మెంట్లకు సంబంధించిన ప్రశ్న. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మనకందరికీ తెలిసిందే. దీనిని యూపీఏ ప్రభుత్వం వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిబడిన ఒక అత్యంత ప్రధానమైన ముఖ్యమైన పథకాలలో ఇదొకటి. మన గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి వంద రోజుల పరిపాలనలో అత్యంత విజయవంతమైన కార్యక్రమాలలో నిస్సందేహంగా రచ్చబండ కార్యక్రమమని చెప్పక తప్పదు. ఈ కార్యక్రమంలో కూడా NREGS ద్వారా చాలా ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో 100 రోజుల నుంచి 120 రోజులు అలాగే వంద రూపాయల నుంచి నూట ఇరవై రూపాయలు పెంచడం జరిగింది. కానీ వీటి అమలులో మాత్రం కొన్ని అవకతవకలు జరుగుతున్న మాట మాత్రం వాస్తవం. పర్యవేక్షక లోపం వల్లనే ఈ అవకతవకలు జరుగుతున్నాయని రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన అర్జీల ద్వారా మనకు తెలుస్తున్నది. ముఖ్యంగా appointment of field assitsants అనేది ముఖ్యమైన ఐటమ్. పుల్లల చెరువు పంచాయతీలో, పెదకొండపాలెం మండలంలో ఇటువంటి పరిస్థితి నెలకొన్నది. ఇక్కడ హాబిటేషన్ ప్రాతిపదిక మీద ఒక్కరే ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు. Number of job cards చూసుకుంటే more than 1500 to 2000 job cards ఉన్నా కూడా ఒక్కరే ఫీల్డ్ అసిస్టెంట్ ఇంత మందిని కంట్రోల్ చేసి వివిధ ప్రాంతాలలో వీటిని పర్యవేక్షించడం చాలా ఇబ్బందిగా ఉన్నది. దయచేసి ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను more than 1500 to 2000 job cards ఉన్నచోట more than one field assistant ను అపాయింట్ చేయవలసిందిగా మీ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (మహిళాభ్యుదయ, శిశు సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి ద్వారా సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం): అధ్యక్షా, రాష్ట్రంలో వేలాది మంది పారిశుధ్య కార్మికులు మునిసిపాలిటీలలో, కార్పోరేషన్‌లలో పని చేస్తున్నారు. చాలా మంది మహిళా పారిశుధ్య కార్మికులు రాత్రిపూట కూడా పని చేస్తుంటే నేను చూశాను, నాకు చాలా బాధ అనిపించింది. వారి ప్రొటెక్షన్ గురించి పక్కకు పెట్టినా వారి జీతాలు చూస్తే చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. మన ప్రభుత్వం వారికి రూ.6,400/- ఇస్తున్నారు కానీ మధ్యవర్తులు వారికి చాలా తక్కువ జీతం ఇస్తున్నారని తెలిసింది. మునిసిపల్ శాఖా మాత్యులు దీని మీద గట్టి చర్యలు తీసుకోవాలి. అదే విధంగా NGOS పేరు మీద ఎవరైతే తీసుకుంటున్నారో వారు ఈ పారిశుధ్య కార్మికులందరికీ బ్యాంకు అకౌంట్లు ఓపెన్ చేసి ట్రాన్స్‌పరెంట్‌గా ఉండేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: It is a very important one.

డా.ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గార్కి చెప్పి సమాధానం పంపిస్తాము.

MR.DEPUTY SPEAKER: The House is adjourned for Tea for 10 minutes.

(At 11.26 A.M the House was adjourned for 10 minutes for Tea)

ఉ. 11.50.

(తేనేటి విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.11.50 ని.లకు సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. DEPUTY SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

## శాసన సభ పంపిన ధన్యవాద తీర్మానం అందినట్లు గవర్నరు గారి నుంచి సందేశం గురించి

I am to announce to the House that I have received the following Message from His Excellency Governor.

> "Please refer to your D.O. Letter dated 23.02.2011. I acknowledge the receipt of the Motion of Thanks from the Andhra Pradesh Legislative Assembly."

This is addressed to the Deputy Speaker signed by His Excellency Governor of Andhra Pradesh.

(ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన కొందరు సభ్యులు, సర్వ శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు, పల్లె రఘునాథ రెడ్డి, పి. అబ్దుల్ ఘని, ఎ. వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి, శ్రీమతి హెచ్. హేమలత తదితరులు ప్లకార్డులు చేతబూని "రక్తసిక్తమైన కాకరాపల్లిని కాపాడాలి, ఘటనలో చనిపోయిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ వెల్‌లోకి ప్రవేశించారు).

MR. DEPUTY SPEAKER: Please go back to your respective seats. ఒక నిమిషం ఉండండి. Yes..... Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ప్రొద్దున ఈ చర్చ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా మొన్న సభలో హోం శాఖామాత్యులు సమాధానం చెప్పే తరుణంలో హౌస్ ఎడ్జర్న్ కావడం వల్ల పూర్తి స్థాయిలో సమాధానాన్ని టేబుల్ చేయడం జరిగింది. మీరు అనుమతిస్తే, సమయమిస్తే తప్పకుండా హోం శాఖామాత్యుల

వారు సభకు వివరించేందుకు రెడీగా ఉన్నారు. మరొకసారి, ప్రొసీజర్ మేరకు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి మీరు అనుమతించే దాని ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుంది.

## 2011-2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR HOUSING): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2302,05,56,000/- under Demand No. XVIII (18) – Housing."

SRI P. SATYANARAYANA (MINISTER FOR SOCIAL WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2357,70,89,000/- under Demand No. XXI (21) – Social Welfare."

SRI P. BALA RAJU (MINISTER FOR TRIBAL WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1230,09,68,000/- under Demand No. XXII (22) – Tribal Welfare."

SRI B. SARAIAH (MINISTER FOR BACKWARD CLASSES WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2104,07,76,000/- under Demand No. XXIII (23) – Backward Classes Welfare."

SRI SYED MOHAMMAD AHMADULLAH (MINISTER FOR MINORITY WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 300,87,23,000/- under Demand No. XXIV (24) – Minority Welfare."

SMT. V. SUNITA LAKSHMA REDDY (MINISTER FOR IKP, PENSIONS, SHGs WOMAN DEVELOPMENT,CHILD WELFARE AND DISABLED WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1948,41,38,000/- under Demand No. XXV (25) – Woman, Child and Disabled Welfare."

MR. DEPUTY SPEAKER: Demands moved. Cut Motion Nos. 1 to 188 are deemed to have been moved. (అనుబంధం - 1)

## సభా కార్యక్రమం

### కాకరాపల్లి సంఘటనపై చర్చకు అనుమతి గురించి (కొనసాగింపు)

(హోం మినిస్టర్ గారి స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ పెట్టండి సార్ అంటూ తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు వెల్‌లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక నిమిషం మీరు మీ సీట్లల్లోకి వెళ్లండి. Let me clarify to you. Let me speak. Let me clarify to you. Please go back to your seats.

(ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు తమ స్థానాల్లోకి వెళ్లారు).

మీ కోరిక మేరకు, I have once again requested the Minister for Legislative Affairs to have a word to the Minister for Home and the Government is willing to table the Statement once again. The Minister for Home will now complete her statement on the Kakarapally incident. Thereafter I will give you opportunity if you want any clarification. That is the standard procedures that we are following in this House.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: సార్, మా సబ్‌మిషన్ కూడా ఉంది.

MR. DEPUTY SPEAKER: Yes, tell me.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: సార్, మేము ఆ రోజు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం ఎందుకంటే అక్కడ అంత ఇన్సిడెంట్ జరిగి, ప్రజల యొక్క ఆస్తులు దగ్ధమైపోయి, ముగ్గురు చనిపోయిన సందర్భంలో ప్రభుత్వం ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను కన్సిడర్ చేయమని మిమ్మల్ని అడిగాం. సభలో హోం శాఖామాత్యులు గారు స్టేట్‌మెంట్‌ను ఇచ్చారు. మేమడిగేదేమిటంటే, దీని మీద ఒక సమగ్రమైన చర్చ జరగాల్సినటువంటి అవసరముంది. ఎందుకంటే, ఇది ఏదో మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు మమ్మల్ని మా యొక్క భావాల్ని చెప్పే స్వేచ్ఛ గానీ, సంఘటన మీద సమగ్రమైన చర్చ జరగాల్సినటువంటి అవసరముంది. ఆ ప్రాంతం యొక్క ప్రజానీకం భయాందోళనతో ఉన్నారు. పోలీస్ యంత్రాంగం గానీ, పోలీసులు గానీ అక్కడ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక నిమిషం నరేంద్ర కుమార్ గారు. కూర్చోండి. Let me, I will clarify. Narendra Kumar garu, for any item that you want to be listed in Agenda, a decision has to be taken in the B.A.C. However if a Member feels that a particular issue is very important, it has to come up for Short Discussion. You come in a different form. It can't go by way of a Statement. మీరు అనే ఇవే మాటలు మీరు సందర్భాన్ని బట్టి ఉపయోగించుకోండి మీరు. హోం మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు అవకాశాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: మాకు మాట్లాడే అవకాశం ఇచ్చి అప్పుడు హౌస్‌ను ఎడ్జర్న్ చేయండి సార్. అంతవరకు ఎడ్జర్న్ చేయొద్దు.

MR. DEPUTY SPEAKER: O.K. Yes. Minister for Home.

## శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, కాకరాపల్లి గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల సంఘటనపై హోం శాఖ మంత్రి గారి వివరణ మరియు చర్చ

శ్రీమతి సబితా రెడ్డి: శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, కాకరాపల్లి గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తరపున విచారం వ్యక్తం చేస్తున్నాను అధ్యక్షా.

"శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, కాకరాపల్లి గ్రామంలో 28.2.2011 తేదీనాడు సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో పోలీసు కాల్పుల సంఘటన జరిగింది. ఇందులో ఇద్దరు ఆందోళనకారులు మరణించారు. ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. పది మంది పోలీసులు కూడా గాయపడ్డారు. ఈస్ట్ కోస్ట్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం, కాకరాపల్లి గ్రామంలో 2640 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును నెలకొల్పడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవసరమైన అనుమతులను పొందడం జరిగింది. పవర్ ప్లాంట్‌ను వారి ప్రాంతంలో నెలకొల్పడానికి వ్యతిరేకంగా హెచ్.ఎన్.పేట, ఆకాశలకవరం, గోద్లాం, అట్లవరం, హెచ్.టి.పేట, వడ్డితాండ్ర గ్రామస్థులు స్వల్ప నిరసనలు తెలిపారు. ఇది సోంపేట సంఘటన తరువాత తీవ్రతరం అయింది. హింసాత్మక కార్యకలాపాలు జరిగిన దృష్ట్యా 2009 నుండి ఆందోళనకారులపై కొన్ని కేసులను కూడా నమోదు చేయడం జరిగింది.

కొన్ని నెలల క్రితం, గ్రామస్థులు ప్లాంటుకు వెళ్లే రెండు రోడ్లను మూసివేశారు. 17-2-2011 తేదీన గ్రామస్థులు కర్రలు, ఐరన్ రాడ్లు, గునపాలు, పారలు పట్టుకొని పవర్ ప్లాంట్‌కు గల అన్ని దారులను మూసివేయడానికి వీలుగా వున్న ఏకైక ఇతర మార్గాన్ని త్రవ్వి వేశారు. టెక్కలి ఆర్.డి.ఓ. వారిని సముదాయించడానికి ఆ ప్రదేశానికి వెళ్లినపుడు, వారు ఆయనను దూషించి, అతనిపై దాడి చేయడమేగాక అతన వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. ఆ రోజు కూడా ఆందోళనకారులపై ఒక కేసును నమోదు చేయడమయింది.

పవర్ ప్లాంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను ప్రజలు మూసివేసి, ఆందోళనకారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నందున, పోలీసులు, పోలీసు చట్టంలోని 30వ సెక్షన్ విధించారు. నేర శిక్షాస్మృతిలోని 144 సెక్షన్ ఉత్తరువులను కూడా జారీ చేశారు.

పరిస్థితులు ఆ విధంగా ఉండగా, ప్రాజెక్టు వద్ద పనులను ప్రారంభించడానికి పోలీసుల ద్వారా రక్షణను సమకూర్చి, శాంతి భద్రతలను కాపాడాలని ఈస్ట్ కోస్ట్ పవర్ ప్లాంట్ లేఖను శ్రీకాకుళం జిల్లా కలెక్టరు గారు జిల్లా పోలీస్ సూపరింటెండెంటు వారికి పంపారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని ప్రజలకు నచ్చజెప్పడానికి పోలీసులు ప్రయత్నించారు. 25-02-2011 తేదీన, పోలీసులు రోడ్డు దిగ్బంధాలను తొలగిస్తున్నపుడు వారిని వడ్డితాండ్ర గ్రామస్థులు కర్రలు, రాడ్లు, కారంపొడితో దాడిచేసి వారిపై రాళ్లను రువ్వడాన్ని ప్రారంభించారు. బాష్పవాయువు, రబ్బరు గోళీలను ఉపయోగిస్తూ పోలీసులు గుంపును చెదరగొట్టారు. పరిస్థితిని అదుపు చేయడానికి లాఠీ చార్జీని కూడా చేయడం జరిగింది. ఈ సంఘటనలో తొమ్మిది మంది ఆందోళనకారులు, ఎనిమిది మంది పోలీసులు గాయపడ్డారు. ఈస్ట్ కోస్ట్ పవర్ ప్లాంట్ యాజమాన్యం పైన, పోలీసుల పైన దాడి చేయాలని చాలా మంది నాయకులు గ్రామస్థులను ప్రేరేపించారు. పరిస్థితి ఆ రోజు ఉద్రిక్తంగా మారింది.

27-2-2011 తేదీన, ప్లాంట్ స్థలం సమీపంలోని పికెట్లను పోలీసులు ఉపసంహరించుకొన్నారు. 28-2-2011 తేదీన హింసాత్మక కార్యకలాపాలలో పాల్గొనాలనే ఉద్దేశంతో వివిధ గ్రామాల నుండి హెచ్.ఎన్.పేట,

వడ్డితాండ్ర కూడలిలో ప్రజలు గుమిగుడారని సమాచారం అందిన వెంటనే, శ్రీకాకుళం జిల్లా పోలీసు సూపరింటెండెంటు, విశాఖపట్నం రేంజ్ పోలీస్ డి.ఐ.జి.లు ఏవేని అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, హెచ్.ఎన్.పేట వద్ద పికెట్‌ను పటిష్టపరచాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో, హెచ్.ఎన్. పేట వద్ద వందల మంది ఆందోళనకారులు కర్రలు, ఐరన్‌రాడ్లతో గుమిగూడి పోలీసులను చుట్టుముట్టారు. వారు శ్రీకాకుళం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు జీపును తగులబెట్టి, సంతబొమ్మాళి పోలీసు ఎస్.ఐ. వాహనానికి నష్టం కలుగజేశారు. పోలీసులు గుంపును వెళ్లిపోవలసిందిగా హెచ్చరించినప్పటికి అది నిష్ఫలమయింది.

దాదాపు 200 మంది వ్యక్తుల గుంపు పోలీసులపై రాళ్లు రువ్వడం ప్రారంభించింది. ఆ ప్రాంతానికి సమీపంలో వేచివున్న మరో 500 మంది గుంపు కూడా రాళ్లు రువ్వినప్పటికి, పోలీసులకు తగలకపోతుండడంతో ఆందోళనకారులు పోలీసులకు చాలా దగ్గరగా రావడం ప్రారంభించారు. ప్రమాదకర గుంపును చూసిన పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. గుంపుపై ప్లాస్టిక్ గోళీలను కాల్చారు. ఇది కూడా గుంపును నివారించలేకపోయింది. ఆ తర్వాత గుంపును చెదరగొట్టడానికి పోలీసులు రబ్బరు బుల్లెట్లను కాల్చారు. కాల్పులలో, ఆకాశలకవరంకు చెందిన శ్రీ జీరు నాగేశ్వరరావు సంఘటనా స్థలంలోనే చనిపోగా, శిరపువారి పేటకు చెందిన శ్రీ శిరపు యెర్రయ్య ముంజేటిపై గాయమై అతని ఇంటిలో చనిపోయాడు. వీరిద్దరూ రెడ్డిక కులానికి చెందినవారు. ఐదుగురు ఆందోళనకారులు, పది మంది పోలీసులు కూడా గాయపడ్డారు. గాయపడిన వారిని టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించడమయింది.

పై సంఘటనలో, పోలీసులు 34 ప్లాస్టిక్ గోళీలను, 17 రబ్బరు బుల్లెట్లను కాల్చారు. శ్రీకాకుళం పోలీసు సూపరింటెండెంటు, విశాఖపట్నం రేంజ్ పోలీసు డి.ఐ.జి.లు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది".

మ.12.00

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : అధ్యక్షా, హోమ్ శాఖామాత్యుల స్టేట్‌మెంట్ చాలా బాధాకరంగా ఉంది. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా, ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నామా అని ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. హోమ్ శాఖామాత్యుల స్టేట్‌మెంట్ ప్రకారంగా, జిల్లా యంత్రాంగానికి కంపెనీ వారు లేఖ వ్రాసినట్లు పోలీసులు అక్కడ చర్చల ద్వారా పరిష్కారం చేసుకొన్నట్లు స్టేట్‌మెంట్‌లో ఉంది. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజానీకం ఈ ప్లాంట్‌కి వ్యతిరేకంగా దాదాపు కాకరాపల్లిలో 195 రోజుల నుండి రిలే నిరాహారదీక్షను అక్కడి రైతులు, మత్స్యకారులు చేస్తున్నారు. వడ్డితాండ్రలో 150 రోజుల నుండి రిలే నిరాహారదీక్షలు, హనుమంతునాయుడు పేటలో 35 రోజుల నుండి రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు.

జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని అక్కడున్న ప్రజలతో చర్చలు జరిపి సామరస్య పరిష్కారం చేసే ప్రయత్నం ఏ మేరకు చేసారు? ఎంత బాధాకరమంటే ఈ ప్లాంట్‌కి వ్యతిరేకంగా అక్కడి ప్రజలు నిరసనలు వ్యకం చేస్తూ ఉంటే, పోలీసులు రిలే నిరాహార దీక్షా శిబిరాలను ధ్వంసం చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఈ విషయాలన్నీ ఆ ప్రాంతం వారంతా చెబుతూ ఉంటే బాధ కలుగుతోంది. ఆందోళనలో అక్కడి ప్రజలంతా ఉన్నారు. దాదాపు 2,000 మంది పోలీసుల మోహరింపుతో ఆ ప్రాంతాన్ని అంతా చుట్టిముట్టి

ఉండడం, గ్రామాల చుట్టూ కంచె వేసి ఎవరూ ఆ ప్రాంతానికి వెళ్లకుండా అనుమతిని ఇవ్వకుండా చేస్తున్నారు. గ్రామ ప్రజలంతా ఎంతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ఎవరి పక్షం నిలబడాలి. వందల, కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టారని ఒక ప్రైవేట్ ప్లాంట్‌కి అండగా, ఆ యాజమాన్య ఆస్తులను నిలబెడతారా? లేనట్లయితే, హక్కుల కోసం పోరాడుతున్న సామాన్య ప్రజలకు అండగా నిలబడతారా? తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, పేద ప్రజలు తమ వ్యతిరేకాన్ని వ్యక్తం చేస్తే, పోలీసు యంత్రాంగం ద్వారా వారిని అణచివేసి ప్లాస్టిక్ బుల్లెట్లు, రబ్బరు బుల్లెట్లు వాడుతున్నారని చెబుతున్నారు. ఇద్దరు అమాయక ప్రజలు చనిపోతే వారి శవాల మీద ఫ్యాక్టరీకి అనుమతిని ఇస్తారా? ఇది ప్రజాస్వామ ప్రభుత్వమా? మానవత్వం ఉన్న ప్రభుత్వమా? ఇటువంటి పరిస్థితిలో అక్కడున్న ప్రజలు వారి ఆవేదనను, ఆందోళనను తెలియచేసి వారికి ఉన్న ఆస్తులను పోగొట్టుకోకుండా ఉండాలనే భయందోళనతో ఉన్నప్పుడు, ప్రభుత్వం ముందుకు వచ్చి వారి ఆందోళనను అర్థం చేసుకొని పరిష్కారం చేయవలసిన బాధ్యత ఉంది. ఇద్దరి అమాయక ప్రాణాలను బలి తీసుకొన్నది. అక్కడ దహనకాండకు ప్రభుత్వమే కారణం.

మంత్రి గారు మాట్లాడుతూ, చక్కగా చెప్పారు. మేము ప్లాస్టిక్ బుల్లెట్లు, రబ్బరు బుల్లెట్లు ఉపయోగించామని తెలిపారు. ఇది ఎంత బాధాకరమంటే, పండించిన పంట తగులబడింది. పేదవారి ఇళ్లు తగులబడ్డాయి. వాటి గురించి హోమ్ శాఖామాత్యులు ఒక్క మాట కూడా స్టేట్‌మెంట్‌లో చెప్పలేదు. దీనినిబట్టి చూస్తే ఈ ప్రభుత్వ విధానం ఏ విధంగా ఉందో తెలుస్తుంది. ఆరుగాలం కష్టపడి వారు సాగు చేసుకొని పండించిన పంట పోలీసులు వేసిన బాంబుల పొగ వల్ల కాలిపోయిందని పేపర్లలో వచ్చింది. కనీసం వాటి గురించి ప్రశ్నించారా? వాస్తవాలు ఎందుకు దాచిపెడుతున్నారో తెలియడం లేదు. ఇందులో ఉన్న పెద్దలు ఎవరు? ఒక ఫ్యాక్టరీని కాపాడడానికి, కొంత మంది పెట్టుబడిదార్లను కాపాడడానికి చూస్తున్నారు. ఎవరెవరు ఇన్వెస్ట్‌మెంట్ చేసారు? ఇన్ని వేల ఎకరాలకు అనుమతిని ఎవరు ఇచ్చారు? ఎవరెవరు పెట్టుబడి పెట్టారు?

(అంతరాయం )

ఎవరయినా కానివ్వండి. ప్రభుత్వం వారిది. ప్రజలకు అండగా ఉంటూ, వాస్తవాలను తెలపవలసినదిపోయి దహనకాండను సృష్టించారు. ప్రాణాలు పోతూ ఉంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా ఉండడం ఎంతవరకూ సమంజసం? ఈ రోజు ఎంత దురదృష్టం అంటే, కంపెనీ పెద్ద పెద్ద అడ్వైర్‌టైజ్‌మెంట్లు ఇస్తున్నది. మేము ఎక్కడా కూడా అనుమతులను దాటలేదు. నియమ నిబంధనలకు లోబడి చేసామనీ, రోజూవారీ అడ్వైర్‌టైజ్‌మెంట్లు వస్తున్నాయి. అక్కడి పేదవారు తరతరాలుగా ఉన్నవారు తమ భూములు కోల్పోతున్నామనీ, తమ మనుగడ పోతోందని రోజుల తరబడి ఆందోళన చేస్తూ ఉంటే, ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టలేదు.

ఈ రోజు కంపెనీకి ఎంత ధైర్యం ఉంటే, అంతంత పెద్దగా అడ్వైర్‌టైజ్‌మెంట్లు ఇస్తుందా? వారి వద్ద కోట్లాది రూపాయలు ఉన్నాయి, ఈనాడు ఆ విధంగా అడ్వైర్‌టైజ్‌మెంట్లు ఇస్తున్నారు. ఈ రోజు ఏమీ చేయలేదని చెప్పే పరిస్థితి ఉంటే, ఆ గ్రామంలో ఉండే పేదవారికి అండగా ప్రభుత్వం ఉండాలి. ఆ బాధ్యత ప్రభుత్వానిదా, కాదా? మాట్లాడితే అభివృద్ధి అంటారు. ఈ రోజు అక్కడున్న ప్రజలు ఇబ్బందులున్నాయని

చెబితే వారిని కాల్చివేసి ఆ శవాల మీద ఫ్యాక్టరీ కట్టడం అభివృద్ధి అంటారా? వారి ఆస్తులు తగులబడుతూ ఉంటే దానిని అభివృద్ధి అంటారా? ఇళ్లు తగులబడుతూ ఉంటే దానిని అభివృద్ధి అంటారా? ఎవరి కోసం అభివృద్ధి? ప్రజల కోసం ఉపయోగపడవలసిన అవసరం ప్రభుత్వానికి లేదా? పోలీసుల ద్వారా దహనకాండను సృష్టించారు. అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం ఎంతవరకూ సమంజసం? ఎంతవరకూ ఇది ప్రజాస్వామ్యంలో మంచిదని అడుగుతున్నాను.

ఈ ప్రభుత్వంలో ఎవరి ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం నడవాలి? అక్కడ దహనకాండను సృష్టించారు. ఈ కంపెనీలో ఉన్న పెట్టుబడిదారులు ఎవరో తెలియచేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, అటీనా వెంచర్స్ లిమిటెడ్ కంపెనీ ఉంది. 2006వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం దానికి అనుమతిని ఇచ్చినప్పుడు దానిలో స్టైన్ హైడ్రో కంపెనీ వారికి 25 శాతం వరకూ ఉందని చెబుతున్నారు.

మ.12.10

దీంట్లో స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి అల్లుడు, తమ్ముడికి వాటాలు ఉన్నాయని చెపుతున్న నేపథ్యం కూడా ఉంది.

(అంతరాయం)

ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఈ రోజు అధికారాన్ని అడ్డం పెట్టుకొని, పేద ప్రజల మీద స్వారీ చేస్తుంటే ఊరుకొనే సమస్యే లేదని మేము హెచ్చరిస్తున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు క్లారిఫికేషన్ అడగండి.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్ : ఇది చాలా ముఖ్యమైన సమస్య. అక్కడ అమాయకులైన ప్రజల ప్రాణాలు పోయాయి. ఆ జిల్లాలో ఇది రెండవ సంఘటన. సోంపేటలో అమాయకులైన ప్రజల ప్రాణాలు పోయాయి. ఈ సంఘటన ప్రభుత్వం కళ్ల ముందు ఉదాహరణగా ఉన్నప్పటికీ, తొందరపడి పోలీసులను అక్కడకు పంపాల్సిన అవసరమేం వచ్చిందని నేను అడుగుతున్నాను. గత సంఘటన నేపథ్యంలో సంయమనంతో ఉండాల్సిన ప్రభుత్వం, ఒక ప్రైవేటు యాజమాన్యం నుండి లేఖ వచ్చిందని చెప్పి వందల మంది పోలీసులను పంపించి నిర్బంధిస్తే, ఇది ఏ రకమైన ప్రజాస్వామ్యం? ఏ రకమైన ప్రభుత్వం అని అడుగుతున్నాను. డిసెంబరు నెలలో సోంపేటలో ఉద్యమం జరిగితే, పోలీసుల ఫైరింగ్‌లో అక్కడి ప్రజలు చనిపోయారు. ఈ సంఘటను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎంత సంయమనంతో ఉండాలి అధ్యక్షా. నేడు సంఘటన జరిగిన ప్రాంతం కూడా సోంపేట ప్రక్క ప్రాంతమే అని అన్నారు. సోంపేట సంఘటన తరువాత ఉద్యమం తీవ్రత ఎక్కువగా మారిందని హోం మంత్రి గారు చెపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎందుకు సంయమనాన్ని పాటించలేదు? ఎందుకు పోలీసు యంత్రాంగాన్ని పెట్టి అణచి వేయాలని ప్రయత్నం చేసిందో చెప్పాల్సిన అవసరం ఉంది. ఒక క్యాబినెట్ మంత్రి గారు కూడా అక్కడకి వెళ్లినట్లు మేము చూశాం. ఆ ప్లాంట్ వారు రూ.1500 కోట్లు ఖర్చు చేసినట్లు పెద్ద పెద్ద అడ్వర్టైజ్‌మెంట్స్ ఇస్తున్నారు. కానీ దాంట్లో రెండు వందల కోట్ల కంటే కూడా ఖర్చు కాలేదు. మిగతా సొమ్ము ఎటు పోయిందోనని క్యాబినెట్ సహచరులే మాట్లాడే పరిస్థితి వచ్చింది అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు స్టేట్‌మెంట్ పైన క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీడి. నరేంద్రకుమార్ : ఇవన్నీ కూడా వాటికి సంబంధించిన అంశాలే. ప్రభుత్వ పనితీరు గురించి చెప్పాల్సి ఉంది. హోం మంత్రి గారు మాట్లాడుతూ, ఇక్కడి ప్రజలు రెచ్చకొట్టబడ్డారని, ఆందోళనకు వెళ్లారని అంటే... మరి బయట మా ప్రభుత్వమే తప్పు చేసిందని కొంత మంది మాట్లాడే పరిస్థితీ ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది. ప్రభుత్వం యొక్క విధానమేంటని అడుగుతున్నాను. ఆ ప్రాంతంలో ఇంతకు ముందు ఒక సంఘటన జరిగినప్పుడు, సంయమనం పాటించాల్సిన యంత్రాంగం సంయమనాన్ని పాటించకుండా పోలీసులను రెచ్చగొట్టారు. పోలీసులను అక్కడకు పంపించి దానికి బాధ్యులైన అధికారులపై చర్యలు మీరు తీసుకొంటారా? లేదా? తెలియజేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

పోలీసుల చర్యల వల్ల ఇళ్లు కోల్పోయి, నడి రోడ్డున ఉన్న కుటుంబాలను ఆదుకొంటారా? లేదా చెప్పాలి. ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉంది. వరి కుప్పలు తగలబడి నష్టపోయిన కుటుంబాల వారికి నష్ట పరిహారం ఇవ్వాలి. కాల్పుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉంది. గాయపడిన వారికి ఐదు లక్షల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. ఇప్పుడు జరుగుతున్న విషయాలు కానీ, సభలో మంత్రులు చెపుతున్న విషయాలు గానీ, బయట మాట్లాడుతున్న విషయాలను చూస్తుంటే, దీంట్లో పెద్ద పెద్ద వారి పాత్ర ఉందన్న విషయం స్పష్టమౌతోంది. ఉన్నత పదవుల్లో ఉన్న వారి పాత్ర కూడా ఉంది. వైజాగ్‌లో ఉండి నడిపించారనేది కూడా ప్రజల్లో ఉంది. కాబట్టి, ఈ విషయంలో జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అక్కడ ఉన్న ప్రజల పట్ల కరుణ చూపించాల్సిందిగా నేను హోం మంత్రి గార్ని కోరుతున్నాను. అక్కడున్న పోలీసు బలగాల్ని వెంటనే ఉపసంహరించండి. అమాయకులైన రైతుల పైన, మత్స్యకారులపైన ఆందోళన కారులన్న పేరుతో ఏవైతే కేసులు పెట్టారో, వాటన్నిటినీ ప్రభుత్వం బేషరతుగా విత్‌డ్రా చేసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నాం.

(అంతరాయం)

అధికారంలో ఉన్నందున వారికి కొన్ని మాటలు వినపడవు సార్. మత్తు కమ్మేసింది. కొన్ని కనపడవు, కొన్ని వినపడవు. ఈ రోజు ప్రజలపై పెట్టిన కేసులను బేషరతుగా విత్‌డ్రా చేసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నాం. పోలీసు బలగాల్ని వెంటనే వెనక్కి పిలిపించాలి. ఈ సంఘటనకు బాధ్యులైన అధికారులందరిపైనా చర్యలు తీసుకోవాలి. ఈ రోజు ప్రజల్లో ఉన్న భయాందోళనలను నివృత్తి చేయడానికి వెంటనే ఈ ప్లాంట్ పనులను నిలిపివేసి వాటి అనుమతులను పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను. అక్కడ ఉదయం ఫైరింగ్ జరిగిన నాటి సాయంత్రమే కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి గారు మాట్లాడారు. దీంట్లో ఉల్లంఘనలు ఉన్నాయని, వాటికి సంబంధించిన నివేదికను తెప్పించుకొని వాటిని రద్దు చేస్తామని ఆయన చెప్పారు. ఈ విధంగా కేంద్ర మంత్రి మాట్లాడుతుంటే, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడానికి గల కారణమేంటని ప్రశ్నిస్తున్నాను. కేంద్ర పర్యావరణ శాఖ కూడా ఉల్లంఘనలు జరిగాయని తెలిపిన నేపథ్యంలో అన్ని విషయాలు బయటకు రావాలంటే, జుడీషియల్ ఎంక్వైరీ ఏర్పాటే సరైనవ నిర్ణయం అని తెలియజేస్తున్నాను. అప్పుడే దీంట్లో ఉన్న అన్ని అంశాలు బయటకు వస్తాయి. బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యానందరావు : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, కాకరాపల్లి గ్రామంలో విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల గ్రామాల్లో ప్రశాంతమైన ప్రజా జీవితం పోయి, ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రావడం చాలా దురదృష్టకరం. ప్రాజెక్టులకు భూమి, నీరు తదితర సదుపాయాలను కల్పిస్తున్నాం. కానీ, ఆ ప్రాజెక్టుల వల్ల రాష్ట్రానికి ఏ విధమైన ప్రయోజనం చేకూర్చుకొంటున్నామనే విషయాన్ని మనం ప్రక్కన పెడితే, ఆ ప్రాంత ప్రజలకు ఏ రకంగా ఉపయోగ పడుతోంది, ఎందుకు అక్కడి ప్రజలు ఈ ప్రాజెక్టుని వ్యతిరేకిస్తున్నారు వంటి విషయాలపై ప్రత్యేకమైన దృష్టిని పెట్టాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ భూములు, తడి భూములు, చిత్తడి భూముల్లో ప్రాజెక్టుకి అనుమతి ఇవ్వడం జరిగింది. ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పడిన తరువాత, వారి పంటలకు, ఆస్థులకు సంబంధించి ఏర్పడే నష్టంతోబాటు ప్రజా జీవనానికి, వారి ఆరోగ్యానికి నష్టం వాటిల్లబోతుందన్న పరిణామాలను వారు దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. థర్మల్ ప్రాజెక్టుల విషయానికి వస్తే, బూడిద పెద్ద కారణంగా ప్రజలు తెలియజేస్తున్నారు. ప్రాజెక్టులు ఎక్కడైతే నిర్మిస్తున్నామో అక్కడ ప్రజలను ఒప్పించి వారి యొక్క అంగీకారాన్ని తీసుకొని ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనకు ప్రాజెక్టుల అవసరం ఉంది. అలాగే ప్రజలపై ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా ప్రజల అంగీకారంతో మనం ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకొంటే వాటి వల్ల ప్రయోజనం ఉంటుంది. ఏదో ప్రైవేటు మర్చెంట్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం, ఈ రకమైన పరిస్థితుల్లో ప్రజలలో భయాందోళనలు, తిరుగుబాటు వచ్చి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడేట్లు చేయడమన్నది కరెక్టు కాదు. గతంలో మనం సోంపేట సంఘటనను చూశాం. నేడు కాకరాపల్లి. 150 రోజులుగా అక్కడి ప్రజల్లో ఆందోళన ఉంది. శాంతియుతంగా ఆందోళనలు జరుగుతున్నాయి. వాటిని పరిష్కారించే దిశ గా ప్రభుత్వం కృషి చేసి ఉంటే ఏదైనా పరిష్కారం దొరికేదేమో అన్నది మా ఆలోచన. సామరస్యమైన పరిష్కారాన్ని మనం ఎందుకు చేసుకోలేకపోయాం? ఒకే జిల్లాలో, ఒకే ప్రాంతంలో గతంలో ముగ్గురు, నేడు ఇద్దరు చనిపోవడం అన్న విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ విషయమై ప్రభుత్వం దృష్టి పెట్టి, ప్రాజెక్టు విషయంలో పునః సమీక్షచేసి, అవసరమైతే తాత్కాలికంగా నిలుపుదల చేయాలి. ఈ రాష్ట్రంలో ఏవైతే అనుమతులు ఇచ్చామో వాటిని సమీక్షించుకోవాలి. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే దగ్గర ప్రజల యొక్క అంగీకారాన్ని తీసుకోవాలి. ఈవ్యవహారంలో పునః సమీక్షించి తదుపరి నిర్ణయం తీసుకోవడం ఎంతైనా సముచితం.

మ.12.20

కేంద్ర ప్రభుత్వం కూడా ఈ కారణాల మీద నిలుపుదల చేసినట్లు వారు చెప్పడం జరిగింది. దీని వెనుక పెద్దలు ఎవరున్నారు? వారున్నారా వీరున్నారా అని కాదు. అక్కడకు ప్రధాన ప్రతిపక్ష నాయకులు వెళ్లినప్పుడు కూడా బాధితులు అక్కడ దీని వెనుక వున్న పెద్దలు ఎవరున్నారో, ఎవరి ఒత్తిళ్లున్నాయో చెబుతున్నారు. దీనికి కారణాలు ఎవరైనా సరే, అసలు ఈ సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? మనం దీనిని ఎందుకు అరికట్టలేకపోతున్నామో గుర్తించాలి. ప్రజాభిప్రాయానికి విలువిచ్చి ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకునే పరిస్థితికి మనం ఎందుకు వెళ్లలేకపోతున్నామో ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. దీనికి కారకులు ఎవరు? ఎందుకు యింత ఉద్రిక్తపరిస్థితి వచ్చే అవకాశం కలిగింది? ఆ విధంగా ప్రజలలో ఆందోళన కలిగి, తిరుగుబాటు వచ్చి , ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఎందుకు వచ్చాయో విచారణ జరిపించాలి.

ఈ నాటి ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, సోంపేట కానీయండి, కాకరపల్లి కానీయండి, భవిష్యత్తులో యింకా యిలాంటి ఆందోళనలు వచ్చే పరిస్థితులు అవుపిస్తున్నాయి. కాబట్టి యింకా అలాంటివి రాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తతో నిర్ణయాలు తీసుకోవాల్సి వుంది. ప్రస్తుత పరిస్థితులకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనలో చనిపోయిన వారి కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం ఫండ్ యివ్వాలి. గాయపడిన వారికి రూ. 5 లక్షల నష్ట పరిహారం ఫండ్ యివ్వాలి. శాంతియుతమైన పరిస్థితులు, వాతావరణం ఏర్పడేలా చూడాలి. వ్యవసాయానికి సంబంధించిన కూలీలకు నష్టం జరగకుండా, వ్యవసాయ భూములు పాడుకాకుండా, నిరుపయోగమైన భూములలో యిటువంటి ప్రాజెక్టులను యితర దేశాలలో కడుతున్నారు. ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయంలో ప్రజాభిప్రాయానికి ఎక్కువ విలువ యిచ్చి, ఆయా ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు చేకూరే విధంగా, ఈ నాడు రాష్ట్రానికి ప్రాజెక్టులకు, దాని ప్రయోజనానికి, ప్రజల ప్రయోజనాలకు కనీసం విద్యుత్తును అయినా యివ్వాలి. మనం అన్ని రకాల అనుమతులను యిస్తున్నాం, వనరులు యిస్తున్నాం. కాని కరెంటు విషయంలో బయట వారికి ఎంత రేటుకు అమ్ముతున్నారో అదే రేటుకు మన రాష్ట్ర ప్రభుత్వం కొనుక్కునే పరిస్థితిలో నేడు వుందని తెలియజేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా , వ్యవసాయ భూములను కోల్పోవడం ద్వారా ప్రజలకు అనేక రకాల యిబ్బందులు కలుగుతున్నప్పుడు, వీటిని ప్రోత్సహించడం సమంజసం కాదు. దీని వల్ల మన రాష్ట్రానికి, ప్రజలకు ఏ విధమైన ప్రయోజనాన్ని కలిగిస్తున్నామో ఒకసారి ఆలోచించాలి. దానికి తగినట్లుగా నిర్ణయాలను మనం తీసుకోవాలి. కాబట్టి ఈ ప్రాజెక్టును గురించి మరొకసారి పున: సమీక్షించాలని, ప్రజాభిప్రాయానికి విలువనిచ్చే దిశలో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను. ఈ కేసులు ఏవైతే వున్నాయో వాటిని రద్దు చేసి, ప్రజలలో ఒక శాంతియుత వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. రంగా రెడ్డి : అధ్యక్షా, కొన్ని నెలల నుంచి వందలాది మంది మత్స్య కార్మికులు, చిన్న రైతులు ''శ్రీకాకుళం జిల్లా కాకరాపల్లి థర్మల్ పవర్ ప్లాంట్ '' నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు. కారణం అక్కడ ఆ ప్లాంట్ నిర్మాణం జరిగినట్లైతే అక్కడ వారు ఖరీదు చేసిన భూములనే కాకుండా సుమారుగా మరో 40 వేల ఎకరాల భూములలో వున్నటువంటి రైతులకు, మత్స్య కార్మికులకు పూర్తిగా నష్టం జరుగుతుంది. పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుంది. అక్కడ వున్న వారికి జీవనం లేకుండా, ఉపాధి లేకుండా పోతుంది. కాబట్టి ఏ పరిస్థితుల్లోనూ అక్కడ ఈ పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదని రోజుల తరబడి, నెలల తరబడి వందలాది మత్స్య కార్మికులు, చిన్న రైతులు, వ్యవసాయదారులు వివిధ స్థాయిలలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. అలా వారు చేస్తూ వుంటే ప్రభుత్వం వారెందుకలా చేస్తున్నారనే విషయమై క్షుణ్ణంగా పరిశీలించాల్సి వుంది. సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో ఆలోచించాల్సి వుంది.

ప్రభుత్వం తరఫు నుంచి వారి సమస్యలను , యిబ్బందులను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. అలా చర్యలు తీసుకోవాల్సింది పోయి,ప్రభుత్వం ప్రజలు అంత పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నా కూడా ఊరుకోవడం మంచిది కాదు. ఈ సంఘటన జరిగిన తర్వాత పార్లమెంటులో కేంద్ర మంత్రి జయరాం రమేష్ గారు 1-3-2011 న ప్రకటన చేశారు. ఆయనే పర్యావరణ అనుమతులపై అనుమానం వ్యక్తం చేస్తూ , ''మేం ఆ అనుమతులన్నిటినీ క్యాన్సిల్ చేస్తున్నామని , అనుమతి యివ్వమని, '' చెప్పారు. అంటే అక్కడ నుండి అనుమతి రాకుండానే, వారి నుండి అమమతి యివ్వకుండానే యిక్కడ వారు ఆ ప్రాజెక్టు నిర్మాణం ఎలా చేపడతారు సార్?

అంటే సంఘటన జరిగిన తర్వాత, పోలీసు కాల్పులు జరిగిన తర్వాత, కాల్పులలో ఒకరిద్దరు చనిపోయిన తర్వాత అక్కడ ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి గాను పర్యావరణానికి సంబంధించిన అనుమతి యివ్వము అని చెప్పడం జరిగింది. అంటే కొంత మంది చనిపోయిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటారా? అయినా, వందలాది మంది మత్స్యకారులు, రైతులు ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ వుంటే ప్రభుత్వం బలవంతంగా, ఫోర్సుగా వందలాది మంది పోలీసులను అక్కడ రంగంలోకి దించి , అక్కడున్న వారితో ఘర్షణపడి, వారిపై రబ్బరు బుల్లెట్స్ ప్రయోగించడం, రబ్బరు గోలీలను ఉపయోగించడం ఏమిటండీ? అంటే రబ్బరు బుల్లెట్స్‌కు అంత పవర్ వుంటే, రబ్బరు బుల్లెట్స్‌తో మనుషులు చనిపోయేట్లుంటే వాటిని ప్రభుత్వం బ్యాన్ చేయాలి. నిజానికి మనుషులను భయపెట్టడానికి, కాల్పులలో మనుషులు చనిపోకుండా వుండటానికి వాటిని ప్రభుత్వ పరంగా పోలీసులు వాడతారు. కాని వాటి వల్లనే ఈ చనిపోవడం అన్నది జరుగుతోంది కాబట్టి వాటిని కూడా ఉపయోగించకుండా బ్యాన్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

నిజానికి యిప్పుడు అక్కడ జరిగిన సంఘటనను చూసినట్లైతే, అది ఎలా వుందంటే ఒక దేశం నుంచి యింకొక దేశం మీదకు దండయాత్ర చేసి , విచక్షణా రహితంగా ఏరకంగా చేస్తారో ఆ విధంగా లాఠీ చార్జ్ చేయడం, కాల్పులు జరపడం జరిగింది. తర్వాత అక్కడ కొన్ని ఇళ్లను కూల్చేశారు. కొన్ని ఇళ్లను కాల్చేశారు. గడ్డి వాములను కాల్చేశారు. సుమారు 150 ఇళ్లు మొత్తం బూడిదయిపోయాయి సార్. ఇదంతా ఏమిటి సార్? వాళ్లేమన్నా విదేశస్థులా? అక్కడ వారిపై దాడి చేసి, మానవత్వం లేకుండా విచక్షణా రహితంగా ప్రవర్తించడం ఏంటండీ? వారందరూ మనవారేనండీ. మనకు ఓటు వేసిన వారే. మనకు రోజూ జై కొడుతున్న వారే. మన వారే. మన పేదవారే. కాని ఆ రకంగా పెద్ద ఎత్తున పోలీసులను పంపించి, మానవత్వాన్ని మరచిపోయి , ఆ రకంగా ప్రైవేటు కంపెనీ మేనేజ్‌మెంట్ తరఫున పేదలను, మత్స్య కారులను, రైతులను పొట్టనపెట్టుకోవడం అన్నది దుర్మార్గమైన పద్ధతి తప్ప యింకోటి కాదు. అసలు ఎందుకు మీరు ఆ విధంగా అనుమతిచ్చారని ఈ రోజు ప్రజలు, మత్స్యకార్మికులు, పేద రైతులు ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. మరి వారికి ఈ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది?

మా నాయకత్వం కూడా అక్కడకు వెళ్లి చూసి రావడం జరిగింది. అక్కడ అంత తీవ్రంగా వున్నప్పుడు ప్రభుత్వం ఏ విధంగా టాకిల్ చేయాలి సార్? అసలే రాష్ట్రంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితి వచ్చి గందరగోళంగా వుంటున్న ఈ పరిస్థితులలో , ఉన్న సమస్యలకే పీక్కోలేక, సమస్యలను పరిష్కరించుకోలేని తలబాదుకుంటున్న ఈ పరిస్థితిలో వాటిని వదలి, వందలాది మంది పోలీసులను అక్కడకు పంపించి మీరు యింకా కొత్త సమస్యలను పెంచుకోవడమే అయింది తప్ప మరోటి కాదు. ఇది చాలా అన్యాయం సార్. అందుకే అక్కడ వందలాది మంది ప్రజలు అక్కడ పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరగకూడదని, అక్కడి వారికి కేవలం మూడు నాలుగు వేల ఎకరాలే కాదు 40 వేల ఎకరాల భూములకు అన్యాయం జరుగుతుందని ఆ ప్రాంతంలోని వారంతా వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి అక్కడ పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరపాలని ఏరకమైన అనుమతులు యిచ్చినా, దానిని అమలు జరపకుండా రద్దు చేయాలని మేం డిమాండు చేస్తున్నాం సార్.

తర్వాత, అక్కడ ఆ సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం యివ్వాలని డిమాండు చేస్తున్నాం. తీవ్రంగా గాయపడి వారికి రూ. 5 లక్షలను

యివ్వాలి. మామూలుగా గాయపడిన వారికి వారు పూర్తిగా కోలుకునే వరకూ ప్రభుత్వ పరంగా బాధ్యత తీసుకుని వాళ్లకు కావలసినటువంటి వైద్య సదుపాయం కల్పించాలి.

అలాగే అక్కడ 99 మంది మీద కేసులు బనాయించారు. 307 వంటి బలవంతమైనటువంటి సెక్షన్స్ పై కేసులు పెట్టారు. అది కూడా 99 మంది పేద వారి మీదే పెట్టారు. దయచేసి ఆ కేసులను మీరు ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను. అలాగే అక్కడ, ఇళ్లు, గడ్డి వాములు తగలబడ్డాయి. పశువులు తగలబడిపోయాయి. ఎవరెవరి ఇళ్లు, ఆస్తులు, గడ్డివాములు ధ్వంసం అయ్యాయో, ఈ విధంగా ఆస్తులు బూడిద అయ్యాయో, నష్టపోయారో వారందరికీ నష్టపరిహారం కూడా యిచ్చి తిరిగి వారు ఇళ్లు కట్టుకునేలాచేయాలి. సార్, వారు అడవి మనుషులు కాదుకదా? పశువులు కాదుకదా? వాళ్లు కూడా మనుషులు, వారికి కూడా జీవించే హక్కుంది. కాబట్టి వారికి కూడా ఇళ్లు కట్టించి, వారికి ఆ రకంగా నష్టపరిహారం చెల్లించాల్సిందిగా కోరుతున్నాను సార్.

మ.12.30

అదే విధంగా మొత్తం ఘటనపై న్యాయ విచారణ జరిపించవలసిన అవసరం వుంది. శ్రీకాకుళం, నెల్లూరు తదితర జిల్లాలలో ఈ రోజు మీరు విద్యుత్ ప్లాంట్లను నిర్మాణం చేయాలనుకుంటున్నారు కాబట్టి, ఈ మొత్తం విద్యుత్ ప్లాంట్లకు సంబంధించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాటన్నింటినీ రెవ్యూ చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే శ్రీకాకుళం, నెల్లూరు తదితర ప్రాంతాలలో రైతాంగం, పేద ప్రజానీకం వీటిని వ్యతిరేకిస్తున్నారు కాబట్టి వాటిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయండి. తర్వాత అక్కడ ఎవ్వరికీ నష్టం లేదు, ఎవ్వరికీ ఇబ్బంది లేదని మీరు చెప్పదలుచుకుంది చెప్పండి. అందరి అభిప్రాయాల మేరకు పవర్ ప్రాజెక్టులు నిర్మాణం చేయడానికి అనుమతులు ఇవ్వాలే తప్ప ఇంకొకటి కాదు. మీరు పట్టుదలకు పోకండి, ఈ రోజు మనకు ప్రజలు ముఖ్యం, రైతులు ముఖ్యం, పేదవాళ్లు ముఖ్యం, మత్స్యకారులు ముఖ్యం, ప్రభుత్వం అనవసరంగా చేసి అప్రతిష్టపాలు కావద్దు . మీరు ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలకు ఉపయోగపడేలా వుండాలే తప్ప మన ప్రజలకు మనమే అన్యాయం చేసే విధంగా, మన ప్రజలను మనమే చంపుకునే చర్యలకు మీరు పూనుకోవద్దు . మీరు చాలా తప్పు చేశారు, దీనిపై సమగ్రమైన న్యాయ విచారణ జరిపి, చనిపోయిన వాళ్లందరికీ న్యాయం జరిగే పద్ధతిలో ప్రభుత్వం బాధ్యత తీసుకుని ఆరకంగా వ్యవహరించాలని కోరుతున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, ఇది మామూలుగా ఈ సభలో అధికార పక్షానికి, ప్రతిపక్షాలకు మధ్య జరిగే వివాదంగా భావించకూడదు. దీని వెనకాల చాలా మౌలిక అంశాలు ఇమిడి వున్నాయి. ప్రభుత్వాన్ని చాలా నిండు మనసుతో కోరుతున్నాను దయచేసి లోతుగా పరిశీలించమని . ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు. ఇది కేవలం ఒక వివాదంగానో, ఒక ప్రాజెక్టుకు సంబంధించింది గానో అనుకోకూడదు. 25 ఏళ్ల క్రితం నేను ఒక అధికారిగా 26 వేల ఎకరాల భూమిని సేకరించాను విశాఖపట్నం స్టీలు ప్లాంటుకు . ఆ రోజు నామమాత్రంగా డబ్బు ఇచ్చాం, మెట్టభూమైతే ఎకరానికి రూ.1100, పల్లమైతే రూ.2200 ఇచ్చాం . నేను గట్టిగా పోరాడి దాన్ని రూ.10 వేలు చేశాను, అదే చాలా గొప్ప అనుకున్నారు. రాత్రి పగలు పోరాడి 8 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే ఏర్పాటు చేశాం . ఆనాడు అంతగా ప్రజలు సహకరించి మాకు ప్రాజెక్టు కావాలని ప్రాణాలు తీసుకున్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్ర హక్కు అని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుంచి ఉద్యమాలు చెలరేగి తుపాకుల బుల్లెట్లను ఎదుర్కొంటే ... ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు వచ్చినా, ఆ ప్రాజెక్టు

రావడానికి వీలులేదని చెప్పి ప్రాణాలు పోగొట్టుకోవడానికి సిద్ధపడుతున్నారు. ఎక్కడ తప్పటడుగు వేశాం? లోతుగా వెళ్లకుండా ఎప్పటికయ్యేది ప్రస్తుతం ...... అనుకుంటూ పోతే , మొన్న సోంపేట ...

(ఈ దశలో మంత్రి శ్రీ డి. నాగేందర్ ... దానికి కారణాలేమిటో కూడా చెప్పండి అని అన్నారు.)

చెబుతాను, నేనెవ్వరినీ నిందించడం కోసం మాట్లాడడం లేదు. దీని పరిష్కారం కోసం అడుగుతున్నాను. ఎందుకంటే పారిశ్రామికీకరణ లేకుండా రాష్ట్రం బాగుపడదని మనందరికీ తెలుసు . కానీ పారిశ్రామికీకరణ పేరుతో ప్రజలు తుపాకుల వరకు వస్తే, మనుష్యులు శవాలై తేలితే అది రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ప్రజలను మనం విశ్వాసం లోకి తీసుకుని, నమ్మకం కలిగించి , వారి జీవితాల బాగుపడతాయనే విశ్వాసం కల్పించి, అటు పారిశ్రామికీకరణ, ఇటు నిర్వాసితుల భవిష్యత్తు, ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తు ... రెండింటినీ సమన్వయం చేయడంలో ఈ పార్టీ ఆ పార్టీ అని అనడం లేదు, అధికార యంత్రాంగం నుంచి పార్టీలు, ప్రభుత్వాల వరకు మనమందరమూ విఫలమయ్యాం . ఈ నేపథ్యంలో మంత్రి గారి ప్రకటన చాలా అసమగ్రంగా వుంది. ఒక పోలీసు అధికారి ఆ రెండు గంటల్లో జరిగిన సంఘటనపై వివరణ ఇచ్చినట్లుగా వుందే గానీ అసలెందుకని ప్రజల నుంచి ఇంత ప్రతిఘటన వచ్చిందనే దానికి సంబంధించి ఎక్కడా ఒక్క మాట కూడా లేదు. ఏ సమస్యా లేకుండా అంతమంది ప్రజలు తిరగబడతారా? అక్కడే పెట్టాలా ఈ ప్రాజెక్టు, ఇది సరైన భూమేనా కాదా? ఉదాహరణకు సోంపేటలో అది బీల భూమైతే కాదని దొంగ సర్టిఫికేట్ ఇచ్చారు. రెండోది- ఎంత భూమిని సేకరించారు? ఏ పరిహారాన్నిచ్చారు? మూడు- దీర్ఘకాల పునరావాసం కోసం ఏర్పాట్లు చేశారా? అన్నింటికీ మించి, ఇంతకు ముందు పెద్దలు చెప్పారు, థర్మల్ పవర్ ప్లాంటు పొల్యూషన్ అంటేనే భయపడిపోతున్నారు. అసలు ఏ కారణంగా ప్రజల నుంచి అంత ప్రతిఘటన వచ్చింది? ఆ వివరాలు స్టేటుమెంటులో లేవు. మంత్రిగారి స్టేటుమెంటు చాలా అసమగ్రంగా వుంది. ఆ వివరాలు కావాలని కోరుతున్నాను.

నాలుగోది – పార్టీలుగా మనం మనం కొట్టుకుంటున్నాం . శాంతి భద్రతలు ముఖ్యమంత్రి గారి బాధ్యత కాదే రోజువారీగా . జిల్లా కలెక్టర్ ఏమి చేస్తున్నారు? ఇంత పెద్ద తతంగం ఇన్నాళ్ల నుంచి జరుగుతుంటే, ఆరేడు నెలల నుంచి గందరగోళం జరుగుతుంటే, గతంలో ఇదే జిల్లాలో సోంపేటలో భయంకరమైన సంఘటన జరిగి మనుష్యులు ప్రాణాలు కోల్పోతే, ప్రజల్లో ఉద్రేకాలు చెలరేగుతుంటే ఏమి చేస్తున్నారు జిల్లా కలెక్టర్? District Collector is the eyes and ears of the Government. కేవలం ఆర్డీఓ మొక్కుబడిగా అక్కడేదో గొడవ జరుగుతుంటే సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేశాడనే మాట తప్ప, ఇంత పెద్ద ఉద్యమం జిల్లాలో చెలరేగుతుంటే, ఇది ప్రజలకు-పరిశ్రమలకు మధ్య యుద్ధంగా పరిణమిస్తే, ప్రజల పక్షాన ఉండవలసిన ప్రభుత్వం, రెండింటికీ సమన్వయం చేయవలసిన ప్రభుత్వం, దానికోసం ప్రభుత్వం దగ్గర పని చేస్తున్న యంత్రాంగం ఏమి చేస్తున్నది? ఎంత దారుణమైన వైఫల్యం కనిపిస్తోందిక్కడ! స్టేటుమెంటులో పోలీసుల ప్రస్తావన వచ్చింది, కంపెనీ వాళ్లు రాసిన లెటర్ ఏదో కలెక్టర్ పోలీసులకు పంపినట్లుగా ప్రస్తావన వచ్చింది, ఆ రోజు ఆర్డీఓ వెళ్లి బతిమాలాడారని ప్రకటనలో వస్తుంది గానీ ఏమి చేస్తోంది జిల్లా యంత్రాంగం? ఇదేనా జిల్లా యంత్రాంగం పని చేయవలసిన తీరు? దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

ఐదు – పోనీ, ఆరు నెలలు మరచిపోయారు, అక్కడ జిల్లా కలెక్టర్/దొర గారికి తీరిక లేదు . ఫిబ్రవరి 17 న శాసనసభ సమావేశాలు ప్రారంభమైన రోజున పెద్ద సంఘటన జరిగిందని ఆ రోజు మనం టివి లలో చూశాం . కనీసం ఆపద్ధర్మంగానైనా, అప్పటి వరకు నిద్రపోతున్న ఆయన – 17 నుంచి మళ్లీ 28 వరకు ఏమి

జరిగింది, పాలనా యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన వచ్చింది? అక్కడి ప్రజలను కూర్చోబెట్టి, అక్కడ మత్స్యకారులను కూర్చోబెట్టి, అక్కడి రైతులను, కౌలుదారులను కోర్చోబెట్టి ఏమిటి మీ సమస్య, ఏమి జరిగింది, దాని పరిష్కారానికి ఏమైనా చేశారా? ప్రభుత్వానికి ఏదైనా నివేదిక పంపించారా? ఇక్కడ శాంతి భద్రతల సమస్య వచ్చింది, లాఠీ ఛార్జ్ చేయవలసి వచ్చింది, గాయపడ్డారు, ప్రజలు ఆగ్రహావేశాలతో ఊగిపోతున్నారు, ఇదిగో నా దృష్టికి వచ్చిన పరిస్థితి ఇది, ఇవి వాస్తవాలని కలెక్టర్ నుంచి నివేదిక వచ్చిందా? రాష్ట్రంలో శాంతిభద్రతలు చూడవలసిన బాధ్యత వున్న అధికారులు, మంత్రులూ నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారా? లేకపోతే జిల్లాలో ఏమి జరుగుతోందో ప్రశ్నించరా? నివేదిక ఏదైనా వుందా? ఉంటే బయట పెట్టండి. ఏమి చేశారు? అంటే తుపాకీ కాల్పులు జరిగి ప్రాణాలు పోయేదాకా ఈ రాష్ట్రంలో పట్టించుకోరా? నెలల తరబడి గందరగోళం జరుగుతున్నా, కనీసం ఏమి జరుగుతోందో పరిపాలనా యంత్రాంగాన్ని హెచ్చరించరా? బెత్తం పట్టుకోరా? పట్టుకునే నాథుడే లేడా? రాజకీయాలలో మనమంతా తగవులాడుకోవడం తప్పు, మనం రోజూ అధికారంలో మునిగిపోవడం తప్పు పెద్ద పెద్ద శాంతిభద్రతల సమస్య వచ్చినా పట్టించుకోరా? ఇదేదో ఒక గ్రామంలో వచ్చిన చిన్న సమస్య గాదు, ఇదేదో ఒక గ్రామంలో ఒక గోతి దగ్గరి తగాదా కాదు. ఒక పెద్ద ప్రాజెక్టు గురించి ప్రభుత్వం తరపున ఇస్తున్న వివరణ ఇది. 28న శాంతి భద్రతల సమస్య వచ్చింది. అయినా పట్టించుకోకపోతే ప్రభుత్వానికి పరిపాలనా యంత్రాంగం మీద పట్టు ఉందా లేదా అసలు?

అధ్యక్షా, మొన్న సోంపేట, ఈ రోజు కాకరాపల్లి . రెండు కేసులూ చూడండి అధ్యక్షా! ఫైరింగ్ జరిగి మనుష్యులు చనిపోగానే జాతీయ స్థాయి నుంచి మినిస్టర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్, మీ పార్టీయే ప్రభుత్వంలో ఉంది అక్కడ, మరుక్షణమే అనుమతులు రద్దు చేస్తున్నామని అక్కడ అన్నారు. సస్పెండ్ చేశామని ఇక్కడ అన్నారు. అదే రీతిన ఈ సభలో వున్న మంత్రులలో కొందరు – ప్రభుత్వం తప్పు చేసిందని బహిరంగంగా వ్యాఖ్యానించినట్లుగా వార్త వచ్చింది. జాతీయ స్థాయిలో మీ పార్టీ అధికారంలో వున్న ప్రభుత్వం... తప్పు చేశామోనని ఒక కేసులో వెనక్కి వెళ్లిపోయారు, ఇంకొక కేసులో సస్పెండ్ చేసినా పునర్విచారణ చేస్తున్నామని అంటున్నారు. ఈ సభకు ఉమ్మడిగా బాధ్యత వహించవలసిన మంత్రులలో కొందరు మేము తప్పు చేశామని బహిరంగ వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అంటే కుడి చెయ్యికి, ఎడమ చెయ్యికి సంబంధం లేకుండా పోయింది. ఈ సభ విశ్వాసం పొందడం కోసం సమిష్టిగా ఈ ప్రభుత్వం పని చేస్తుందా? సమిష్టి బాధ్యత వహిస్తుందా? లేకపోతే ఏ మంత్రి దారి ఆ మంత్రిదేనా? ఈ ప్రభుత్వమన్నది ఒకటుందా? లేదా?

ఇందాక పెద్దలు ప్రస్తావించారు. సింహాద్రి పవర్ ప్రాజెక్టు ప్రభుత్వ పవర్ ప్రాజెక్టు, యన్‌టిపిసి ప్రాజెక్టు . యన్‌టిపిసి ప్రాజెక్టులో యాష్ పొల్యూషన్ మనం ఎక్కడైతే అదుపు చేయలేకపోయామో, ప్రభుత్వరంగ సంస్థ అయినప్పటికీ కూడా కొన్ని కోట్ల రూపాయల కోసమని వెరచి, అక్కడ 20, 30 గ్రామాలలో, అదే పనిగా ఆ బూడిద పడుతున్నా, వాళ్ల జీవితాలు బూడిదవుతున్నా పట్టించుకోకుంటే – ఉద్యమకారులు, పర్యావరణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఏమి చేస్తున్నారంటే, ప్రతి గ్రామం నుంచి రైతులను ఆ సింహాద్రి ప్రాజెక్టు దగ్గరకు తీసుకెళ్లి ... ఒకసారి చూడండి, ఒకవేళ రేపొద్దున ఈ పవర్ ప్రాజెక్టు వస్తే మీ గతి అంతేనని అంటే – మాకు సరైన పరిహారం వస్తుందని, మా బతుకులు బాగు పడతాయని, పరిశ్రమలు వస్తే ఉపాధి దొరుకుతుందని నమ్ముతున్న వాళ్లు కూడా – చచ్చినా మాకు ఈ ప్రాజెక్టు వద్దని అంటున్నారు. రాష్ట్రమొత్తం అంటున్నారు ఈ ఒక్క చోటే కాదు అధ్యక్షా! ఈ నేపథ్యంలో– సింహాద్రి ప్రాజెక్టులో గానీ, ఇప్పటికున్న ఇతర బొగ్గు ఆధారిత ప్రాజెక్టుల్లోగానీ ఈ యాష్ పొల్యూషన్ లేకుండా ప్రభుత్వం ఎందుకని చర్యలు తీసుకోవడం లేదు?

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏమి చేస్తోంది? అసలు పట్టించుకోరా? 30 గ్రామాలలో భయంకరమైన పొల్యూషన్ ఉంటే, రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు రావడానికి వీలు లేదని ఇంత తీవ్రంగా జనమంతా ఘోషిస్తుంటే, ప్రతిసారీ ఫైరింగులు జరిగిపోతే, ఇక్కడ మేమందరమూ ప్రభుత్వాన్ని చెడామడా తిట్టడం, ప్రభుత్వమేమో సమాధానం చెప్పడం, అక్కడా ఇక్కడా తంటాలు పడడమేమిటి? ఏమి చేస్తోంది పొల్యూషన్ బోర్డు? చట్టాలున్నాయే, చట్టబద్ధ సంస్థలున్నాయే, ఎందుకని పట్టించుకోవడం లేదు? అక్కడ పొల్యూషన్ లేదా? డజన్ల కొద్దీ గ్రామాలు నష్టపోవడం లేదా?

మ.12.40

ఒకసారి వెళ్లి చూడండి. ఎందుకు పట్టించుకోము? ఆ అధికారులను, ఎమ్.పి.లను జైలులో పెట్టండి. ఈ రాష్ట్రంలో ఖచ్చితంగా చట్టం ఉందనే నమ్మకం ప్రజలకు కలిగించాలి. అది చేయకుండా , ఆ పొల్యూషన్‌ను ఆపుతామంటే నమ్ముతారా? 60 వేల మెగావాట్సు ప్రాజెక్ట్ అని అంటున్నాము. ప్రకాశం జిల్లాలోని కనపర్తిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ 8 వేల మెగావాట్సు అన్నారు. ఆనాడు నేను జిల్లా కలెక్టరుగా అక్కడ పని చేసినప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ చేశాను. ఇప్పటికీ అది అమలు అవుతుంది. డబుల్ క్రాప్ ల్యాండ్. అక్కడ బంగారంలాగా ఉన్న ల్యాండ్‌ను తీసుకుంటున్నారు. కోస్ట్ ప్రక్కనే ఖాళీగా ఏ రకమైన ప్రయోజనం లేని ల్యాండ్సు వ్యాన్‌పిక్‌కు ఇచ్చినవి ఉన్నాయి. ఏ భూమి, ఎలా, ఎక్కడ తీసుకోవాలి? ఎన్ని ప్రాజెక్ట్స్ కావాలి? 60 వేల మెగావాట్సు కావాలా? పొల్యూషన్ మనం కొనుక్కొని, మన ప్రజల ప్రాణాలు తీసివేసి, ఉపాధి మనం పోగొట్టి, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలా? ఈ ప్రాజెక్టుకు మనం అనుమతి ఎందుకు ఇవ్వాలి? ఇది ఆలోచన చేయరా? ఈ నేపథ్యంలో ఒక డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు లోతుగా ఆలోచించాలి. ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా పారిశ్రామికీకరణ జరుగుతున్నప్పుడు శాంతిభద్రతల సమస్య రావడం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసం పోవడం, ఒకళ్ల మీద ఒకళ్లు కవ్వించుకోవడం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి శ్రేయస్కరం కాదు. దయచేసి మన రాష్ట్రంలో భూసేకరణ చట్టాన్ని సవరించాలి. ఒక ఇండిపెండెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలి. ఏ పెద్ద ప్రాజెక్టు వచ్చినా, దానికి ఎంత భూమి కావాలి, ఎక్కడ కావాలి, ఏ మేరకు పరిహారం ఇవ్వాలి, పరిహారంతోపాటు ఒక ఎకరం డెవలప్ చేసి ఇస్తే , ధర పెరుగుతుందనే ........

శ్రీ బొత్స సత్యనారాయణః భూసేకరణ జరగలేదు.

డా. జయప్రకాష్ నారాయణ్ః రాష్ట్రంలో చాలా చోట్ల ఉంది. పెరుగుతున్న విలువలో నాకు వాటా ఉందనే భావన ఉంటే ప్రయివేటుగా తీసుకున్నా, ప్రభుత్వం సేకరించినా, ఆ భూములలో ప్రభుత్వానికి ప్రజలకు వాటా ఉంటే ప్రతిఘటన ఉండదు. ఉపాధి ఎలా కలిగించాలి, పొల్యూషన్‌కు సంబంధించి ఎలా చేయాలి? మొదలైన వాటిని సమన్వయం చేయాలి. ప్రతిదీ ఒక ఉద్యమంలాగ, యుద్ధంలాగ, ఇక్కడ శాంతి భద్రతలకు విఘాతం, పరిశ్రమలా, ప్రజలా అనే పరిస్థితి రాకుండా ఒక చట్టబద్ధమైన విధంగా చట్టాన్ని సవరించాలని, స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థను క్వాజీ జ్యుడిషయల్ అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ (కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి): అధ్యక్షా, నరేంద్ర గారు మాట్లాడుతూ ప్రయివేటు ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో ప్రత్యేకంగా జరిగిన సంఘటనపై వారి బాధను వ్యక్తం చేశారు. గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ దురదృష్టకరమైన సంఘటన అని చెప్పడం జరిగింది. ప్రధానంగా ప్రాజెక్టు వివరాలన్నీ ఉన్నాయని అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరున్నారనేది వాళ్లకు ఎక్కువగా తెలుసు. ఆ వివరాలలోకి వెళ్లను. తెలుగుదేశం పార్టీకి, జరిగిన సంఘటన పట్ల ఇంత బాధ ఉండి ఉంటే ప్రతిపక్ష నాయకుడు సభలో ఉండవలసిన అవసరం ఉంది. సభలో ఒక విషయం లేవనెత్తి జారుకోవడం జరిగింది. పాపం, నరేంద్ర గారి పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలాగ ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్, don't go into details.

శ్రీ డి. నాగేందర్: వారు జరిగిన సంఘటన విషయాలు చెప్పారు. వారు కూడా ప్రక్షాళన చేసుకోవలసిన సందర్భం వచ్చింది. ఆ రోజు అంగన్‌వాడీ కార్యకర్తల మీద అశ్వాలతో తొక్కించిన సంఘటన, బషీర్‌బాగ్‌లో జలియన్ వాలా భాగ్‌ను తలపించే ఘటనలను గుర్తు చేసుకోవాలి. వారు, రైతులపై మొసలి కన్నీరు కారుస్తుంటే మాకు కొంత ఆశ్చర్యం వేస్తుంది. అందుకే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత టెక్నికల్ ప్రాబ్లమ్స్, పొల్యూషన్ ప్రాబ్లమ్స్ ఉన్న సందర్భంలోఅపోజిషన్ పార్టీలు నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తాయని అనుకున్నాము. కాని దురదృష్టమేమిటంటే, సభలో ప్రతిపక్ష నాయకుని ప్రజన్స్ లేదంటే, I am not asking him , to come into the House.

శ్రీ బొత్స సత్యనారాయణ (రవాణా శాఖ మంత్రి): లేకపోవడానికి అనేక కారణాలుంటాయి.

శ్రీ డి. నాగేందర్: కారణాలున్నాయి . కాకరాపల్లి విషయంలో ప్రభుత్వం పూర్తిగా విచారం వ్యక్తం చేసింది. గౌరవ ముఖ్యమంత్రి గారు పేషీ నుండి టైమ్ టు టైమ్ మానిటర్ చేసి అన్ని వివరాలు తెలుసుకోవడం జరిగింది. పోలీసులను, యంత్రాంగాన్ని కావలసిన అధికారులను లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేయమని చెప్పడం జరిగింది. వారు, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్సు అన్నీ ఇస్తే బాగుంటుంది. I don't want to name them. ఎర్రంనాయుడు అని, ఇంకెవరో అని అంటున్నారు. సభలో లేని వాళ్ల గురించి నేను మాట్లాడను. జయప్రకాష్ నారాయణ్ గారు ఒక మాట చెప్పారు. చాలా ఇంపార్టెంట్. ఈ రాష్ట్రంలో ప్రాజెక్ట్స్ రాకపోవడం వల్ల చాలా ఆవేదన చెందుతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విశాఖపట్టణంలోని స్టీల్ ప్లాంట్‌కు ల్యాండ్ ప్రొక్యూర్ చేసినప్పుడు మేము తీసుకున్న చర్యలు చెప్పారు. ఎవరైనా నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలి. రాష్ట్రంలో ప్రాజెక్టు రాకపోవడానికి కారణం చెప్పాలి. ముఖ్యమంత్రి గారు మల్టీ నేషనల్ కంపెనీలను ఇన్‌వైట్ చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సిటీ సరౌండింగ్సులో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా 6 లక్షల మందికి ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దురదృష్టవశాత్తు వీరు చేసిన కార్యక్రమాల వల్ల ఆ ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితిలో మేము ఉన్నాము. వారు, ఇలాంటి సమాచారం ఇచ్చి సభను తప్పుదోవ పట్టించే విధంగా చేయడం దురదృష్టం . వారు సభకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉందని తెలియ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె.పార్థసారథి (మాధ్యమిక విద్యా శాఖ మంత్రి): అధ్యక్షా, కాకరాపల్లిలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరము. చాలా బాధాకరము. దానిలో ఎటువంటి సందేహం లేదు. అది జరిగిన వెంటనే ముఖ్యమంత్రి

గారు, రాజు గారు, ధర్మాన ప్రసాద్ గారు నన్ను అక్కడికి వెళ్లమని చెప్పడం జరిగింది. వెంటనే నేను వెళ్లి అక్కడి కక్కడే వారిని పరామర్శించి చనిపోయిన వారి కుటుంబాలకు రు.5 లక్షలు ఇవ్వడం, ఇళ్లు నష్టపోయిన వారికి పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పడం, చనిపోయిన వారికి చిన్న పిల్లలుంటే వారిని హాస్టల్సులో ఉంచి చదువు చెప్పిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు, మంత్రులు ప్రతి గంటకూ ఈ సమస్య గురించి సమీక్షించడం జరిగింది. నరేంద్ర గారు మాట్లాడుతూ గ్రామస్తులకు వ్యతిరేకంగా ప్రాజెక్టులు నిర్మించవలసిన అవసరమేమిటని, గ్రామస్తుల శవాల మీద ప్రాజెక్టు నిర్మిస్తారా అని అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేసిన రోజున అచ్చంనాయుడుగారు అక్కడ ఉన్నారా, లేదా? ఆ రోజు అబ్జక్షన్సు వస్తే ప్రాజెక్టును ఆ రోజే ఆపేవారు. గ్రామసభలో పబ్లిక్ హియరింగ్‌లో అందరూ సహకరించి, ప్రాజెక్టు కావాలని అంటే అక్కడ నిర్మించడం జరిగింది. దీనికి సాక్ష్యమేమిటంటే, చంద్ర బాబు గారు ఆ ప్రాంతానికి వెళ్లిన ప్పుడు శ్రీకాకుళంకు జిల్లాకు చెందిన పొలిట్ బ్యూరో సభ్యుడు ఎర్రంనాయుడు గారు కాని అచ్చంనాయుడు గారు కాని వారి వెంట వెళ్లకపోవడమేనని స్పష్టంగా తెలుస్తుంది.

మ.12.50

సభ్యులు సభలో ఒక స్టాండ్, అక్కడ ఒక స్టాండ్ తీసుకొని కేవలం రాజకీయ దురుద్దేశంతో ప్రభుత్వం మీద బురద జల్లడానికి కృషి చేస్తున్నారు. అక్కడ జరిగింది ఏమిటంటే, అక్కడ ప్రాజెక్టు కోసం పబ్లిక్ హియరింగ్ తరవాత వారికి అనుమతులు వచ్చాయంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం దాని మీద ఎంక్వైరీ చేస్తున్నది. ఒకవేళ అనుమతులు లేకుండా చట్టానికి వతిరేకంగా నిర్మాణం జరుగుతుంటే ఆ ప్రాజెక్టు వెనుక ఎవరున్నా సరే తప్పకుండా వారి మీద చర్యలు తీసుకుంటాం. కేంద్ర పర్యావరణ మంత్రి గారికి ఏమి రిపోర్టులు వచ్చాయో, వారికి ఏమి అనుమానం వచ్చిందో, ప్రాజెక్టు నిర్మాణం ఆపివేయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టు నిర్మాణం ఆపివేయమని చెప్పింది. అక్కడ జరిగింది ఏమిటంటే, అసలు ఆ ప్రాంతం కొంత పల్లపు భూమి. దానిలో అనుమానం ఏమీ లేదు. కాకపోతే గత సంవత్సరం కురిసిన అధిక వర్షాలవల్ల, ప్లాంట్ కోసం కొంత ల్యాండ్ ఫిల్లింగ్ చేయడంవలన పొలాల్లో బాగా నీరు చేరి పంటలన్నీ తడిసిపోయి, వరి ధాన్యం రంగుమారి పనికిరాకుండా పోవడంవలన రెండు గ్రామాల్లో పంట పొలాలు పోతాయని ప్రజలు తీవ్ర ఆవేదన చెంది మాకు నష్ట పరిహారం కావాలని కోరారు. అక్కడ ఉన్న మూడు గ్రామాలలో రెండు గ్రామాలను సందర్శించినపుడు ప్రాజెక్టు ఆపాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు. సమస్య ఎందుకు వస్తుందో కూడా గ్రామస్థులు చెప్పారు. ఆ ప్రాంతంలో ప్రాజెక్టు కట్టడం వలన వర్షపు నీరు సముద్రంలోకి వెళ్లలేక పొలాలలోకి వచ్చి పంటలు తడిసి, ధాన్యం తడిసి నష్టం జరిగింది కాబట్టి ప్రాజెక్టు వద్దని చెప్పడం జరిగింది. దాని కోసం నీరు మళ్లించడం కోసం ప్రాజెక్టు యాజమాన్యం కూడా ఒక కాలువ తవ్వించామని చెప్పారు. ఆ కాలువ తవ్వకం ఏ విధంగా డిజైన్ చేశారో కానీ ఆ కాలువ నీటి సామర్థ్యానికి సరిపోక పోవడంతో నష్టం జరిగిందని కొంత మంది చెప్పారు. దాన్ని గురించి ఆలోచించాల్సిన అవసరముందని, ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అక్కడ కలెక్టర్ ఏమి చేస్తున్నారు, ప్రభుత్వం ఏమి చేస్తుందని జయప్రకాశ్ నారాయణ గారు అడిగారు. అక్కడ గ్రామస్థులు, స్థానిక నాయకులు నుంచి వచ్చిన సమాచారం మేరకు కలెక్టర్ గారు గ్రామస్థులతో మాట్లాడి ఒక గ్రామంలోని ప్రజలను పూర్తిగా కన్విన్స్ చేసి వారు ఈ ఆందోళనలో పాల్గొనకుండా చేశారని నా దృష్టికి వచ్చింది. పంట నష్టం జరిగింది కాబట్టి, దానికి ఆ ఫ్యాక్టరీ నుంచి నష్ట పరిహారం ఇస్తామని వారు ఒప్పుకున్నారు. కానీ పరిహారం ఇవ్వడంలో ఆలస్యం గానీ, సరైన పరిహారం ఇవ్వకపోవడం వలన గానీ ఆందోళనలు జరిగిన మాట వాస్తవం. తాండ్ర గ్రామంలో చేపల వేట ఆధారంగా జీవిస్తున్నవారు కొంత ఆందోళన

చెందిన మాట వాస్తవం. వారి వృత్తిని కోల్పోతున్నామని వారు ఆందోళన చెందుతున్నారు. వారి గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుంది. పోలీసు కాల్పుల్లో నిప్పురవ్వలు పడి ఇళ్లు కాలిపోయిన వారికి ఐఎవై పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. మిత్రులు జయప్రకాశ్ నారాయణ గారు మాట్లాడుతూ సాంప్రదాయ థర్మల్ పవర్ ప్లాంట్లు పెడితే భూముల్లో యాష్ పడుతుందని అన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పెడుతున్న టెక్నాలజీ కాదు. థర్మల్ పవర్ ప్లాంట్లు గత ముప్ఫై, నలభై సంవత్సరాలుగా దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్మించారు. మన రాష్ట్రంలోని రామగుండం, విటిపిఎస్ విద్యుదుత్పత్తి కేంద్రాలు థర్మల్ పవర్ ప్లాంట్లే. కానీ ఏదో కొత్త టెక్నాలజీ తీసుకొచ్చి పొల్యూషన్ క్రియేట్ చేస్తున్నామనే మాట వాస్తవం కాదు. థర్మల్ టెక్నాలజీ ప్రపంచ వ్యాప్తంగా ఉంది, మన దేశంలో కూడా ఉంది. ఇందాక ఒక ప్రశ్నలో మాట్లాడుతూ కరెంటు కొరత ఉందని, రైతులకు ఏడు గంటలు మాత్రమే ఇస్తున్నారని, తొమ్మిది గంటలు ఇవ్వలేకపోతున్నారని, తొమ్మిది గంటలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ డిమాండ్‌ను ఫుల్‌ఫిల్ చేయాలంటే తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యుదుత్పత్తిని చేయవలసిన అవసరముంది. ఉన్న ప్రూవ్డ్ టెక్నాలజీల ద్వారా విద్యుదుత్పత్తి చేయవలసిన అవసరముంది. అక్కడ జరిగిన నష్టానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని మనవిచేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Home Minister garu.

శ్రీ డి.నరేంద్రకుమార్: (మైక్ లేకుండా) స్పీకర్ సార్, మంత్రి గారు మా పార్టీ మీద వైల్డ్ ఎలిగేషన్స్ చేసిన తరవాత మాకు అవకాశం ఇవ్వకుండా క్లారిఫికేషన్స్ ఏమిటి? మా పార్టీ మీద ఆరోపణలు చేశారు. మాకు మైక్ ఇస్తారా, ఇవ్వరా?

MR.DEPUTY SPEAKER: What are the wild allegations? The Chair is very clear. Any such allegations will not go into the records.

శ్రీ డి.నరేంద్రకుమార్: (మైక్ లేకుండా) Nothing doing. ప్రజలలోకి వెళ్లింది.

MR.DEPUTY SPEAKER: I will give you an opportunity.

శ్రీ డి.నరేంద్రకుమార్: (మైక్ లేకుండా) నేను అక్కడికి రావాల్సి వస్తుంది. మా పార్టీ మీద, మా నాయకుని మీద వైల్డ్ ఎలిగేషన్స్ మంత్రులు చేశారు. మంత్రులకు ఏం సంబంధం ఉందని మాట్లాడారు? దానం నాగేందర్‌కు ఏం సంబంధం ఉంది? ఈ అంశం మీద వారికి ఎందుకు అవకాశమిచ్చారు? వారు మాట్లాడితే మేం చేతులు ముడుచుకొని కూర్చోవాలా?

(అంతరాయం)

మంత్రులు మమ్మల్ని అడిగారు. మేం మాట్లాడిన తరవాత వారికి ఇవ్వండి. మమ్మల్ని ముందు చెప్పనివ్వండి. మేం చెప్పిన తర్వాత వారికి అవకాశం ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER: I will give you an opportunity. Your clarifications and your demands have to be answered by the Government.

శ్రీ డి.నరేంద్రకుమార్ః (మైక్ లేకుండా) మా నాయకత్వం మీద మంత్రులు ఆరోపణలు చేశారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాకు ఉంది. మాకు అవకాశం ఇవ్వకపోవడం .............

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి తమ పార్టీ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, ఆ రోజు కాకరాపల్లి గ్రామంలో జరిగిన............

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దీనిమీద చర్చించాలని మీరు అడిగారు. జరిగిన సంఘటన గురించి వివరణ ఇవ్వడం జరిగింది. వాస్తవంగా అక్కడ జరిగిన సంఘటన గురించి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు వివరంగా చెప్పడం జరిగింది.

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, ఈ ప్రాజెక్ట్ ఇపుడు కొత్తగా స్టార్ట్ అయినది కాదు. దాదాపు రెండు సంవత్సరాల కిందట ల్యాండ్ అలాట్ చేయడం, అక్కడ పబ్లిక్ హియరింగ్ జరగడం కానీ......

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః హోం మంత్రిగారూ, ఒక్క నిమిషం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఈ అంశం పైన సభ జరగకూడదా? దీనితోనే ముగిద్దామా చెప్పండి మీరు. How can you tell me as to how the House should run? Please go back to your seats. నేను నరేంద్రకుమార్ గారికి అవకాశం ఇస్తానని చెబుతున్నాను. మీరు వెళ్లి కూర్చోండి. Please sit down. I will allow him to speak again.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అధ్యక్ష స్థానంతో వాగ్వాదానికి దిగారు)

(అంతరాయం)

అదే ఫైనల్ అనుకుంటున్నారా? How can you come to the conclusion? మీరేదో ఊహించుకొని వ్యూహం వేసుకుంటే ఎట్లా? అది కరెక్ట్ కాదు. Not only you, everybody is responsible to the House ఇస్తానండీ, మీరు వెళ్లండి. If you do not want to run the House, I will close the House. అవునండీ, that is why I am telling. అందుకనే నేను అవకాశం ఇస్తానని చెబుతున్నాను. Please go back. సభా వ్యవహారాలు ఎలా జరగాలో మీరు చెప్పకూడదు. మీరు మీ సీట్లకు వెళ్లండి.

(శ్రీ డి.నరేంద్రకుమార్, శ్రీ బొత్స సత్యనారాయణల మధ్య వాగ్వాదం)

మీరు అవకాశాన్ని కోల్పోతున్నారు.  మీకు అవకాశం ఇస్తానని నేను చెబుతున్నాను కదా!

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దనే ఉండి అధ్యక్ష స్థానంతో వాగ్వాదం చేయసాగారు)

Please go back.  మీరు సహకరిస్తే సభ జరుగుతుంది.

(అంతరాయం)

మీరు సహకరిస్తే సభ ఇంకా జరుగుతుంది.  సభ జరగకూడదని మీరు అనుకుంటే నేనేమీ చేయలేను.  మీ కోరిక మేరకు ప్రభుత్వం అంగీకరిస్తే మరొకసారి స్టేట్‌మెంట్ ప్రవేశపెట్టాం.

శ్రీ డి.నరేంద్రకుమార్‌ః (మైక్ లేకుండా) Blatant allegations  చేస్తే ఎట్లా సార్?  ఇద్దరు మంత్రులు మాట్లాడారు.  నేను అడిగినపుడు ఇస్తానన్నారు.

(కాకరాపల్లి విషయంలో ప్రభుత్వ పక్షపాత వైఖరి నశించాలని తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దనే నిలబడి నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌ః ఇస్తానని చెబుతున్నాను కదా!  Please call back them.  If this is the case, I will adjourn the House. You are under the wrong impression.  You are thinking that it ends with the Home Minister's statement.  Please call back  your members.  I will give you an opportunity to speak.

మ.1.00

MR. DEPUTY SPEAKER: Do not you want to use the opportunity? Please call them back.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు " కాకరాపల్లి విషయంలో ప్రభుత్వ పక్షపాత వైఖరి నశించాలి " అని నినాదాలు చేయసాగారు)

If this is the case, I have to adjourn the House.  I am very firm.  I am very firm.  If this is the case, I have to adjourn the House.  Please go back.  I will give you opportunity. Please go back.

(At this juncture, the Hon'ble Members of TDP went back to their seats.)

MR. DEPUTY SPEAKER: Please sit down.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) ః మా మీద, మా పార్టీ మీద ఎలిగేషన్ చేసినప్పుడు మేము చెప్పుకోవలసిన బాధ్యత పొలిటికల్ పార్టీగా మా మీద ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అవునండీ, ఈ చర్చ ఇంతటితో ముగిద్దామని అనుకుంటున్నారా?

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) : మేము మాట్లాడిన తరువాత హోం మినిస్టర్‌కు ఇవ్వండి. మాకు మైకు ఇవ్వకుండా మా గొంతులను నొక్కుతుంటే ఎట్లా?

MR.DEPUTY SPEAKER: Please calm down and resume your seat. I will give you. I will give you an opportunity.

(Interruptions)

Yes. Please sit down. I will give you opportunity.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు మూడు సంవత్సరాల నుంచి ప్రాసెస్ జరుగుతున్నది. ఈ ప్రాజెక్ట్ మొదలు పెట్టి కూడా రెండు సంవత్సరాలవుతున్నది. దీనికి సంబంధించిన ల్యాండ్ మొత్తం గవర్నమెంటుకు చెందిన ల్యాండ్. అక్కడ రైతులకు సంబంధించిన ఎక్విజిషన్ ఏమీ లేదు. పద్ధతి ప్రకారం అక్కడ పబ్లిక్ హియరింగ్ కూడా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జరిగింది. దానికి సంబంధించి సోంపేట ఇష్యూ తరువాత ఇక్కడ కొంత మంది ప్రొవోక్ చేస్తూ ఈ ప్రాజెక్టు కూడా ఏ విధంగా నైనా ఆపాలనే ఉద్దేశంతో అక్కడ కొంత మంది ప్రయత్నం చేశారు. కలెక్టర్ గారు కూడా ఇన్వాల్వ్ అయ్యి అక్కడ స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉందని కనుక్కోవడానికి కూడా ........ గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంచుమించు 195 రోజుల నుంచి నిరసనలు జరుగుతున్నాయని సభ దృష్టికి తీసుకు వచ్చారు. 195 రోజుల నుంచి స్థానిక ఆర్‌డిఓ గానీ కలెక్టర్ గారు గానీ అక్కడ ప్రజలకు ఉన్న ఇబ్బందులను కనుక్కొని సాల్వ్ చేయడానికి ప్రయత్నం చేశారు. ఇంతకు ముందే గౌరవ మంత్రి గారు చెప్పినట్లు ఈ ప్రాజెక్టు కట్టిన తరువాత వర్షపు నీటితో అక్కడ చుట్టు ప్రక్కల పొలాలు మునిగి పోయే ప్రమాదం ఉంది కాబట్టి అక్కడ డ్రెయిన్ కట్టాలని అక్కడున్న చుట్టు ప్రక్కల రైతుల కోరిక. దాన్ని కట్టడానికి ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకుని అది మొదలు పెట్టడం కూడా జరిగింది. దాన్ని పూర్తి చేయవలసిన అవసరం ఉంది. తొందరలోనే దాన్ని పూర్తి చేస్తాం. ఎందుకంటే వర్షం వచ్చినందు వలన డ్రెయిన్ నిర్మాణం కొన్ని ఇబ్బందుల వలన ఆగింది. తొందరలోనే దాన్ని పూర్తి చేయడం జరుగుతుంది.

మత్స్యకారులకు సంబంధించిన సమస్య విషయంలో కూడా జిల్లా యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుని వాళ్లందరితో మాట్లాడి కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారు. పోలీస్ ఇన్వాల్వ్ కావలసిన అవసరం ఎందుకని గౌరవ సభ్యులు అడగటం జరిగింది. ఈ ప్లాంట్‌కు వెళ్లే మార్గాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ దాదాపుగా ఈ ఆరు నెలల నుండి క్లోజ్ చేయడం జరిగింది. మూడు దార్లు ఉంటే రెండు దార్లు అప్పటికే క్లోజ్ చేశారు. మూడవ దారిలో గూడ్స్ వెహికల్స్ ఆపడానికి ప్రయత్నం చేస్తుంటే ప్లాంట్ వాళ్లు పోలీస్ ప్రొటెక్షన్ కావాలని అడగటం జరిగింది. అప్పుడు ఎస్‌పి గారు ఇన్వాల్వ్ అయ్యి ఆ గ్రామంలో ఎవరైతే ఆందోళన చేస్తున్నారో వాళ్లందర్నీ పిలిపించి మాట్లాడటం జరిగింది. ఎస్‌పీ గారు అక్కడకు వెళ్లి '' ఏదన్నా ఉంటే కూర్చుని మాట్లాడుకోండి, ఈ విధంగా ఇబ్బంది కలిగించవద్దు, ఈ దారి కేవలం ప్లాంట్‌కే కాదూ, ఇంకా 8, 9 గ్రామాలు ఈ దారిలో ఉన్నాయి కాబట్టి అలాంటి ఇబ్బందులు కలిగించవద్దు'' అని ఆ గ్రామస్తులను కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారు.

గౌరవ శాసన సభ్యులు నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ టెంట్‌లన్నీ ఎందుకు లాగివేశారు, పోలీస్ వాళ్లకు ఏమవసరం అని అడిగారు. రోడ్డుకు అడ్డంగా ఉండటం వలన అక్కడ ఉన్న టెంట్లను తొలగించటం జరిగింది. వేల మంది పోలీసులను అక్కడ పెట్టి కాల్పులు జరిపించారనేది వాస్తవం కాదు. ఎందుకంటే దాదాపు

ఆరు నెలల నుంచి చాలా సంయమనం పాటిస్తూ, చాలా ఓపికగా జిల్లా యంత్రాంగం అంతా అటు రెవెన్యూ యంత్రాంగం గానీ, ఇటు పోలీసు యంత్రాంగం గానీ వారిని కన్విన్స్ చేయడానికే ప్రయత్నం చేశారు. ఇన్సిడెంట్ జరిగిన రోజున ఎక్కడైతే కాల్పులు జరిగాయో ఆ ప్రాంతంలో ఆ రోజు దాదాపు 120 నుంచి 150 మంది పోలీసులు మాత్రమే ఇన్సిడెంట్ జరిగిన చోట అక్కడున్నారు. అది నిజంగా బాధాకరం. ఆ సంఘటన జరగటం పట్ల ప్రభుత్వం తరఫున మేము బాధను వ్యక్తం చేస్తున్నాం. కానీ ఏదన్నా ఒక ప్రాజెక్టు వస్తున్నప్పుడు....... రాష్ట్రం అభివృద్ధి చెందాలనుకుంటున్నాం, ప్రాజెక్టులు రావాలనుకుంటున్నాం, ఈ ప్లాంట్‌కు సంబంధించి ఇంకొక విషయం కూడా గౌరవ సభ్యులు మెన్షన్ చేయడం జరిగింది. క్లియరెన్సెస్ లేకుండా ఎట్లా ఇచ్చారని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు 2008 సంవత్సరం లోనే క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్‌కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏప్రిల్, 2009 లోనే క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. దీనితోబాటు దాదాపుగా 15 క్లియరెన్సులు వాళ్లు తెచ్చుకున్నారు. ఎందుకంటే ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండదు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో క్లియరెన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఎయిర్‌పోర్టు అథారిటీ పర్మిషన్ గానీ, డిఫెన్స్ నుండి గాని, కోల్‌కు సంబంధించిన క్లియరెన్సు గానీ, ఫారెస్టు డిపార్టుమెంటు నుండి క్లియరెన్సు గానీ ఈ విధంగా 15 క్లియరెన్సులు వాళ్లు తెచ్చుకోవడం జరిగింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం మరొకసారి దీన్ని సమీక్షించాలనే నిర్ణయం కేంద్ర మంత్రి గారు తీసుకోవడం జరిగింది. 7 వ తారీఖున రెవ్యూ చేస్తామని కూడా ఆయన చెప్పడం జరిగింది. అప్పటి వరకు దీన్ని ఆపమని కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం ఇవ్వడం జరిగింది. 7 వ తారీఖున వాళ్లు రెవ్యూ చేసి, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. క్లియరెన్సులు ఇచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఆ రోజు అక్కడ జరిగిన సంఘటన వల్ల కొన్ని ఇళ్లు ఏవైతే డ్యామేజీ జరిగాయో ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారు, జిల్లా మంత్రి గారు మాట్లాడటం జరిగింది. అక్కడ ఇళ్లు ఏ విధంగా కాలిపోయాయో ఇప్పటికే విచారణకు ఆదేశించడం జరిగింది. దానితో బాటుగా అక్కడ నష్టపోయిన వాళ్లకు ఇళ్లు ఇవ్వడం గానీ మొన్న కాల్పుల్లో చనిపోయిన వారికి ఇప్పటికే రూ.5 లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది. మిగతా గాయపడ్డ వారికి ప్రభుత్వం తరఫున ట్రీట్‌మెంటు ఇప్పించడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం నష్టపోయిన వారికి, వరి కుప్పలు నష్టపోయిన వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది.

నేను ఒక విషయం సభ దృష్టికి తీసుకు వస్తాను. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటున్నాం, పెట్టుబడులు రావాలంటున్నాం. పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వాళ్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. పెట్టుబడులు పెడుతూ కంపెనీలు డెవలప్ చేయాలని వస్తున్నప్పుడు కంపెనీలను ఆహ్వానిస్తూ వాళ్లను ఎంకరేజ్ చేస్తున్నప్పుడు ఇక్కడ యువతకు కూడా ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందనే విషయం మనందరికీ తెలుసు. ఈ రోజు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు గానీ ప్రజల ధన, మాన, ప్రాణాలు గానీ కాపాడవలసిన బాధ్యత పోలీస్ డిపార్టుమెంటుకు ఉంటుంది. ఆ విధి నిర్వహణలో మాత్రమే పోలీసులు అక్కడకు వెళ్లడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇలాంటి ప్రాజెక్టులు వస్తున్నప్పుడు, ఆ ప్రాజెక్టుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ప్రజలకు కావలసినవి ప్రభుత్వం తరఫున ఇప్పించడానికి బాధ్యతగా ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సభ లోపల ఒక మాట, సభ బయట ఒక మాట మాట్లాడుతూ ఉంటే అది కరెక్ట్ స్టాండ్ అనిపించుకోదు. ఎందుకంటే గౌరవ ప్రతిపక్ష నాయకులు అక్కడ మాట్లాడుతూ తప్పకుండా నేను ప్రభుత్వాన్ని నిలదీస్తాను, ఇది అన్యాయం, ఇది ఆపుతాను అని చెప్పడం జరిగింది. కాని దాన్ని ఆపడం కాదు, నిజంగానే రాష్ట్రానికి రావలసిన పెట్టుబడులను ఆహ్వానిస్తూ

రాష్ట్ర ప్రభుత్వం తరఫున కావలసిన సహకారాన్ని అందించడానికి, అక్కడ ఉన్న ప్రజల ఇబ్బందులను తీర్చడానికి ప్రతిపక్షం వాళ్లు కూడా సహకరిస్తే బాగుంటుంది. ప్రతీదీ రాజకీయ లబ్ధి పొందడానికి చూడొద్దని మనవి చేస్తున్నాను.

నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాకరాపల్లికి వెళ్లి చంద్రబాబు నాయుడు గారు ఏ విధంగా మాట్లాడారో అదే విధంగా ఈ సభలో కూడా ప్రభుత్వాన్ని అడిగేవారు. కానీ అక్కడేమో వాళ్ల నాయకులు కొంత మంది ఆయనతో ఫాలో కాకుండా అక్కడ ప్రజలతో మీ వాళ్లు ఈ విధంగా చేస్తున్నారు అని చెప్పినప్పుడు...... ఎందుకంటే అక్కడున్న వాళ్లల్లో కొంత మంది వీళ్ల పార్టీ వాళ్లు కూడా ప్లాంట్ కావాలని కోరుకోవడం జరుగుతోంది. టిడిపికి సంబంధించిన వాళ్లు కూడా ప్లాంట్ రావాలని కోరుకుని కలెక్టర్ దగ్గరకు వెళ్లి ప్లాంట్ ఖచ్చితంగా రావాలి, దీనికి ఏ విధంగానైనా సహకరించండి, ప్రజలందరితో మీరు మాట్లాడండి అని చెప్పడం జరిగింది. అక్కడ ఒక స్టాండ్, ఇక్కడ ఒక స్టాండ్ తీసుకుని దయచేసి ప్రజలను గందరగోళంలో పడేయొద్దు అని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వస్తున్న వాళ్లను దయచేసి ఆందోళనకు గురి చేయవద్దని మరొకసారి సభ ద్వారా మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడ ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్లకు కావలసిన అవసరాలు, డ్రెయిన్స్ కట్టడం గానీ, హౌసింగ్ గానీ ఇలాంటి వన్నింటికి సంబంధించి చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

(టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER: On the protest? I can allow only on protest. I will allow only protest.

(Interruptions)

Let him complete his protest.

మ.1.10

శ్రీ డి. నరేంద్రకుమార్‌: అధ్యక్షా, బాధ్యత కలిగిన మంత్రులు, ప్రజలకు బాధ్యత వహించాల్సిన మంత్రులు, జరిగిన సంఘటనలకు తమ విచారాన్ని వ్యక్తం చేయాల్సిన మంత్రులు, అక్కడున్న ప్రజలకు ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించాల్సిన మంత్రులు ఇవాళ ఎంత బాధ్యతారాహిత్యంగా మమ్మల్ని..

(ఈ దశలో చంద్రబాబు నాయుడు గురించి చెప్పవయ్యా.. అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

చంద్రబాబు నాయుడు గురించి గాని, మమ్మల్ని గురించి గాని ఈ సభలో ఎన్నో ఆరోపణలు గత ఆరు సంవత్సరాల నుండి మీరు చేస్తూనే వున్నారు. ఒక్క అంగుళం కూడా ఏమీ చేయలేకపోయారనే విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. మంత్రులు చెబుతున్నారు అధ్యక్షా. ఏదో మా హయాంలో జరిగిన అంగన్‌వాడీ వర్కర్లు, విద్యుత్‌పై జరిగిన ఉద్యమంలో కాల్పుల్లో మరణించిన వారి విషయం గురించి చెప్పారు.

(ఈ దశలో కాల్దరి గురించి చెప్పవయ్యా.. అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

కాల్దరి సంఘటనప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఆ రోజే అక్కడికి వెళ్లారు. అది గుర్తుపెట్టుకోవాలి. రైతుల దగ్గరకు వెళ్లారు, అలాగే అక్కడున్న అధికారుల మీద చర్యలు తీసుకున్నారు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. అందుకే గొర్రె కసాయివాడిని నమ్మినట్లు ప్రజలు మిమ్మల్ని నమ్మితే, మీకు అధికారాన్నిస్తే ఒక గంగవరం, ఒక ముదిగొండ, ఒక సోంపేట, ఒక కాకరాపల్లి ఇలా ఎంతమంది ప్రాణాలు ఈ ప్రభుత్వం బలిగొంటుందని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రజల శవాల మీద మీరు రాజ్యమేలాలంటే, ప్రజలను కాల్చి చంపి వాళ్ల శవాల మీద రాజ్యమేలాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుంటే అది మీ తప్పు సార్, మాది కాదు.

(ఈ దశలో మంత్రులు శ్రీ కె. పార్థసారధి మరియు శ్రీ దానం నాగేందర్ గార్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, తమ స్థానాల వద్ద నిలబడి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉప సభాపతిని పదేపదే కోరసాగారు)

MR. DEPUTY SPEAKER: I will give you opportunity. I will give you opportunity.

శ్రీ డి. నరేంద్రకుమార్ః ఎందుకంటే అధ్యక్షా.. మంత్రులు చెబుతున్నారు. నిజమే సార్. ప్రజలు మిమ్మల్ని నమ్మితే, పోలీసు తూటాలతో మీరు ప్రాణాలు తీస్తే, చివరికి ఇక్కడ మాట్లాడటానికి, సమర్థించుకోవడానికి ★★• పడాల్సిన మీరు ★★గా, ★★గా సమర్థించుకునే ప్రయత్నం చేస్తూ వుంటే మాకు ఆవేదన కలుగుతోంది. ఎందుకంటే మంత్రులు చెబుతున్నారు..

(ఈ సందర్భంలో మంత్రివర్యులు శ్రీ కె. పార్థసారధి గారి నుండి అభ్యంతరం)

మంత్రి గారు చెబుతూ వున్నారు. ఆ రోజు మీరు చెప్పిన వాటికే నేను చెబుతున్నాను. అధ్యక్షా, మంత్రులు నన్ను అడిగారు.

MR. DEPUTY SPEAKER: I will give you. You will have the final say. I will give you opportunity.

శ్రీ డి. నరేంద్రకుమార్ః సార్, ఆ రోజు ప్రజాభిప్రాయ సేకరణ గురించి చెబుతున్నారు. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారధిః నీకు మాట్లాడే అర్హతే లేదు. (మైకు లేదు)

శ్రీ డి. నరేంద్రకుమార్ః అర్హత మాకుందో, మీకుందో ప్రజలు తేలుస్తారు. ఇదే సభలో రాజశేఖర్ రెడ్డి గారు ఇక్కడ వుండి, మాలాంటి వాళ్లను చూపెట్టి ఈ 46 మందిలో ఎంతమంది తిరిగొస్తారో చూస్తామనంటే, 46 మంది 92 మంది అయ్యి ఈ సభకు వచ్చామనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. కాబట్టి, మీ సర్టిఫికెట్లు మాకు అవసరం లేదు. మాక్కావాల్సింది ప్రజల నమ్మకం, ప్రజల విశ్వాసం. ప్రజలది కావాలి గాని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మీదో, మీ మంత్రుల సర్టిఫికెట్లో కాదు. మాలాంటి వాళ్ల గురించి ఆ రోజు

• Expunged as ordered by the Chair.

రాజశేఖర్ రెడ్డి గారు అక్కడ నిలబడి, చేతులెత్తి మా వైపు చూపెట్టి ఎంతమంది తిరిగొస్తారో చూస్తామనంటే మేమందరం కూడా తిరిగి ప్రజల చేత ఎన్నుకోబడి ఇక్కడికి వచ్చామనే విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. అదీ తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలకున్న విశ్వాసం. 46 మంది 92 మందిమి అయ్యాం, మీరు 155 కి పడిపోయారనే విషయం గుర్తుపెట్టుకోమని నేను కోరుతున్నాను. అధ్యక్షా..

MR. DEPUTY SPEAKER: On the subject. On the subject.

శ్రీ డి. నరేంద్రకుమార్ః అధ్యక్షా, మంత్రులు చెబుతున్నారు. ఏం చెబుతున్నారు వాళ్లు. నిజమే ఈ ప్రాజెక్టులో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఆ ప్రజాభిప్రాయ సేకరణ జరిగిన సమయంలో ప్రజల నుండి అభ్యంతరాలు లేకుండా వుండొచ్చు. దాన్ని నేను కూడా కాదనను. మీరు చెబుతున్నారు. ఎవరైనా కానివ్వండి. అప్పుడు అచ్చన్నాయుడు గారు కావొచ్చు, ఇవాళ ఎమ్మెల్యేగా ఇంకొకరున్నారు. కాబట్టి, ఇవాళ మేం కోరుతోందేమంటే హోం మంత్రి గారు చెబుతున్నారు. ఆరు నెలల నుండి అక్కడ ఉద్యమం జరుగుతోంది. పలువురు మంత్రులు మాట్లాడారు, వాళ్లు కూడా ఒప్పుకుంటున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదు. అక్కడ జరిగిన తప్పుల వల్ల ప్రజల యొక్క పొలాలు మునిగిపోయాయి, ముంపుకు గురైపోయాయని సాక్షాత్తూ మంత్రులే ఇక్కడ మాట్లాడి, అక్కడేమో పోలీసుల చేత ప్రజల మీద కాల్పులు జరిపించి, వాళ్ల ప్రాణాలు తీస్తే వాళ్ల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలదా? వాళ్ల ఆస్తులు ధ్వంసం చేశారే! మీరిక్కడ ఎంతో చెబుతున్నారు. అయ్యా పొరపాట్లు జరిగాయి, పొలాలు మునిగాయి, ఇబ్బందుల పాలు పడ్డామని చెబుతున్నారే! మరి అటువంటి ఇబ్బందులు వచ్చినప్పుడు పోలీసులను పెట్టి ఫ్యాక్టరీలో లెటరిచ్చారని, ఆ లెటరును పెట్టి పెట్టుబడిదారులకు.. మంత్రి గారు చెబుతున్నారు. ఈ సంఘటనలో 200 మంది పోలీసులున్నారట. హోం మంత్రి గారూ.. ఆ ప్రాంతంలో మీరు 2 వేల మంది పోలీసులను పెట్టారు. గ్రామాల చుట్టూ కంచెలు వేశారు. గ్రామాల్లోకి ఎవ్వరినీ వెళ్లనీయకుండా చేసిన మాట వాస్తవం కాదా అనేది ఒక్కసారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఒక్కసారి..

(మీరు గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి – అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

మేము కాదు. మీరు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకుని చెప్పండి. ఏ విధంగా అక్కడున్న ప్రజల్ని, పోలీసులను పెట్టి ఏ విధంగా నానా ఇబ్బందులు పెట్టిందీ.. పిల్లిని గదిలో పెట్టి కొడితే ఏ విధంగా తిరగబడుతుందో, వీళ్లు చేసిన చర్యల వల్ల, వీళ్లు హింసించిన విధానం వల్ల ప్రజలు తిరగబడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది ప్రభుత్వం తప్పు కాదా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఇవాళ బాధ్యత కలిగిన మంత్రులే– అయ్యా ఇవ్వాళ ఈ పొరపాట్లు జరిగాయి, ఈ పొరపాట్ల వల్ల అక్కడ పొలాలు మునిగిపోయాయి, ప్రజల్లో ఆందోళన వుందని చెప్పారే. అటువంటప్పుడు పోలీసులను ఆపి, ఆ యొక్క ఆందోళనల్ని, అపోహల్ని మరి కొంత సమయం తీసుకుని తొలగించవలసిన బాధ్యత లేదా? పిట్టల్ని కాల్చినట్టు కాల్చుతారా? ప్రైవేట్ కంపెనీ ఒక లెటర్ ఇవ్వగానే, కలెక్టర్ లెటర్ పంపగానే మీరు పోలీసులను పంపించి మీరు ఏది చెయ్యాలనుకుంటే అది చేసేస్తే ఇది ప్రజా పరిపాలన అవుతుందా అధ్యక్షా.

కాబట్టే, మేము మంత్రి గారిని అడిగాము. అధ్యక్షా, చాలా చెబుతున్నారు. హోం మంత్రి గారు ఒక పెద్ద సందేశమిచ్చారు. ప్రతిపక్షాలుగా పెట్టుబడులను ఆహ్వానించాలి, సహకరించాలి. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ పరంగా ఈ రాష్ట్రం అభివృద్ధిని మేము కోరుకుంటున్నాం. ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని మా

నాయకుడు చంద్రబాబు నాయుడు గారు కోరుకుంటున్నారు. తప్పనిసరిగా మొదటే ఈ సభలో చెప్పారు. తెలుగుదేశం పార్టీ పరంగా క్రియాశీలకంగా ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని చెప్పారు. మంత్రి గారు చెబుతున్నారు. అమ్మా! ప్రభుత్వంలో వున్న మీకు.. సరే ప్రతిపక్షాలుగా ఇవాళ అక్కడ జరిగిన సంఘటనలు గాని, ప్రజల యొక్క ఆందోళనలను గాని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును ఆపాలని మేము కోరితే మమ్మల్ని తప్పుపడుతున్నారే! ప్రజలు మీకు అధికారాన్నిస్తే, ఆ ప్రాంతంలోవున్న ప్రజానీకం మీకు ఓట్లు వేసి, మీకు అధికారాన్ని అప్పజెప్తే ఆ ప్రజల యొక్క అపోహల్ని గాని, భయాందోళనల్ని గాని విశ్వాసంలోకి తీసుకుని మేమున్నామంటూ ఒక ఆత్మ స్థైర్యాన్నివ్వాల్సిన బాధ్యత మీకుందా, లేదా అనేది ముందు చెప్పాల్సిన అవసరం వుంది అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: Narendra Kumar garu, complete your protest.

శ్రీ డి. నరేంద్రకుమార్ః అటువంటి విశ్వాసాన్ని మీరు ఇవ్వకుండా, ప్రజల్లో వున్న అపోహల్ని తొలగించకుండా.. ఆరు నెలలు కాదు అధ్యక్షా. ఇంకో ఆరు నెలలు తీసుకోండి. మీకు పోయేదేంటి? ఫ్యాక్టరీ వాళ్లు ఆరునెలలు వాళ్ల సామానులు పోయేదానికి ఇబ్బంది అని ఒక లెటరిస్తే, మీరు ఈ విధంగా పోలీసుల చేత దమనకాండ చేయించడం ఎంతవరకు అది కరెక్టు అధ్యక్షా. మేము కోరేది ఒక్కటే. ఈనాడు..

(ఈ దశలో అధికార పక్ష సభ్యులైన శ్రీ టి. విజయ్‌కుమార్ గారు – చెప్పిందే ఎన్నిసార్లు చెబుతావయ్యా అని అన్నారు)

రెండు సార్లు కాకపోతే పదిసార్లు చెబుతామయ్యా. వింటే విను, లేకపోతే బయటకెళ్లు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నరేంద్ర కుమార్ గారూ.. కంప్లీట్ చేయండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ః సార్, మేము కోరేది ఒక్కటే. ఇవాళ ఆ ప్రాంతంలో అభివృద్ధి జరిగితే అది ఎవరికి కావాలి సార్? ఆ ప్రాంతంలో వున్న ప్రజల కోసం జరగాలి, వాళ్ల జీవన ప్రమాణాలు పెరగాలి, వాళ్లకున్న ఆస్తులు పెరగాలి, వాళ్లు చక్కగా బ్రతకాలి. కానీ వాళ్లు ఈ ప్రాజెక్టు మారిన పరిస్థితుల్లో మాకు వద్దు మహాప్రభో అంటే ప్రభుత్వం మేము కడతామనంటే, వాళ్ల ప్రాణాలు తీసి కడతారా అధ్యక్షా? ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం లేదా?

MR. DEPUTY SPEAKER: You are coming back to the same point over and over again.

శ్రీ డి. నరేంద్రకుమార్ః కాబట్టి, మేము కోరేది ఒక్కటే మంత్రి గారూ. మేము స్పష్టమైన డిమాండ్సు చెప్పాం. మంత్రి గారిని స్పష్టమైన డిమాండ్స్ మేము కోరాం. ఎందుకంటే వాళ్లు చెబుతున్నారు. వాళ్లున్నారా, వీళ్లున్నారా అని. ఇవాళ నేను అడుగుతున్నాను. ఒక కంపెనీ ఇవాళ ఒక పెద్ద అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చింది.

MR. DEPUTY SPEAKER: You are repeating the same thing over and over again.

శ్రీ డి. నరేంద్రకుమార్ః సార్, నేను చెప్పేది వినండి సార్. అడ్వర్టయిజ్‌మెంట్లో ఎవరెవరు ఆ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారో చెబుతున్నారు.

MR. DEPUTY SPEAKER: Narendra Kumar garu, please be restraint. Please be practical.

శ్రీ డి. నరేంద్రకుమార్ః మీరొక్కసారి ఆ వివరాలు తెప్పించి సభ ముందు పెట్టండి. ఎందుకంటే, మా దృష్టికి వచ్చింది నేను చెబుతున్నాను. అపర్ణ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్. దాన్లో ప్రాజెక్టు ఇచ్చినప్పుడు, దాన్లో సైనీ హైడ్రో పవర్‌కు సంబంధించి పదివేల షేర్లు పెట్టుబడి పెట్టారు. అదే..

MR. DEPUTY SPEAKER: Confine yourself to the statement.

శ్రీ డి. నరేంద్రకుమార్ః ఎందుకంటే, వాళ్లు చెబుతున్నారు అధ్యక్షా. ఆ ప్రాజెక్టులో రవీంద్రనాథ్ రెడ్డి గారు, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి అల్లుడు అనిల్ కుమార్ పేర్ల మీద షేర్లున్నాయి. వై.ఎస్. జగన్ గారికి సంబంధం వుంది. ఇవన్నీ బయటకు రావాలంటే మీరు జ్యుడీషియల్ ఎంక్వైరీ వేస్తేనే సార్ బయటకు వచ్చేది. (మైకు కట్ చేయబడింది)

MR. DEPUTY SPEAKER: Yes. Leave it there. Kanna Babu garu.

మ.1.20

శ్రీ కె.కన్నబాబు ః అధ్యక్షా, దీనిని కేవలం శాంతి భద్రల సమస్యగా మనం చర్చిస్తున్నాం. శాంతి భద్రతల కోణంలో మాత్రమే మనం చూస్తే, ఇక్కడితో ఇలాంటి సంఘటనలు ఆగిపోతాయని చెప్పలేము. విధాన పరమైన లోపాలు ఉన్నప్పుడు, మనం చేసుకున్న ఒప్పందాలలో సమస్యలు ఉన్నప్పుడు, మౌలికంగా వాటిని గుర్తించకుండా కేవలం శాంతి భద్రతల సమస్యగా భావించకూడదు. ఒక్క శాంతి భద్రతల సమస్య మాత్రమే అయితే, సోంపేట తరువాత కాకరాపల్లిలో కాల్పులు జరిగుండేవి కావు. ఇప్పుడు జరిగిన కాకరాపల్లి సంఘటనతో ఆగిపోతాయని కూడా చెప్పలేము. ఎందుకంటే, కోస్తా తీరం మొత్తంలో దాదాపు 60 వేల మెగావాట్ల మర్చెంట్ ప్లాంట్లకు, ఇతరత్రా ప్లాంట్లకు అనుమతులిచ్చి ఉన్నాము. కాబట్టి, ఎక్కడ విధానపరమైన లోపం ఉందనేది మనం గమనించాలి. మనం భూమిచ్చి, నీరిచ్చి, కాలుష్యాన్ని భరించి, చివరకు వారి దగ్గర కరెంటు కొనుక్కోవడానికి క్యూలో నిలబడాల్సిన పరిస్థితులు ఈ రోజు దాపరించాయి. ప్రక్క నున్న ఒరిస్సా రాష్ట్రంలో మర్చెంట్ ప్లాంట్లకు వారు వెళ్లి టెండర్ల ద్వారా కరెంటు కొనుక్కునే పరిస్థితి లేదు. కచ్చితంగా ప్రయారిటైజ్ చేసి మాకు కొంత కరెంటు ఇవ్వండని తీసుకుంటున్నారు. అదే విధంగా పొల్యూషన్ కంట్రోల్‌కి సంబంధించి 5 శాతం సెస్‌ని కూడా వాళ్లక్కడ విధిస్తున్నారు. దానిని కూడా మనం చేయడం లేదు. అంటే మీరు మౌలికమైన సమస్యల్ని, మౌలికమైన విధానపరమైన లోపలను వదిలేసి మనం మాట్లాడుకుంటే ప్రయోజనం ఉండదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వెళ్లినప్పుడు ఎర్రం నాయుడు గారు ఎందుకు రాలేదు? ఇలాంటివన్నీ పార్టీకి సంబంధించి వాళ్లు చర్చించుకుంటారు. దాని మీద కన్నా విధానపరమైన లోపాల పైన దృష్టి పెట్టినట్లయితే బాగుంటుందనేది నా అభిప్రాయం. ఎందుకంటే అది వారి అంతర్గత విషయం. వారి మధ్య ఏదైనా సమస్య ఉండి ఉండవచ్చు. రెండవదిగా, శ్రీ డి.నరేంద్ర కుమార్ గారిని కూడా ఒక సభ్యుడిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల్ని గొర్రెలతో పోల్చవద్దు – అదే గొర్రెలు మిమ్మల్ని కూడా అధికారంలోకి తీసుకొచ్చాయని

మేమంటే బాధపడాల్సి ఉంటుంది. అది చాలా తప్పు, దయచేసి విత్‌డ్రా చేసుకోమని తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులు కొందరు 'మ్యాచ్ ఫిక్సింగ్, మ్యాచ్ ఫిక్సింగ్' అన్నారు.)

మ్యాచ్ ఫిక్సింగ్ కాదు, ఫిక్సింగే.. మ్యాచ్ ఫిక్సింగ్ కాదు, డైరెక్ట్ ఫిక్సింగ్. మ్యాచ్ ఫిక్సింగ్ ఎక్కడిది – డైరెక్ట్ ఫిక్సింగ్. మ్యాచ్ ఫిక్సింగులు మీరు చేసుకుంటున్నారు. బయట ఒకటి లోపల మరొకటి మాట్లాడుతున్నారు. మ్యాచ్ ఫిక్సింగులు మీరు చేసుకుంటున్నారు. ఎర్రం నాయుడు గారు ఎందుకు రాలేదంటే కోపపడుతున్నారు తప్ప, విధాన పరమైన లోపాలేమైనా ఉన్నాయా అని మీరెందుకు అడగరండీ? ఎర్రం నాయుడు గారు ఎందుకు రాలేదంటే కోపపడుతున్నారు. విధాన పరమైన లోపాలున్నాయి, మనం అన్ని రకాల వనరులనిచ్చి కరెంటును ఎందుకు కొనుక్కోవాలి? మనం అధిక ధరలు చెల్లించి ఎందుకు కరెంటు కొనుక్కోవాలని ఎందుకు అడగరండీ? విధానపరమైన లోపాలను వదిలేస్తున్నారంటే ఖచ్చితంగా ప్రతిపక్షంగా ఫెయిలౌతున్నట్లే .. ప్రధాన ప్రతిపక్షానికి తమరి ద్వారా నేను సూచిస్తున్నాను అధ్యక్షా, విధాన పరమైన లోపాలను గురించి మాట్లాడమని చెప్పండి. అలాగే, గౌరవ సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్‌గారిని తమరి ద్వారా అడుగుతున్నాను, దయచేసి గొర్రెలు అనే పదాన్ని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. చనిపోయిన కుటుంబాల వారికి రూ.5 లక్షల చొప్పున పరిహారమిచ్చామని చెబుతున్నారు. ఆ రూ.5 లక్షల పరిహారం సరిపోదు. దయచేసి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి రూ.10 లక్షల పరిహారాన్ని ఇవ్వాలని మా పార్టీ తరఫున కోరుతున్నాం. అదే విధంగా గాయపడిన వారికి కూడా ఇప్పుడు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సరిపోదు. ఆ ఎక్స్‌గ్రేషియాను పెంచాలని కోరుతున్నాము. అదే విధంగా, వరి కుప్పలు దగ్ధమైనా వారికి, ఇల్లు తగలబడి నష్టపోయిన వారికి కూడా నష్ట పరిహారమిస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అల్‌రెడీ అనౌన్స్ చేశారండీ.

శ్రీ కె.కన్నబాబు : ఆ అమౌంటు సరిపోదు అధ్యక్షా, బయట డిమాండు ఉంది. దాని పైన కూడా సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాము.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గాదె వెంకట్ రెడ్డి, శ్రీ మల్లు భట్టి విక్రమార్క, తమకు అవకాశమివ్వ వలసిందిగా గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ఈ పక్షమైనా ఆ పక్షమైనా ఏ పక్షమైనా కూడా అందరం బాధపడవలసిన సంఘటనలు కొన్ని రాష్ట్రంలో జరిగినప్పుడు, అందరం కూడా దాని విషయంలో సానుభూతిగా లోతుగా పరిశీలించి, ఆ నష్టం జరిగిన వారికి న్యాయం చేయడానికి కావలసిన పద్ధతిలో ఎవరేమైనా మాట్లాడుకోవచ్చు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు కూడా, ఒకరి పైన ఒకరం ఆరోపణలు చేసుకొని అసలు సంఘటనను – అసలు విషయాలను మరుగున పడేసి ఈ రకమైన కొంత అదనపు చర్చ ..

(అంతరాయం)

సరే, గొర్రెలో మేకలో ఎవరన్నా తప్పే దానిని ఖండిస్తున్నాం. ఇటువంటి కొన్ని ముఖ్యమైన సంఘటనలు జరిగినప్పుడు దీని పైన చర్చ జరుగుతున్నప్పుడు కొంచెం జాగ్రత్తగా ఆ సంఘటనకే పరిమితమై దాని పైన లోతుగా చర్చించుకొని వారికి న్యాయం జరిగే పద్ధతిలో మాట్లాడుకుంటే ఎవరికైనా గౌరవంగా ఉంటుంది. బాధితులకు కూడా న్యాయం జరుగుతుంది. కానీ, అది డీవియేటై, మరలా ఎటేటో పోయి ఒకరి పైన ఒకరు ఆరోపణలు చేసుకొని, అసలు సబ్జెక్టు ప్రక్కకు పోయే విధంగా మాట్లాడుకుంటే అది ఏ పక్షం వారికైనా సరైన పద్ధతి కాదు, బాధితులకు న్యాయం జరగదు. నేను ఒక్కడిని ఉన్నా దయచేసి గమనించమని గౌరవ సభ్యులకు సూచన చేస్తున్నాను. అది అర్థం చేసుకొని పాటిస్తారా లేదా అన్నది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ఇప్పుడు గౌరవ మంత్రి గారు చెప్పిన అంశంలో మన రాష్ట్రానికి పరిశ్రమలు రావాలని అందరం కోరుకుంటున్నాం. పరిశ్రమలు రావాలి, ఆ పరిశ్రమలలో అనేక మందికి ఉద్యోగ అవకాశాల ద్వారా ఉపాధిని కల్పించాలని, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలని అందరం కోరుకుంటాం. కానీ, పరిశ్రమలు రావాలనే పేరుతో కొంత మందికి అన్యాయం చేసి, మరి కొంత మందికి ఉపాధి లేకుండా చేసే కార్యక్రమాన్ని తీసుకోవడం సరైనది కాదు. పరిశ్రమలు రావడం వల్ల ఒకరికి నష్టం జరిగినా పది మందికి మేలు జరిగితే ఎవ్వరు కూడా దానిని వ్యతిరేకించరు. కానీ, ఇప్పటి వరకు ఆ ప్రాంతంలో ఆ భూముల మీద ఆధారపడి జీవనం గడుపుతున్న వందలాది మంది పేదవాళ్లు, మత్స్య కార్మికులకు అన్యాయం జరిగేటువంటి ఉపాధి లేకుండా చేసే విధంగా, వారికి నష్టం జరిగే పద్ధతులో ఒక సమస్య వచ్చినప్పుడు, అటువంటి చోట వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం తరఫున మీరు బాధ్యత తీసుకొని, మీకెవ్వరికీ అన్యాయం జరగదు, మీ ఉపాధి పోదు, మేం గ్యారంటీ ఇస్తున్నాము, ఈ పరిశ్రమలో ఇస్తాము, లేకపోతే ఈ రకంగా ఇస్తాము. దీనికి ప్రత్యామ్నాయంగా భూములిస్తామని చెప్పేసి, వారికి గ్యారంటీ కల్పించి, వాళ్లను కన్విన్స్ చేసి, వాళ్లను ఒప్పించి మెప్పించి, అక్కడ పరిశ్రమకు అనుమతినిచ్చి, పరిశ్రమను కట్టడానికి కావాల్సిన సహకారాన్ని అందించాలి గానీ.. కొంత మందికి ఉపాధిని కల్పించాలనే పేరుతో ఉన్న వాళ్లకు ఉపాధి లేకుండా చేసే కార్యక్రమాన్ని ఏ ప్రభుత్వం తీసుకున్నా అది సరైనది కాదు. అందుకని ఈ రకంగా చేయాలని మేము కోరుతున్నాం.

ఈ జరిగిన సంఘటన ఏదైతే ఉందో అది ఏమాత్రం సరైనది కాదు. చాలా అన్యాయం జరిగింది. కాబట్టి, చనిపోయిన కుటుంబాలకు మేం కోరిన ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు దయతోటి సానుభూతిగా ఆలోచించి రూ.5 లక్షలు వెంటనే ప్రకటించారు సంతోషమే, కానీ రూ.5 లక్షలు కాదు సార్, వారిని అన్యాయంగా చంపారు. అది ప్రభుత్వం తరఫు నుంచి పొరపాటుగా జరిగింది కాబట్టి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. అదే విధంగా, తీవ్రంగా గాయపడిన వారందరికీ కూడా పెద్ద మొత్తంలో ఎక్స్‌గ్రేషియానిచ్చి, ఎవరికైతే దెబ్బలు తగిలాయో పూర్తిగా వారు కోలుకునే వరకు ప్రభుత్వ పరంగా వైద్య సహాయాన్ని అందించండి. అదే విధంగా దీని పైన న్యాయ విచారణ జరగాలి. దీనికి సంబంధించిన బాధ్యుల పైన, అధికారులు చేసిన కొన్ని తప్పుల వల్ల కూడా ప్రభుత్వం మొత్తం బదనాం కావాల్సిన పరిస్థితి వస్తోంది.

మ.1.30

ఇంత పెద్ద నష్టం జరిగింది, ఇంత పెద్ద సంఘటనకు బాధ్యులెవరు? దీనిని చాలా లోతుగా పరిశీలించి సమగ్రమైన విచారణ చేసి దానికి బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకోవాలి. అదే విధంగా, ఆ ప్రాంతంలో కట్టే ప్రాజెక్టులన్నింటిపైన అనేకమైన అపోహలు, అనుమానాలున్నాయి. దీని గురించి అఖిల పక్ష సమావేశాన్ని పెట్టండి. వాటన్నింటిపైన రెవ్యూ చేద్దాం. అందరం కలిసి రెవ్యూ చేస్తే చాలావరకు కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. ఆ రకంగా అఖిలపక్ష సమావేశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జయ ప్రకాష్ నారాయణ్ః అధ్యక్షా, చాలా నిర్దిష్టమైన అంశాలను నేను మీ దృష్టికి తీసుకొస్తున్నాను అవి (1) మంత్రులు వారి వివరణ ఇస్తున్నప్పుడు అభివృద్ధికి రాష్ట్రంలో విద్యుత్ కావాలి కాబట్టి ఈ ప్రాజెక్టులు అవసరమన్నారు. నాకు అర్థమైనంత వరకు ఇది మర్చంట్ పవర్ ప్లాంట్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విధిగా ఒక్క యూనిట్ కూడా ఇవ్వాలనే నిబంధన గానీ విద్యుత్ ఒప్పందం గానీ లేదు. కాబట్టి మన రాష్ట్రం అభివృద్ధి కోసం మాత్రం కాదు. సభను పక్కదోవ పట్టిస్తున్నారు. దీని గురించి మాకు స్పష్టమైన వివరణ కావాలి. ఎందుకంటే ఈ సభలో కూర్చుని చాలా క్యాజువల్‌గా మాట్లాడటం మంచిది కాదు. సభ ద్వారా వాస్తవాలు ప్రజలకు స్పష్టంగా తెలియాలి. (2) డ్రెయిన్ లేకపోవడం వల్ల, పల్లపు ప్రాంతాన్ని మెరక చేయడం చేత రెండు గ్రామాలలో పంటలు మునిగిపోయి నష్టం వాటిల్లింది కాబట్టి ప్రజలలో ఆందోళన వచ్చింది. మంత్రులు ఇప్పుడు డ్రెయిన్ నిర్మాణం చేయిస్తున్నామని చెప్పారు. మరి జిల్లా యంత్రాంగానికి ఇప్పటి దాకా డ్రెయిన్ లేదనే విషయం కనిపించలేదా?

శ్రీ కె. పార్థ సారధి (మైకు లేకుండా ) అధ్యక్షా, ఇదివరకే డ్రెయిన్ నిర్మించారు. కాకపోతే గత సంవత్సరం వచ్చిన అధిక వర్షాల వల్ల ఆ డ్రెయిన్ సైజు, సామర్థ్యం సరిపోలేదని మాత్రమే చెప్పారు. వర్షాకాలంలో పడవలసిన వర్షపాతం రెండు మూడు రోజులలోనే ఈ రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో పడింది. దాని మూలంగా డ్రైనేజ్ సైజు సరిపోక పంట పొలాలు మునిగాయని చెప్పారు.

డా. జయ ప్రకాష్ నారాయణ్ః అధ్యక్షా, నేను మంత్రిగారిని వ్యక్తిగతంగా తప్పు పట్టడం లేదు. నేను చెప్పేదేమిటంటే నిజంగా అక్కడ సమస్య ఉందని తెలినప్పుడు, వర్షాలు వచ్చింది వర్షాకాలంలోనే అంటే జూలై, ఆగస్టు, సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో వర్షాలు వచ్చాయి. దీన్ని గురించి ప్రజల నుంచి ఉద్యమం, ఆందోళన వచ్చినప్పుడు ప్రస్తుతమున్న డెయిన్ సరిపోక పంటలు మునిగిపోతున్నాయి, దానిని పరిష్కారం చేస్తామని ఎందుకు ఒప్పించలేకపోయారు? ఎందుకు ప్రభుత్వానికి చెప్పలేకపోయారు? ముందు జాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదు? నేను మంత్రులను తప్పు పట్టడం లేదు. అది జిల్లా అధికారుల బాధ్యత.

మూడవది, నేను ఇందాక ప్రస్తావించాను గానీ దాన్ని గురించి ఎవరూ మాట్లాడటం లేదు. సీనియర్ మంత్రులు బహిరంగంగా ప్రభుత్వం తప్పు చేస్తున్నదని వ్యాఖ్యానించిన మాట వాస్తవమా? ఆ వ్యాఖ్యను ఉపసంహరించుకుంటారా లేదంటే ఒప్పుకుంటారా? ఈ సభ అంటే ప్రభుత్వానికి సమిష్టి బాధ్యత ఉన్నదా లేదంటే ఎవరి దారిన వారు పోతారా? ఇప్పుడు ఈ మాట ఎందుకు ప్రస్తావించాల్సి వస్తుందంటే ఇవ్వాళ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఉమ్మడిగా సమిష్టి బాధ్యత వహిస్తున్నదనే భావం ప్రజలకు కలగడం లేదు. ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు మాట్లాడుతున్నారు. మనమున్నది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో. ఈ సభలో మీకు మెజారిటీ మద్దతు ఉండి మీరు ప్రభుత్వం నడుపుతున్నంతవరకు ఈ సభకు మీరు సమిష్టిగా, ఉమ్మడిగా బాధ్యులు. ఏ మంత్రికి ఆ మంత్రి ప్రైవేట్ అఫైర్స్ ఉండొచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌: ఇప్పుడే రంగారెడ్డిగారు చెప్పారు. Kindly do not deviate from the subject.

డా.జయ ప్రకాష్ నారాయణ్‌: అధ్యక్షా, ఈ సభలో ఒక సభ్యుడిగా, ఈ సభకు మీరు సమిష్టిగా బాధ్యత వహించమని కోరే హక్కు నాకున్నది. ఖచ్చితంగా ప్రభుత్వం సమిష్టిగా సభకు బాధ్యత వహించడం లేదు. ఎన్నో సందర్భాలలో మౌలికమైన విధానపరమైన విషయాలలో మంత్రులు ఎవరి మాట వారు మాట్లాడుతున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం పని చేయాల్సిన తీరు కాదని చెప్పాల్సిన అవసరం నాకెంతైనా ఉన్నది. దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి.

సింహాద్రి ప్రాజెక్టు గురించి చెప్పాను. ఆ ప్రాజెక్టు మీద నాకెలాంటి కోపం లేదు. అది ప్రభుత్వ ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు కట్టడం కోసం ప్రత్యేకంగా ఇద్దరు వ్యక్తులను ఆనాడు ఒప్పించాము. డా.వి.ఎ.ఎస్ శర్మ గారు ఆనాడు ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కార్యదర్శిగా ఉన్నప్పుడు ప్రత్యేకంగా ఈ రాష్ట్రానికి డెడికేటెడ్‌గా చేయించి పెట్టాం. మాకు వ్యతిరేకం కాదు. కానీ ఆ ప్రాజెక్టులో పొల్యూషన్‌ను పట్టించుకోకపోవడం వల్ల గ్రామ గ్రామాల నుంచి బృందాలుగా అక్కడ పర్యటనకు తీసుకెళ్లి వాళ్లకు చూపెట్టి విద్యుత్ ప్రాజెక్టులంటే అసహ్యం కలిగేటట్లుగా చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా లేదా ? ఆ ప్రాజెక్టు కావచ్చు లేదంటే అటువంటిదే ఇంకొక ప్రాజెక్టు కావచ్చు. మంత్రి గారు ఇందాక మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా వచ్చిన సాంకేతిక విజ్ఞానం కాదని అన్నారు. వారు చెప్పింది వాస్తవమే. కానీ మిగతా చోట లేని సమస్యలు సింహాచలంలోనే ఎందుకొచ్చాయి? దీని గురించి ప్రజలలో అంత ప్రతిఘటన వస్తుంటే ఎందుకు పట్టించుకోలేకపోతున్నారనే దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత‌: అధ్యక్షా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్లియర్ చేయడం జరిగింది. 7 వ తారీఖున సెంట్రల్ గవర్నమెంటు రెవ్యూ చేస్తుంది. అది వచ్చిన తర్వాతనే ఆ ప్లాంటు విషయం నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఇంకొకటి, అక్కడ జరిగిన ఇన్‌సిడెంట్ గురించి ఇప్పటికే ఐ.జి లెవల్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేసి సంబంధిత రిపోర్టును కూడా సబ్‌మిట్ చేయమని చెప్పడం జరిగింది. ఆ సంఘటనలో చనిపోయిన వారికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎక్స్‌గ్రేషియా ఆ రోజునే ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. హాస్పటల్‌లో ట్రీట్‌మెంటు పొందుతున్న వారికి ప్రభుత్వం తరఫున ఖర్చు భరిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనితోపాటు ఇండ్లు కాలిపోయిన వారికి కొత్తగా ఇళ్లు మంజూరు ఇవ్వడం, కాలిపోయిన వరికుప్పలకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుంది. ప్లాంటు వల్ల అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గమనించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది, దీన్ని గురించి చాలా రోజుల నుంచి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికే డ్రెయిన్ కట్టడం మొదలు పెట్టాము. దాని కెపాసిటీ పెంచాల్సిన అవసరమున్నదనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ గారు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగింది.

అదే విధంగా, మత్స్యకారులకు సంబంధించిన ఉపాధి గురించి కూడా జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానితోపాటు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల వారికి ఆ ప్లాంటులో ఉపాధి కల్పించే ఆలోచనతో ట్రైనింగ్ కార్యక్రమం వంటివన్నీ చేపట్టడానికి జిల్లా యాంత్రాంగం చర్యలు తీసుకోవడం

జరుగుతుందని తెలియజేస్తూ ఈ సంఘటన పట్ల చర్చలో పాల్గొన్న వారందరికీ విజ్ఞప్తి చేసేదేమిటంటే ఏదైనా కూడా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రతిపక్షంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి అక్కడ జరుగుతున్న దానికి తప్పకుండా ప్రభుత్వం నుండి ఇవ్వడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంటుందని మరొక్కసారి మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

(కొందరు టి.డి.పి సభ్యులు కాకరాపల్లి సంఘటనపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలనే నినాదంతో పోడియం దగ్గరికి వచ్చారు )

MR.DEPUTY SPEAKER: Mastasn Vali Garu, kindly speak on the Demands.

శ్రీ మస్తాన్‌వలీః అధ్యక్షా, ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పటికీ ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 1 లక్షా, 28 వేల కోట్ల పై చిలుకుతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద, బడుగు, బలహీన వర్గాలకు మరీ ముఖ్యంగా యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలకు ఒక ధైర్యాన్నిచ్చేటటువంటి ఆకాంక్ష 2004 సంవత్సరం నుంచి దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డి గారు చూపించిన విధంగా, దానితోపాటుగా శ్రీమతి ఇందిరాగాంధీ గారి పాలన తు.చ తప్పకుండా పాలించాలనే కార్యక్రమంతో ముందుకు తీసుకువెడుతున్నారు. మొన్నటి రచ్చబండ కార్యక్రమంతో పేదలకు..............

(కొందరు టి.డి.పి సభ్యులు కాకరాపల్లి కాల్పులపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలనే నినాదం పోడియం దగ్గర కొనసాగించారు)

MR.DEPUTY SPEAKER: One minute. I have given you an opportunity two to three times. Now, kindly co-operate with the Chair in running the House.

(కొందరు టి.డి.పి సభ్యులు కాకరాపల్లి కాల్పులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నినాదాలు చేయసాగారు)

(కొందరు టి.డి.పి సభ్యులు కాకరాపల్లి కాల్పులకు జుడీషియల్ ఎంక్వైరీ వెంటనే వేయాలని నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: The House is adjourned to meet at 9.00 AM on Monday, 07-03-2011.

**(The House then adjourned at 1-39 PM to meet again at 9-00 AM on Monday, the 07th of March 2011)**